
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






## నిషేధిత అలివి వలలతో మత్స్య సంపదను కొల్లగొడుతున్న దళారులు

**చిన్నంబావి దళారుల సహాయముతో నిషేధిత అలివి వేట**



చిన్నంబావి మండలం నేటి శుభోదయ :వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని కృష్ణానది నది పరివాహ ప్రాంతంలో గడ్డ బస్వాపూర్, బెక్కెం, గూడెం, పెద్ద మారూర్, చిన్న మారూర్, వెల్లటూరు, అయ్యవారిపల్లి, కాలూర్, చెల్లెపాడు, ఈ గ్రామాల శివారులోని పదుల సంఖ్యలో నిషేధిత అలివివలలో వేట కొనసాగిస్తున్న ఆంధ్ర జాలర్లు. చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న దళారులు ఆంధ్రజాలర్లను తీసుకువచ్చి కమిషన్ల కొరకు నిషేధిత అలివివలలతో చాపల వేట కొనసాగిస్తున్నారు. మత్స్య సంపదను నిషేధిత అలవి వలలతో పట్టపగలే చిన్న చేపల సైతం వేటాడి వేటాడి కొల్లగొడుతున్న ఏజెంట్ స్మగ్లర్లు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడంలో భాగంగా నది పరివాహక ప్రాంతాల్లోనూ చెరువులలోనూ, కుంటలలోనూ, చేప పిల్లలను వదిలి వాటిని పెంపు చేసుకొని మత్స్యకారులను వారి జీవనోపాధిని మెరుగుపరిచే క్రమంలో మత్స్యశాఖను అభివృద్ధి వైపు పరుగులు పెట్టాలన్న నిర్ణయంతో కోట్లాది రూపాయలతో చేప పిల్లలను కొనుగోలు చేసి నదులలో పెంచుతుంటే మత్స్యకారుల జీవితాలను బ్రతుకు తెరువును ఆగమయ్యే విధంగా కేజీ కన్నా పెద్ద చేపలు కాకుండా చిన్న, చిన్న, గుడ్డు చేప పిల్లలను సైతం నిషేధిత అలవి వలలతో పట్టి వేస్తున్నారంటూ స్థానిక మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికేతరులు కొంత మంది అధికార పార్టీ నాయకుల కను సన్నాల్లో స్థానిక మండల రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం మరియు మత్స్య శాఖ అధికారులకు మత్స్య సంపద కొల్లబడుతున్న స్మగ్లర్లు ఇచ్చే ముడుపులకు ఆశపడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అలవి వలలు నిషేధము ఉన్న స్థానిక అధికారులు పట్టపగలు అలవి వలలతో గుడ్డు చేపలను పట్టపగలే ఎండబెట్టి రాశులు పోస్తు వాహనాల ద్వారా ఇతర ప్రదేశాలకు తరలిస్తూ ఉన్న అధికారులు ఎందుకు చర్య తీసుకుంట లేరని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యశాఖ అధికారులను, రెవెన్యూ అధికారులను, పోలీసు యంత్రాంగాన్ని, స్థానికులు మత్స్యకారులు, మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదనతో ముక్తకంఠంతో విమర్శిస్తున్నారు.



## కల్వకోల్ గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ రవి మాదిగను సన్మానించిన చిక్కిరి శ్రీకాంత్

**(టిఎస్ఎస్ఓ) తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో.. తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... ఒక దళిత జాతిలో పుట్టిన బిడ్డ ఎమ్మార్పీఎస్ ఎజెండాగా పెట్టుకొని ప్రతి దళిత బిడ్డలకు ఎక్కడ అన్యాయం జరుగుతుంది అంటే అక్కడికి వెళ్లి పోరాటం చేసి న్యాయం చేసే విధంగా పోరాడిన వ్యక్తి బక్కని రవి మాదిగ, మరోవైపు తన తల్లి 25 సంవత్సరాలు గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గా పనిచేస్తూ విధులు నిర్వహించడం జరిగింది . నేడు అదే గ్రామానికి గ్రామ సర్పంచిగా గెలుపొంది ఆదర్శంగా నిలిచింది తన సొంత గ్రామానికి వెళ్లి గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ రవి మాదిగ కు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజల పక్షాన ఉన్నందువల్లనే ఈ యొక్క గెలుపు అని దళిత బిడ్డలు అన్ని రంగాలలో ముందుండాలని మండల కేంద్రంలోని ఎక్కడ ఎలాంటి సమస్యలున్నా వీధిలైట్ల సమస్య డ్రైనేజ్ లాంటి సమస్యలు ఉన్నాయని తెలిసిన వెంటనే వెళ్లి అక్కడ కార్యక్రమంలో పాల్గొని ఆదర్శంగా నిలుస్తున్నటువంటి సర్పంచ్ లక్ష్మమ్మ రవి మాదిగకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## కష్టపడి కాదు ఇష్టపడి చదవండి ఉత్తమ ఫలితాలు వస్తాయి నయీంశీఖాన్, మహిపాల్ గౌడ్





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3వ వార్డు సభ్యులు నయీమ్ ఖాన్, తోపాటు ఆయిల మహిపాల్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయి అని అన్నారు పదవ తరగతి పరీక్షలో రాయడం కోసం విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు, జామెంటరీ బాక్సులు, పెన్నులు, పరీక్షలు రాయడానికి సరిపడా సామాగ్రిని అందజేయడం జరిగింది మన గ్రామానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు మొదటి ర్యాంకులలో వచ్చిన వారికి తగిన బహుమతి అందజేస్తామని తెలిపారు మండల కేంద్రంలోని ఉత్తమ అవార్డు తెచ్చుకునే విధంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులు ప్రయత్నించాలి అన్నారు పరీక్ష కేంద్రాల వద్ద తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకొని పిల్లలని దగ్గరుండి ఎగ్జామ్స్ రాయించుకొని తీసుకొని రావాలని తెలియజేశారు పదో తరగతి పరీక్ష రాసే పిల్లలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు పదో తరగతి విద్యార్థినిలకు పరీక్ష కేంద్రానికి వెళ్లడానికి సమకూర్చిన సామాగ్రి ఇప్పించినందుకు విద్యార్థినీలు ముఖ్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మరో ఉపాధ్యాయులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. నయీమ్ ఖాన్, ఆయిల మహిపాల్ గౌడ్, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థుల సమస్యలు తెలుసుకొని ప్రతి ఒక్కరు ముందుకొచ్చి చిన్నారులకు ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు

## ఇందిరమ్మ రాజ్యంలోనే సొంత ఇంటి కల నెరవేరుతుంది సర్పంచ్ దేవేందర్ నాయక్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు గురువారం ఉదయం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు న్యాయం జరుగుతుంది అంటూ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కేఎల్ఆర్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి ముందుకు తీసుకెళ్తానని తెలియజేశారు గ్రామంలో ఇంకా ఎవరైనా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలనుకుంటే తెలియజేయాలని కోరారు ఇప్పటికే ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 కే గ్యాస్ ఉచిత బస్ ప్రయాణం సన్న బియ్యం లాంటి పథకాలు అమలు చేస్తుందని అన్నారు గ్రామంలో ఏ ఒక్కరికి ఎలాంటి సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నిస్తానని గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలియజేశారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాకి ఈశ్వర్ ముదిరాజ్



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 12:) మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో దీపిక వెడ్స్ ముచ్చింతల శీను వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండలం నాయకులు గడగూటి జంగయ్య ముదిరాజ్. మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే భిక్షపతి. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సమన్వయ కర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు గడగూటి హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా తదితరులు పాల్గొన్నారు

## కుల, మతాలతో కొన్ని పార్టీలు ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాయి

**హిందూ, ముస్లింలు సోదరభావంతో మెలగాలి: కిచ్చెన్న**

**జల్ పల్లి డివిజన్ లో జరిగిన ఇఫ్తార్ విందులో కేఎల్ఆర్**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జల్ పల్లిలో కేఎల్ఆర్ మాట్లాడుతూ...సెక్యులర్ భావాజలమే భారతదేశ ప్రజల బలమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. జల్ పల్లి డివిజన్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జహంగీర్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో కేఎల్ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశం, రాష్ట్రంలో కొన్ని విచ్ఛిన్నకర శక్తులు, పార్టీలు కలిసి కుల, మతాలను విడదీసి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. హిందూ, ముస్లిం భాయి.. భాయి నినాదం స్వాతంత్ర్యం నాటి నుంచి ఉందన్నారు. సోదర భావంతో కలిసి మెలిసి పండుగలను జరుపుకోవాలని లక్ష్మారెడ్డి కోరారు. ఈనెల 17న జల్ పల్లి, పహాడీషరీఫ్, షహీన్ నగర్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వనున్నట్లు కిచ్చెన్న ప్రకటించారు. అందరం సమానం... కులం, మతం వ్యక్తిగతమని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మరోసారి స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నూతన సీఐ ఎస్.రాఘవేందర్ రెడ్డిని సన్మానించిన దేశపాగ కళావతికిష్టయ్య

**నందుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కళావతి కిష్టయ్య**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం నందు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దేశపాగ కళావతి కిష్టయ్య మాట్లాడుతూ.... మహేశ్వరం నూతన సిఐ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఎస్ రాఘవేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . మహేశ్వరం మండలంలో కిరణ షాప్ లలో మద్యం ఎక్కువ అమ్మడంతో మద్యానికి బానిసలు అవుతున్నారని డ్రగ్స్ గ్రామాలలో శాంతిభద్రతాలు తలెత్తకుండా చూడాలని డ్రగ్స్ పట్ల తగిన చర్యలు తీసుకోవాలని నూతన సిఐని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపఅధ్యక్షులు షేఖ్ జావీద్ పాల్గొని నూతన సీఐ రాఘవేందర్ రెడ్డి కి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బూర్గుల నవీన్ కుమార్

**బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన పసుపుల లక్ష్మమ్మ వెంకటయ్య కుమారుడై శుభకార్యానికి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు 8వ వార్డు సభ్యులు బూర్గుల రాణమ్మ కుమారుడు బూర్గుల నవీన్ కుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని తెలియజేశారు నవీన్ కుమార్ తో పాటు గ్రామ యువకులు పెద్దలు ఈ యొక్క శుభకార్యం లో పాల్గొన్నట్టుగా పేర్కొన్నారు

## కవితక్క పోరాటం ఫలించింది.. దిగొచ్చిన కాంగ్రెస్ సర్కార్! కప్పటి పాండురంగారెడ్డి

**వెలుగుమట్ల బాధితుల చేతికి పట్టాలు తెలంగాణ జాగృతి చారిత్రాత్మక విజయం**

**-కప్పాటి పాండురంగారెడ్డి**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో కబడ్డీ పాండురంగారెడ్డి మాట్లాడుతూ...పేదల పక్షాన నిలబడితే ఫలితం ఎలా ఉంటుందో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవిత మరోసారి నిరూపించారని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేతపై ఆమె చేపట్టిన రాజీలేని పోరాటం నేడు గొప్ప విజయాన్ని సాధించిందని ఆయన కొనియాడారు. గతంలో వెలుగుమట్ల ఘటనలో పేదల ఇళ్లను అర్ధరాత్రి వేళ బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని కవిత తీవ్రంగా ఖండించి, బాధితులకు న్యాయం జరిగే వరకు విశ్రమించేది లేదని ప్రకటించారు. ఖమ్మం గడ్డపై బాధితులను పరామర్శించిన నాటి నుండి నేటి వరకు నిరంతర ఆందోళనలు, ధర్నాలు, మరియు నిరాహార దీక్షలతో ప్రజాస్వామ్యయుత పోరాట పటిమతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. కవితక్క పట్టుదలకు, తెలంగాణ జాగృతి కార్యకర్తల ఆందోళనలతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చింది. బాధితులకు ఇళ్ల స్థలాలు మరియు పట్టాలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించడం కవిత నాయకత్వానికి దక్కిన విజయమని పాండురంగారెడ్డి తెలిపారు. పేదలకు భూమిపై హక్కు లేదన్న సర్కార్ మాటలను తలకిందులు చేస్తూ, బాధితుల చేతనే పట్టాలు పట్టించిన ఘనత కవితక్క గారిదేనని ఆయన స్పష్టం చేశారు. గతంలో బీసీ రిజర్వేషన్ల కోసం జాతీయ స్థాయిలో పోరాడి విజయం సాధించిన కవిత , నేడు వెలుగుమట్ల ఇష్యూను పరిష్కరించి పేదల గుండెల్లో చెరగని ముద్ర వేశారని ఆయన అన్నారు. “కవిత గారు రంగంలోకి దిగితే న్యాయం జరగాల్సిందే“ అన్న నమ్మకాన్ని ప్రజల్లో ఈ విజయం మరోసారి బలపరిచిందని పేర్కొన్నారు. బాధితులకు పట్టాలు పంపిణీ చేయడంతో కవిత గారు తన నిరాహార దీక్షను విరమించారు. ఈ విజయం తెలంగాణ జాగృతి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని కప్పాటి పాండురంగారెడ్డి వెల్లడించారు. కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

## త్రివేణి విద్యార్థికి ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ లో జిల్లాస్థాయి ర్యాంకు




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఖమ్మం శాఖ వారు నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో స్థానిక త్రివేణి పాఠశాలకు చెందిన సిహెచ్ సాయి దీక్షిత్ నాలుగవ ర్యాంకు సాధించడం జరిగింది. దీనికి సంబంధించి విద్యార్థికి స్థానిక మంచి కంటి భవన్లో జరిగిన కార్యక్రమంలో మెమెంటో బహుకరించి అభినందించారు. విద్యార్థి సాధించిన ర్యాంక్ పట్ల పాఠశాల డైరెక్టర్ వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సాయి దీక్షిత్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇన్చార్జ్ చార్లెస్ , ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, పదవ తరగతి ఇంచార్జ్ శ్రీధర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## పాత కమలాపురం సర్పంచ్ కి నివాళులర్పించిన వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



కారేపల్లి, నేటి శుభోదయ ::: కారేపల్లి మండల పరిధిలోని పాతకమలాపురం సర్పంచ్ తేజావత్ బాబురావు బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురువారం సర్పంచ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాజీ ఎంపీటీసీ ధరావత్ పాండ్య నాయక్ ఇంట్లో స్థానిక నాయకులతో కలసి కాసేపు ముచ్చటించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు చాగంటి కోటయ్య, అజ్మీర వీరన్న, జర్పుల ప్రసాద్, శంకర్, లచ్చిరాం, బాలు, భావ్సింగ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం




ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాథపాలెం మండలంలోని రాంక్య తండా రైతు వేదికలో రైతులకు ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆయిల్ పామ్ పంట యొక్క ప్రాధాన్యం, సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ పంటలైన వరి, పత్తి, మిరప పంటలతో పాటు రైతులు ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలుగా కోకో, వక్క, మిరియాలు వంటి బహుళ పంటలను పండించడం ద్వారా రైతులు అదనపు లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. కొంతమంది రైతులు గత 30 సంవత్సరాలుగా ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తూ మంచి ఆదాయం పొందుతున్నారని ఆయన తెలిపారు. ఉద్యాన అధికారి జి. నగేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే సామర్థ్యం కలిగినదని, కోతుల బెడద తక్కువగా ఉండే పంటగా కూడా ఇది ప్రసిద్ధి చెందిందని చెప్పారు. ఈ పంటకు సరైన మార్కెట్ సౌకర్యం ఉండటంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు విధానాలు, మొక్కల నాటడం, నిర్వహణ మరియు రాయితీల వివరాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి నారాయణరావు, బ్లాక్ టెక్నాలజీ మేనేజర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, గోద్రేజ్ కంపెనీ ప్రతినిది చంద్ర శేఖర్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండలంలో ఈద్ ముబారక్ ఈద్ కా తోహఫా లు కరువు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో పలు గ్రామాలలోకి ఇంకా చేరని ఈద్ ముబారక్ ఈద్ కా తోహఫా లు రంజాన్ పండుగ మరో వారం రోజులు మాత్రమే ఉండడంతో ప్రభుత్వం నుంచి వస్తాయా రావా అనే విషయంపై గందరగోళం నెలకొంది కొన్ని చోట్ల ఇప్పటికే అందజేయడం జరిగింది మహేశ్వరం మండలంలో పలు గ్రామాలలో అందజేయడం లేదు దీనిపై వెంటనే స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చొరవ తీసుకొని వెంటనే ముస్లిం సోదరులకు ఈద్ కా తోహాఫ్ లు అందజేయాలని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ మండల స్థాయిలో ఉన్న అధికారులు వెంటనే దీనిపై స్పందించాలని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు షైక్ మొయిన్ ఉద్దీన్, కోరారు

## ఇది పేద ప్రజల విజయం

**సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య**



ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం జిల్లా, వెలుగుమట్ల భూధాన భూముల్లోని వినోబా నవోదయ కాలనీలో 12 సంవత్సరాల క్రితం పేద ప్రజలు ఇండ్లుఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు .ఈ 12 సంవత్సరాల కాలంలో ప్రభుత్వాలు వారికి నీటి సౌకర్యం గాని, మంచినీటి సౌకర్యం గాని ,రహదారి సౌకర్యం గాని, ఇతర ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోగా గత నెల 24 న అకస్మాత్తుగా 750 కి పైగా ఇళ్లను ఎలాంటి హెచ్చరికలు లేకుండా, నోటీసులు ఇవ్వకుండా కూల్చివేశారు. ప్రజా ఉద్యమాల ఫలితంగా తిరిగి ప్రభుత్వం ది-11 -3 -20 26న 350 మందికి 75 గజాల చొప్పున ఇండ్లపట్టాలు ఇచ్చారు .మిగిలిన బాధితులకు పట్టాలు ఇవ్వకపోవడం సరైన విధానం కాదు. ఇందిరమ్మ ప్రభుత్వం అని పేద ప్రజల అభివృద్ధి మా లక్ష్యం అని పదే పదే మాట్లాడుతున్న ప్రభుత్వం ఎలాంటి బేసిజాలకు పోకుండా అందరికీ ఇళ్ల పట్టాలి ఇచ్చి ఇల్లు నిర్మించాలి. 62 ఎకరాల 7కుంటల భూదాన్ భూముల్లో 30 ఎకరాల భూమిని రియల్ ఎస్టేట్స్ వాళ్ళు ఆక్రమించు కున్నారు. అట్టి భూమిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు ఇవ్వాలి. ఇండ్లు కూల్చివేత వల్ల నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి. కూల్చివేసిన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి .బాధితులకు మద్దతుగా వెళ్లిన వివిధ రాజకీయ నాయకుల ప్రజాసంఘాల కుల సంఘాల నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ చేసింది . ఐక్యంగా పోరాడి కూల్చివేత దగ్గరే తిరిగి ఇల్లు ఇచ్చే వరకు పోరాడి విజయం సాధించిన ప్రజలకు విప్లవ జేజేలు తెలియజేసింది . వెలుగుమట్ల ప్రజలకు న్యాయం జరిగేంత వరకు వారి తరపు నుంచి పోరాటాలు కొనసాగిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## స్పోకెన్ హిందీ సర్టిఫికెట్ కోర్సు




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానికఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఎంపిక చేసిన డిగ్రీ విద్యార్థులకు నెల రోజుల పాటు నిర్వహించనున్న స్పోకెన్ హిందీ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించారు. ఈసందర్భంగా సైన్స్ విభాగ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ భాషగా ఉన్న హిందీ భాష ను నిత్య వ్యావహారిక సంభాషణ కోసం నేర్చుకోవడానికి హిందీ విభాగం నిర్వహిస్తున్న సర్టిఫికెట్ కోర్సు ఉపయుక్త మన్నారు. హిందీ విభాగాధిపతి డాక్టర్ గౌస్ షేక్ కార్యక్రమ ప్రాధాన్యతను వివరించారు. హిందీ అసిస్టెంట్ ప్రొఫెసర్ మధు, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ ఏ.నర్సమ్మ, అధ్యాపకులు కె.రవికుమార్, డాక్టర్ బంగారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కావూరి సాంబశివరావు మృతి పట్ల కేటీఆర్ సంతాపం

**- నివాళులర్పించిన బీఆర్ఎస్ నేతలు**




హైదరాబాద్, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) హైదరాబాద్ లోని మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావూరి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేటీఆర్, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాగంటి సునీత గోపీనాథ్ వంటి కీలక నేతలు ఉన్నారు.

RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 338, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 13 - మార్చి - 2026 , వెల రూ.5/-

## ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా నిలదీస్తాం



- కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీకి, కార్మికులకు అన్యాయం చేస్తోంది
- ఒక్కో విభాగాన్ని ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తోంది

హైదరాబాద్: రాష్ట్ర ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత హరీశ్‌రావు అన్నారు. టీజీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆయన్ను కలిసి ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మిగతా..2లో

# నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లే

## చిన్నప్పటి నుంచి నాకు సినిమాలంటే చాలా ఇష్టం

- ★ ఐలైన్ స్టూడియోను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, రానా
- ★ హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ రావడం అంటే సాక్షాత్తు హాలీవుడ్ ఇక్కడికి వచ్చినట్టే అన్న సీఎం
- ★ నెట్‌ఫ్లిక్స్‌కు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ




హైదరాబాద్: ఓటీటీలో ప్రపంచ లీడర్‌గా ఉన్న నెట్‌ఫ్లిక్స్ సంస్థ హైదరాబాద్‌కు వచ్చేసింది. హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోను సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. నెట్ ఫ్లిక్స్ వచ్చింది అంటే హాలీవుడ్ కూడా హైదరాబాద్‌కు వచ్చినట్టే అని సీఎం అన్నారు. ఈ ప్రాంతం టాలీవుడ్, బాలీవుడ్ కాకుండా హాలీవుడ్ కూడా రావాలని మొదటి నుంచి బలంగా కాంక్షిస్తున్నట్లు తెలిపారు. 'నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు భారత్ ఫ్యూచర్ సిటీలో అవసరమైన స్థలం కేటాయించడానికి మిగతా..4లో

## కల్వకుంట్ల కవిత ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు

- ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం




- 16వ తేదీన విచారణకు హాజరు కావాలంటూ సమన్లు ఇచ్చిన సీబీఐ

### పర్యాటకానికి పారిశ్రామిక హోదా..

## అమరావతిలో క్రియేటివ్ సిటీ

అమరావతిలో క్రియేటివ్ సిటీ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నిర్ణయం

పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పిస్తున్నట్టు ప్రకటన




అభివృద్ధికి అటవీ శాఖ సహకరించడం లేదని తీవ్ర అసంతృప్తి

హిందూపురం వద్ద ఎలక్ట్రానిక్స్ సిటీ ఏర్పాటుకు యోచన

5 ఎకరాల వరకు భూకేటాయింపు అధికారం కలెక్టర్లకు

అమరావతి: జిల్లా కలెక్టర్ల రెండో రోజు సమావేశంలో సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిపై కీలక దిశానిర్దేశం చేశారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాల కల్పనలో అడ్డంకులను తొలగించడంపై ప్రధానంగా దృష్టి సారించారు. మిగతా..4లో

## ఇది ప్రారంభం మాత్రమే... గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది



ఢిల్లీ: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దేశ ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాల కారణంగా దేశం త్వరలో గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల విషయంలో తీవ్ర సవాళ్లు ఎదుర్కోబోతోందని హెచ్చరించారు. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది... ఇది ప్రారంభం మాత్రమే మిగతా..4లో

## తెలంగాణలో ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు

ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు




ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు

ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ మేనేజ్‌మెంట్ పాఠశాలలన్నింటికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి

## తెలంగాణ డీజీపీ రేసులో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు..

ముందు వరుసలో సీవీ ఆనంద్

- ఏప్రిల్ 30న పదవీ విరమణ చేయనున్న డీజీపీ శివధర్ రెడ్డి
- ముగ్గురు పేర్లతో కూడిన ప్యానల్‌ను ఖరారు చేసిన యూపీఎస్సీ




ఉన్నత స్థాయి కమిటీ

- జాబితాలో సీవీ ఆనంద్, వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రా

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి కొత్త పోలీస్ బాస్ (డీజీపీ) ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఢిల్లీలో జరిగిన యూపీఎస్సీ ఉన్నత స్థాయి

# నా ధైర్యం మీరే .. నా బలం మీరే

- ★ నాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు. భుజాలపై మోస్తున్నారు
- ★ కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడుతున్నారు
- ★ నా బలం. మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ
- ★ ప్రయాణం మాత్రమే కాదు ఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం



తాడేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మిగతా..4లో




## ఇఫ్తార్ విందులు సరే... రంజాన్ తోఫా ఏది?

రంజాన్ తోఫా ఇవ్వకుండా ఇఫ్తార్ విందులు ఎందుకని ప్రభుత్వానికి ప్రశ్న

చంద్రబాబు మోదీకి, బీజేపీకి భయపడుతున్నారని ఆరోపణ

మైనారిటీ సంక్షేమంపై కూటమి ప్రభుత్వానిది బూటకమని విమర్శ

వెంటనే పేద ముస్లింలకు తోఫా పంపిణీ చేయాలని డిమాండ్

అమరావతి: ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందులు బాగానే ఉన్నాయని, కానీ పేద ముస్లింలకు ఇస్తానన్న 'రంజాన్ తోఫా' సంగతేంటని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'చంద్రన్న తోఫా' ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు మిగతా..4లో




## జిల్లాలను ప్రమోట్ చేయండి... పెట్టుబడులను ఆకర్షించండి

- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- పెట్టుబడుల ఆకర్షణకు కలెక్టర్లకు సీఎం చంద్రబాబు 3సీ ఫార్ములా
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కలెక్టర్లకు ర్యాంకులు ఇస్తామని ప్రకటన

## 'గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోండి'

- ❖ తెలంగాణ వ్యాప్తంగా 90 శాతం హోటళ్లు మూతపడే అవకాశం ఉంది
- ❖ గ్యాస్ కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలి
- ❖ గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు



హైదరబాద్: గ్యాస్ కొరత కారణంగా తెలంగాణ వ్యాప్తంగా 90 శాతం హోటళ్లు మూతపడే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏర్పడిన గ్యాస్ కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని కేటీఆర్ సూచించారు. గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులు, మిగతా..4లో

## వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదు

- ➤ రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు సమీక్ష
- ➤ వడదెబ్బ మరణాలు నివారించాలని స్పష్టమైన ఆదేశం
- ➤ వైద్యంలో ఏఐ, టెక్నాలజీ వినియోగాన్ని పెంచాలని సూచన
- ➤ 108 అంబులెన్సులు వేగంగా చేరేలా చర్యలు చేపట్టాలి




అమరావతి: ఈసారి వేసవి తీవ్రత ఎక్కువగా ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. వడగాలుల కారణంగా రాష్ట్రంలో ఒక్క మరణం కూడా సంభవించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను గట్టిగా ఆదేశించారు. అమరావతిలో రెండో రోజు కొనసాగుతున్న 6వ జిల్లాల కలెక్టర్ల సదస్సులో ఆయన వైద్యారోగ్యం, మిగతా..4లో

# నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లే

మూడవ పేజి తరువాయి

ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.'ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలను హైదరాబాద్ నుంచి కార్యకలాపాలను నిర్వహించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని...నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ కార్యాలయం కూడా ఈ మహానగరం నుంచి కొనసాగించాలి' అని సీఎం అభిలషించారు. దేశంలో ముంబై తర్వాత హైదరాబాద్‌లో రెండో అతిపెద్ద నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోను ముఖ్యమంత్రి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఐలైన్ స్టూడియో ప్రారంభంతో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాల్లో హైదరాబాద్ విప్లవాత్మకమైన మార్పులకు ఈ స్టూడియో వేదిక కానుంది అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ వచ్చేసింది

'ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ తరుణం వచ్చేసింది. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీలో సరిపడా పరిమాణంలో నెట్‌ఫ్లిక్స్ విస్తరణ కోసం స్థలం కేటాయిస్తాం. అవసరమైతే నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ కార్యాలయాన్ని హైదరాబాద్‌కు రిలొకేట్ చేయాలి'అని సీఎం రేవంత్ రెడ్డి రిక్వస్ట్ చేశారు. 'ఒకప్పుడు బ్లాక్ అండ్ వైట్ నుంచి టెక్నోకలర్, అక్కడి నుంచి ఈస్ట్‌మన్ కలర్, తర్వాత 70 ఎంఎం, డాల్బీ, అక్కడి నుంచి ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందింది. ఈ ప్రాంతం టాలీవుడ్, బాలీవుడ్ కాకుండా హాలీవుడ్ కూడా రావాలని మొదటి నుంచి బలంగా కాంక్షిస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి తన మనసులో మాట బయటపెట్టారు.

నెట్‌ఫ్లిక్స్, హైదరాబాద్ రెండూ గేట్‌వేలు

'ఫార్చ్యూన్ 500 కంపెనీలను హైదరాబాద్‌లో ఏర్పాటు కావాలన్నది మా ఆకాంక్ష. 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. మీ పెట్టుబడులకు అన్ని విధాలుగా రక్షణ ఉంటుంది'అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. 'నెట్‌ఫ్లిక్స్ ప్రపంచానికి వినోదం అందించాలని చూస్తోంది. మేం ప్రపంచాన్ని సుసంపన్నం చేయాలని చూస్తున్నాం. మీకూ మాకు మధ్యన సారూప్యత ఉంది. నెట్‌ఫ్లిక్స్, హైదరాబాద్ ప్రపంచంలోని అన్ని సంస్కృతులను ప్రజలను ఆహ్వానిస్తుంది. నెట్‌ఫ్లిక్స్, హైదరాబాద్ రెండూ గేట్‌వేలుగా పనిచేయడానికి దోహదపడుతాయి'అన సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

### ఓటీటీలో ప్రపంచ లీడర్‌గా నెట్‌ఫ్లిక్స్

'ప్రపంచవ్యాప్తంగా వీక్షకుల కోసం ట్యాలెంట్, కంటెంట్‌ను నెట్‌ఫ్లిక్స్ అందిపుచ్చుకుంటే, హైదరాబాద్ అవకాశాలు, ప్రపంచ నైపుణ్యతను కలిగి ఉంది. మనం వారధి లాంటివాళ్లం. మార్పును ఆశించే వాళ్లం'అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'డీవీడీలను అద్దెకు సమకూర్చే స్థాయి నుంచి ఓటీటీలో ప్రపంచ లీడర్‌గా నెట్‌ఫ్లిక్స్ ఎదిగింది. ఫుడ్, ట్రావెల్, వారసత్వం, సంస్కృతి విషయాల్లో ప్రజలు నెట్‌ఫ్లిక్స్‌ను, హైదరాబాద్‌ను ప్రేమిస్తారు. ప్రపంచ వీక్షకులకు తెలంగాణను విశ్వవ్యాప్తం చేయడంలో నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ ఫెసిలిటీ ఎంతో ఉపయోగపడుతుంది'అని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. 'నెట్‌ఫ్లిక్స్ ఈ మధ్య కాలంలో స్పోర్ట్స్‌పై దృష్టిని సారించింది. స్పోర్ట్స్‌లో ఈ సంస్థ అతిపెద్ద బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ కాబోతుంది'అని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

నెట్‌ఫ్లిక్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తాం

'తెలంగాణ ప్రభుత్వం కూడా అన్ని స్థాయిల్లో ట్యాలెంట్‌ను గుర్తించాలన్న లక్ష్యంతో క్రీడల పట్ల, క్రీడాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పాం. మీకూ మాకూ ఎంతో సారూప్యత కలిగిన నేపథ్యంలో నెట్‌ఫ్లిక్స్ – హైదరాబాద్ రెండూ కలిసి మంచి విజయాలను సాధించాలి'అని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.'నెట్‌ఫ్లిక్స్‌కు తెలంగాణ స్వాగతం పలుకుతోంది. ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తాం. భారత్, తెలంగాణ భవిష్యత్తులో ప్రపంచస్థాయి వినోదాన్ని అందిస్తాయనడానికి ఈ కార్యక్రమమే ఒక నిదర్శనం. మనం కలిసి భవిష్యత్తుపై బలమైన ముద్ర వేద్దాం' అని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐలైన్ స్టూడియో సీఈఓ జెఫ్ షపిరో, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, సినీ నటుడు, నిర్మాత రాణా దగ్గుబాటి, తెలంగాణ ఫిలిం డెవల్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుతో పాటు నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్యాటకానికి పారిశ్రామిక హోదా.. అమరావతిలో క్రియేటివ్ సిటీ

మూడవ పేజి తరువాయి

అభివృద్ధి ప్రణాళికలకు అటవీ శాఖ అధికారులు సహకరించడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, వారి తీరు మారాలని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

పర్యాటకానికి పెద్దపీట.. అమరావతిలో క్రియేటివ్ సిటీ

ఏపీలో పర్యాటక రంగానికి అపార అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల హోటల్ గదులను సిద్ధం చేయాలని, హోమ్ స్టేలను ప్రోత్సహించాలని లక్ష్యంగా నిర్దేశించారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పిస్తున్నట్టు ఈ సందర్భంగా ప్రకటించారు. పాపికొండలు, సూర్యలంకను మరో గోవాలా, గండికోటను భారత్‌కే గ్రాండ్ కాన్యన్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. తిమ్మమ్మ మర్రిమాను, కంభం చెరువు వంటి చారిత్రక ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించి పర్యాటకులను ఆకర్షించాలని సూచించారు. కంటెంట్ క్రియేషన్‌ను ప్రోత్సహించేందుకు అమరావతిలో ఒక 'క్రియేటివ్ సిటీ'ని ఏర్పాటు చేస్తామని, ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్దపీట వేస్తామని చంద్రబాబు ప్రకటించారు.

అటవీ శాఖపై తీవ్ర అసంతృప్తి

అభివృద్ధి పనులకు అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. "పోలీస్ డిపార్ట్‌మెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా మారింది కానీ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ మారలేదు. నాలుగోసారి సీఎంగా చేస్తున్నా, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి అటవీ శాఖపై ఫిర్యాదులు వస్తున్నాయి" అని అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీశైలంలో భక్తులను అడ్డుకోవడం, బద్వేలులో ప్రాజెక్టులకు ఆటంకాలు కల్పించడం వంటి సంఘటనలను ప్రస్తావించారు. అటవీ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ల కిందే పనిచేయాలన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, నిబంధనలకు లోబడి పర్యావరణహిత ప్రాజెక్టులకు సహకరించాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అడ్డుపడవద్దని స్పష్టం చేశారు.

మౌలిక వసతులు, పరిశ్రమలే లక్ష్యం

రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వే వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లకు సూచించారు. హిందూపురం వద్ద ఎలక్ట్రానిక్స్ సిటీ ఏర్పాటు చేసే ఆలోచన ఉందని వెల్లడించారు. స్టార్టప్‌లు, యువతలోని వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను మరింత క్రియాశీలం చేయాలన్నారు. జిల్లాల్లో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, తలసరి ఆదాయం పెంపుపై కలెక్టర్లు దృష్టి సారించాలని, వారి పనితీరును సమీక్షిస్తామని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటును సులభతరం చేసేందుకు, 5 ఎకరాల వరకు ఏపీఐఐసీ భూ కేటాయింపుల అధికారాన్ని కలెక్టర్లకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఇది ప్రారంభం మాత్రమే... గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది

మూడవ పేజి తరువాయి

ఇది ప్రారంభం మాత్రమే అని అన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే మేల్కొని, తగిన ఏర్పాట్లు చేయాలని గురువారం డిమాండ్ చేశారు. పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడిన రాహుల్ గాంధీ, దేశంలో నెలకొన్న గ్యాస్, ఎల్పీజీ పరిస్థితిపై సభలో మాట్లాడేందుకు తాను ప్రయత్నించగా, తనకు అనుమతి లభించలేదని తెలిపారు. "సాధారణంగా సభలో మాట్లాడటానికి ఒక పద్ధతి ఉంటుంది. కానీ ఇప్పుడు కొత్త విధానం మొదలైనట్లుంది. నేను మాట్లాడాలనుకున్న అంశంపై ముందు మంత్రి నిర్ణయిస్తారు, ఆ తర్వాతే నేను మాట్లాడాలి. మళ్ళీ ఆ తర్వాత మంత్రి స్పందిస్తారు. ఈ కొత్త పద్ధతి ఆశ్చర్యంగా ఉంది" అంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, "రాబోయే రోజుల్లో గ్యాస్, పెట్రోల్, అన్ని రకాల ఇంధనాలు పెద్ద సమస్యగా మారనున్నాయి. ఎందుకంటే మన ఇంధన భద్రత దెబ్బతింది. ప్రభుత్వ లోపభూయిష్ట విదేశాంగ విధానం ఈ సమస్యను సృష్టించింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ మేల్కొని సన్నాహాలు ప్రారంభించాలి. లేకపోతే కోట్లాది మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతారు" అని స్పష్టం చేశారు. ఈ సమస్య కేవలం ఇరాన్ వంటి దేశాలు ఇంధన సరఫరాను అనుమతిస్తాయా లేదా అనేదాని కంటే చాలా పెద్దదని రాహుల్ అన్నారు. "మనం ఒక అస్థిరమైన కాలంలోకి అడుగుపెడుతున్నాం. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మన ప్రజలు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని తెలిపారు. తాను చేస్తున్నది రాజకీయ విమర్శ కాదని, రాబోయే పెను ప్రమాదం గురించి కేవలం హెచ్చరిస్తున్నానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. "ఇది రాజకీయ ప్రకటన కాదు. నా కళ్లకు ఓ పెద్ద సమస్య కనిపిస్తోంది. ప్రపంచం మారుతోంది, దాని నిర్మాణం కూడా మారుతోంది. కాబట్టి మనం కూడా మన ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి. స్పష్టతతో పనిచేయకపోతే, మారుతున్న ప్రపంచంలో భారత్‌ను 'కేంద్రంగా' నిలపకపోతే సమస్యలు తప్పవు" అని ఆయన పేర్కొన్నారు.

## వడగాలుల వల్ల ఒక్క మరణం కూడా జరగడానికి వీల్లేదు

మూడవ పేజి తరువాయి

వేసవి ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎండలో పనిచేసే ఉపాధి హామీ కూలీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పశువుల కోసం నిర్మించిన నీటి తొట్టెలను నిరంతరం నీటితో నింపాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలవుతున్న పశు బీమా పథకాన్ని సమర్థంగా అమలు చేయాలన్నారు. వైద్యారోగ్య రంగంపైనా సీఎం పలు కీలక సూచనలు చేశారు. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో వైద్య పరీక్షలు చేసే వ్యవస్థలను అందుబాటులోకి తేవడాన్ని అభినందించారు. తక్కువ ఖర్చుతో, సులభంగా తరలించగలిగే వైద్య పరికరాలను తయారు చేయాలని సూచించారు. మారుమూల ప్రాంతాలకు సైతం 108 అంబులెన్సులు వేగంగా చేరుకునేలా రూట్ ఆప్టిమైజేషన్ చేయాలని ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ హబ్ (ఆర్టీఐహెచ్) ద్వారా మరిన్ని ఆవిష్కరణలు చేసి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## ఇఫ్తార్ విందులు సరే... రంజాన్ తోఫా ఏది?

మూడవ పేజి తరువాయి

అధికారంలోకి వచ్చిన వెంటనే 'చంద్రన్న తోఫా' ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు అమలు చేయడం లేదని ఆమె నిలదీశారు. ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ప్రభుత్వానికి, 12 లక్షల పేద ముస్లిం కుటుంబాలకు తోఫా ఇవ్వడానికి అవసరమైన రూ.65 కోట్లు బరువయ్యాయా?" అని విమర్శించారు. గతంలో తోఫా ఇవ్వనందుకు జగన్‌కు ముస్లింలు బుద్ధి చెప్పారని, ఇప్పుడు మీకు ఎలా చెప్పాలో ఆలోచించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం చెబుతున్న మైనారిటీ సంక్షేమం అంతా బూటకమని షర్మిల ఆరోపించారు. "చంద్రబాబు ప్రధాని మోదీకి వణుకుతున్నారు. బీజేపీకి, ఆర్ఎస్ఎస్ భావజాలానికి ముఖ్యమంత్రి గులాంగిరీ చేస్తున్నారు. మైనారిటీలకు నిధులిస్తే తమ సంక్షేమం ఎక్కడ ఆగిపోతుందోనని భయపడుతున్నారు" అని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు మైనారిటీల అభివృద్ధిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా నిలదీస్తాం

మూడవ పేజి తరువాయి

వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన నిలబడి, వారి సమస్యలను సభ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకెళ్తానని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీకి, కార్మికులకు అన్యాయం చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒకవైపు ప్రభుత్వంలో విలీనం చేసి సంస్థను కాపాడుకోవాలని కార్మికులు పోరాడుతుంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఒక్కో విభాగాన్ని ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాలుష్య నియంత్రణ పేరుతో ఎలక్ట్రిక్ బస్సుల తయారీని కార్పొరేట్ శక్తులకు అప్పగించి, వారికే సబ్సిడీలు ఇస్తూ ఆర్టీసీని నిర్వీర్యం చేస్తున్నారు. జీరో టికెట్ అమలు కోసం ప్రతినెలా రూ.350 కోట్లు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడు అరకొర నిధులు చెల్లించి చేతులు దులుపుకోవడం శోచనీయం. గత రెండేళ్లుగా ఈ పథకానికి సంబంధించి చెల్లించాల్సిన బకాయిల భారాన్ని ఆర్టీసీపైనే మోపడం వల్ల సంస్థ ఆర్థికంగా కుదేలవుతోంది. సంస్థ ఉద్యోగులకు ఇప్పటికీ రెండు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయి. 2025 పీఆర్సీ సైతం అమలుకు నోచుకోకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినప్పటికీ... ఇప్పటివరకు ఈ ప్రభుత్వం 'అపాయింటెడ్ డే' ప్రకటించకపోవడం దుర్మార్గం. కార్మికులకు దక్కాల్సిన పదోన్నతులు, ఉద్యోగ భద్రత, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు వంటి హక్కులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రభుత్వం ఆర్టీసీపై సవతి తల్లి ప్రేమను చూపించకుండా.. తక్షణమే రూ.2,804 కోట్ల బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. కార్మికుల సమస్యలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పక్షాన బలంగా వినిపిస్తాం. ప్రభుత్వం మెడలు వంచైనా పరిష్కారం దిశగా చర్యలు తీసుకునేలా పోరాడుతాం" అని హరీశ్‌రావు అన్నారు

## జిల్లాలను ప్రమోట్ చేయండి... పెట్టుబడులను ఆకర్షించండి: కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి: రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం కేవలం సంబంధిత శాఖల పనే కాదని, ఇకపై జిల్లా కలెక్టర్లు కూడా పూర్తి బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబడిదారులను గుర్తించి, ఒప్పించి, వారికి అన్ని విధాలా సహకరించేందుకు 'కమిట్‌మెంట్, కన్విన్స్, కో–ఆపరేట్' అనే 3సీ ఫార్ములాను ఆయన నిర్దేశించారు. పెట్టుబడుల విషయంలో కలెక్టర్ల పనితీరును అంచనా వేసి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ఆధారంగా ర్యాంకులు ఇస్తామని ప్రకటించారు. అమరావతిలో జరిగిన 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెండో రోజు పెట్టుబడులు, పర్యాటక రంగాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "పెట్టుబడులు వస్తేనే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రజల తలసరి ఆదాయం వృద్ధి చెందుతుంది. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు వేగంగా కార్యరూపం దాల్చేలా చూడాలి. విశాఖ, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ప్రత్యేక ఆర్థిక రీజియన్లుగా అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ప్రత్యేక అధికారులకు అప్పగించాం. ప్రాజెక్టులకు అనుమతులు, భూ కేటాయింపులు యుద్ధ ప్రాతిపదికన జరగాలి" అని ఆదేశించారు. ఓర్వకల్లు, కొప్పర్తి వంటి ప్రాంతాలను ప్రధాన పారిశ్రామిక హబ్‌లుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి పెట్టుబడులు రాలేదని, అమర్ రాజా వంటి సంస్థలను కూడా వేధించి పంపించారని చంద్రబాబు విమర్శించారు. "గతంలో మేం హైదరాబాద్‌ను మోస్ట్ లివబుల్ సిటీగా, పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాం. ఇప్పుడు అదే తరహా ఎకో సిస్టమ్‌ను రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్నాం" అని వివరించారు.

## 'గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోండి'

మూడవ పేజి తరువాయి

గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా గ్యాస్ బ్లాక్ మార్కెట్ కారణంగానే ఈ పరిస్థితి వచ్చినట్లు కనబడుతోందని, ఈ బ్లాక్ మార్కెట్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కేటీఆర్. ఈ మేరకు సిలిండర్ల తీవ్ర కొరతను పరిష్కరించడానికి వెంటనే జోక్యం చేసుకోవాలని కేంద్ర పెట్రోలియం శాఖామంత్రి హర్దీప్ సింగ్ పూరికి లేఖ రాశారు. ఎల్పీజీ సిలిండర్ లభ్యతపై పారదర్శక సమాచారాన్ని అందించడానికి రియల్–టైమ్ పబ్లిక్ డాష్‌బోర్డ్‌ను రూపొందించాలని ఆయన సిఫార్సు చేశారు చిన్న వ్యాపారాలపై అదనపు ఆర్థిక భారాన్ని నివారించడానికి వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లపై తాత్కాలిక ధరను నిర్ణయించి దానిని అమలు చేయాలన్నారు.

## తెలంగాణలో ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు

హైదరాబాద్: తెలంగాణలో మార్చి 16 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటిపూట బడులు ఉంటాయి. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ మేనేజ్‌మెంట్ పాఠశాలలన్నింటికీ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. మధ్యాహ్న భోజనం సరిగ్గా మధ్యాహ్నం 12.30 గంటలకు పెడతారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో ఆ క్లాసుల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. పదో తరగతి పరీక్షా కేంద్రాలుగా ఉన్న స్కూళ్లు.. పరీక్షలు జరిగే రోజుల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయి. పరీక్షలు లేని రోజుల్లో పరీక్షా ఆ స్కూళ్లు కూడా యథావిధిగా ఉదయం 8 గంటల నుంచి 12.30 గంటల వరకు పనిచేయాలి. ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారులకు (ఇజూం) డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆదేశాలు జారీ చేశారు.

## నా ధైర్యం మీరే .. నా బలం మీరే : వైఎస్ జగన్

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'నా ధైర్యం మీరేడనా బలం మీరేడనాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు, భుజాలపై మోస్తున్నారు. కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడుతున్నారు. పార్టీపై నమ్మకం పెట్టుకుని, నాపై నమ్మకం ఉంచి పార్టీ కోసం నిలిచిన మీరే మన పార్టీకి అసలైన బలం.. నా బలం. మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదుడఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు పేరు పేరునా శుభాకాంక్షలు.' అని పేర్కొన్నారు. మన పార్టీ ఆవిర్భవించి ఈరోజుకు 15 ఏళ్లు పూర్తి. 2011, మార్చి 12న పుట్టిన మన పార్టీ, ఈరోజుకి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఇంకా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది దేశంలోనే ఒక మార్క్‌గా నిల్చింది. రాష్ట్రంలోనే కాదు, దేశ రాజకీయాల్లోనే ప్రబలంగా మన పార్టీ కనిపిస్తోంది. 15 సంవత్సరాల క్రితం ఈ పార్టీ ఎలాంటి పరిస్థితుల్లో పుట్టింది అనేది మనం ఒకసారి జ్ఞప్తి చేసుకుంటే.. ఆరోజు నల్లకాలువలో ఇచ్చిన ఒక మాట, మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపన, ఎదుగుదలకు కారణమైంది. ఆ ఒక్క మాట నా కుటుంబ పరిస్థితులు మార్చింది. రాష్ట్రంలో దశ, దిశ మార్చింది. ఆ ఒక్క మాట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంకురార్పణకు శ్రీకారం చుట్టింది. విలువలతో కూడిన రాజకీయాలు మర్చిపోయి ఉన్న పరిస్థితుల మధ్య.. విలువలు, విశ్వసనీయత అన్న పదాలకు అర్థం చెబుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టుక, ఆ తర్వాత ఎదుగుదల కొనసాగింది. ఈరోజు నేను ఒకటే చెబుతున్నాను. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది ఒక్క జగన్‌ది మాత్రమే కాదు. కొన్ని కోట్ల మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులది. వైఎస్సార్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న నా కుటుంబ సభ్యులది అని నేను గర్వంగా చెబుతున్నాను.

## దుబాయ్ డౌన్ టౌన్ పై డ్రోన్ దాడి..

### దుబాయ్ అల్ బదా నివాస ప్రాంతంపై డ్రోన్ దాడి

ఢిల్లీ: గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులను ఉద్ధృతం చేస్తోంది. తాజాగా, దుబాయ్ సహా పలు గల్ఫ్ నగరాల్లో డ్రోన్ దాడులు, పేలుళ్లు సంభవించాయి. అమెరికా–ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ ప్రారంభించిన ఈ ప్రతిదాడులు ఇప్పుడు గల్ఫ్ దేశాల ఆర్థిక వ్యవస్థను, భద్రతను కలవరపెడుతున్నాయి.

తాజా దాడులకు సంబంధించిన కొన్ని వివరాలు:

దుబాయ్ డౌన్ టౌన్ లోని అల్ బదా నివాస ప్రాంతంలో డ్రోన్ పేలుడు జరిగినట్లు అధికారులు ధృవీకరించారు. ఈ దాడితో ఆకాశంలో పొగ మేఘాలు కమ్ముకున్నాయి. అయితే ఈ దాడిలో ఎవరికీ గాయాలు కాలేదని దుబాయ్ మీడియా తెలిపింది. మరోవైపు దుబాయ్ క్రీక్ హార్బర్ ప్రాంతంలోని ఓ భవనాన్ని ఈ తెల్లవారుజామున ఒక డ్రోన్ ఢీకొట్టింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేశారు. దుబాయ్ తీరంలో ప్రయాణిస్తున్న ఒక కంటైనర్ షిప్ పై గుర్తుతెలియని క్షిపణి దాడి జరగడంతో స్వల్పంగా మంటలు చెలరేగాయి. షిప్పులోని సిబ్బంది అందరూ క్షేమంగా ఉన్నట్లు సమాచారం. బహ్రెయిన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలోని ముహర్రాక్ ద్వీపంపై ఇరాన్ చేసిన దాడితో భారీ మంటలు చెలరేగాయి. జెట్ ఫ్యూయల్ ట్యాంకులు ఉన్న ప్రాంతం కావడంతో ప్రజలంతా కిటికీలు మూసివేసి ఇంట్లోనే ఉండాలని అధికారులు హెచ్చరించారు. కువైట్ లో ఒక నివాస భవనాన్ని ఇరాన్ డ్రోన్ ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. కువైట్ గగనతలాన్ని ఉల్లంఘించిన మరికొన్ని డ్రోన్లను తమ వైమానిక దళం కూల్చివేసినట్లు కువైట్ రక్షణ శాఖ తెలిపింది. సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని డిప్లొమాటిక్ క్వార్టర్ (రాయబార కార్యాలయాల ప్రాంతం) లక్ష్యంగా వచ్చిన డ్రోన్‌ను సౌదీ దళాలు కూల్చివేసాయి. అలాగే తూర్పు ప్రాంతంలోని షైబా చమురు క్షేత్రాన్ని లక్ష్యంగా చేసుకున్న మరికొన్ని డ్రోన్లను కూడా కూల్చివేసినట్లు సౌదీ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## యుద్ధం వల్ల అమెరికాకు భారీగా ఖర్చు.. తొలి 6 రోజుల్లోనే లక్ష కోట్లు

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు అగ్రరాజ్యం అమెరికాకు చమటలు పట్టిస్తున్నాయి. గత 12 రోజులుగా ఇరాన్‌పై చేస్తున్న దాడులకు అమెరికా మంచినీళ్లలా డబ్బు ఖర్చు చేస్తోంది. యుద్ధం మొదలైన మొదటి ఆరు రోజుల్లోనే డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం ఏకంగా 11.3 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. భారత కరెన్సీలో ఇది దాదాపు లక్ష కోట్ల రూపాయలకు పైమాటే. సెనేటర్లతో జరిగిన అంతర్గత సమావేశంలో రక్షణ శాఖ అధికారులు ఈ గణాంకాలను బయటపెట్టారు. గత నెల 28న యుద్ధం మొదలైన తొలి రెండు రోజుల్లోనే సుమారు 5.6 బిలియన్ డాలర్ల విలువైన అత్యాధునిక ఆయుధ సామగ్రిని అమెరికా ప్రయోగించింది. అయితే, క్షేత్రస్థాయిలో వాస్తవ ఖర్చు ఈ అంచనాల కంటే చాలా ఎక్కువగా ఉండొచ్చని సెనేటర్ క్రిస్ కూన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధం సుదీర్ఘంగా కొనసాగే సూచనలు కనిపిస్తుండటంతో అదనపు నిధుల కోసం ట్రంప్ సర్కార్ వేట మొదలుపెట్టింది. త్వరలోనే మరో 50 బిలియన్ డాలర్ల బడ్జెట్ కేటాయించాలని కోరుతూ వైట్‌హౌస్ కాంగ్రెస్‌కు ప్రతిపాదనలు పంపనుంది. ఇప్పటికే అమెరికా రక్షణ శాఖ నిల్వలు నిండుకుంటున్నాయని, ప్రస్తుత యుద్ధం సైనిక శక్తిని మరింత కుంగదీస్తుందని కాంగ్రెస్ సభ్యులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు, దేశంలో ఇంధన సంక్షోభం తలెత్తకుండా చమురు నిల్వలను విడుదల చేసేందుకు కూడా అమెరికా సన్నాహాలు చేస్తోంది.

## అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం ఆగాలంటే.. ఇరాన్ మూడు షరతులు!

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, అమెరికా, ఇజ్రాయెల్‌తో జరుగుతున్న ఘర్షణకు ముగింపు పలకడానికి ఇరాన్ మూడు కీలక షరతులను ముందుకు తెచ్చింది. ఒకవైపు శాంతి కోసం ప్రతిపాదనలు చేస్తూనే, మరోవైపు తమపై దాడి చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని ఆ దేశ సైన్యం హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఈ షరతులను ప్రకటించారు. రష్యా, పాకిస్థాన్ దేశాధినేతలతో మాట్లాడిన తర్వాత ఆయన ఈ పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్, అమెరికా ప్రారంభించిన ఈ యుద్ధాన్ని ముగించాలంటే ఇరాన్ చట్టబద్ధమైన హక్కులను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా యుద్ధం వల్ల జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని, భవిష్యత్తులో తమ దేశంపై మళ్లీ దాడులు జరగకుండా కఠినమైన అంతర్జాతీయ హామీలు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడు షరతులకు అంగీకరిస్తేనే శాంతి సాధ్యమని ఆయన తేల్చిచెప్పారు. ఇరాన్ అధ్యక్షుడు శాంతి కోసం షరతులు విధిస్తున్న తరుణంలోనే ఆ దేశ సైన్యం నుంచి తీవ్ర హెచ్చరికలు వెలువడ్డాయి. ఇరాన్ సాయుధ దళాల ప్రతినిధి అబోల్ఫజల్ షెకార్చి ప్రభుత్వ టీవీ ఛానెల్‌తో మాట్లాడుతూ అమెరికాకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ అమెరికా తమ దేశంలోని పోర్టులపై దాడి చేస్తే, పర్షియన్ గల్ఫ్‌లోని ఏ ఒక్క పోర్టు, ఆర్థిక కేంద్రం, లేదా ఇతర ప్రాంతం సురక్షితంగా ఉండదని హెచ్చరించారు. "మా ఓడరేవులపై దాడులు జరిగితే, ఈ రీజియన్‌లోని అన్ని పోర్టులు, రేవులు మా చట్టబద్ధమైన లక్ష్యాలుగా మారతాయి" అని ఆయన పేర్కొన్నారు. అంతేగాక తమ పోర్టులపై దాడి జరిగితే ఇప్పటివరకు చేసిన దానికంటే చాలా భారీ స్థాయిలో సైనిక చర్య చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ ప్రాంతంలోని దేశాలు తమ భూభాగాల నుంచి అమెరికన్లను తరిమికొట్టాలని కూడా షెకార్చి పిలుపునిచ్చారు. ఒకవైపు ఇరాన్ రాజకీయ నాయకత్వం శాంతి కోసం షరతులు పెడుతూనే, మరోవైపు సైనిక నాయకత్వం తీవ్రమైన పరిణామాల గురించి హెచ్చరించడం పశ్చిమాసియాలో నెలకొన్న సంక్లిష్ట, ఉద్రిక్త పరిస్థితికి అద్దం పడుతోంది.

## వైసీపీ అనేది కోట్లాది మంది ప్రజలు సొత్తు

అమరావతి: 2021 మార్చి 12న ఆవిర్భవించిన వైసీపీ... 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు మిన్నంటాయి. జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో పార్టీ అధినేత జగన్ వైసీపీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలను ఉద్దేశించి ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. పార్టీ భవిష్యత్తుపై పూర్తి విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. నల్లకాల్వలో ఇచ్చిన మాట కోసమే ఈ పార్టీ పుట్టిందని జగన్ గుర్తుచేశారు. తాను ఇచ్చిన ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దశను, దిశను మార్చివేసిందని ఆయన అన్నారు. 2011 మార్చి 12న పార్టీ ఆవిర్భవించిందని... వైసీపీ అనేది కోట్లాది మంది ప్రజల సొత్తు అని, మొదటి నుంచి తాను కేవలం ప్రజలను, దేవుడిని మాత్రమే నమ్ముకున్నానని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు వైసీపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు. వైసీపీ అభిమాని కాలర్ ఎగరేసేలా పార్టీ భవిష్యత్తు ఉంటుందని ఆయన కార్యకర్తల్లో ధైర్యం నింపారు. తనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రతి గుండెకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ వైఎసీపీ శ్రేణులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాయి. 2011లో స్థాపించబడిన ఈ పార్టీ, 2019లో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పాలన పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు, ఎక్స్ వేదికగా కూడా ఆయన భావోద్వేగపూరితమైన పోస్ట్ పెట్టారు. "నా ధైర్యం మీరే.. నా బలం మీరే. నాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు, భుజాలపై మోస్తున్నారు. కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడుతున్నారు. పార్టీపై నమ్మకం పెట్టుకుని, నాపై నమ్మకం ఉంచి పార్టీ కోసం నిలిచిన మీరే మన పార్టీకి అసలైన బలం.. నా బలం. మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదు. ఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం. వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు పేరు పేరునా శుభాకాంక్షలు" అని ట్వీట్ చేశారు.

## కల్వకుంట్ల కవిత ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు

హైదరాబాద్: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నివాసానికి ఈరోజు సీబీఐ అధికారులు వచ్చారు. మధ్యాహ్నం హైదరాబాద్‌లోని కవిత నివాసానికి వెళ్లిన సీబీఐ అధికారులు, ఈ నెల 16వ తేదీన విచారణకు హాజరు కావాలని కోరుతూ ఆమెకు సమన్లు అందజేశారు. ఫిబ్రవరి 27న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసులో కవితతో పాటు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా 23 మందిని డిశ్చార్జ్ చేస్తూ సంచలన తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. సీబీఐ మోపిన అభియోగాలు నిరాధారమని కోర్టు అప్పట్లో పేర్కొంది. ట్రయల్ కోర్టు ఇచ్చిన డిశ్చార్జ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు... ట్రయల్ కోర్టులో ఈడీ కేసు విచారణను వాయిదా వేయాలని ఆదేశించడంతో పాటు, ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే సీబీఐ అధికారులు కవితకు సమన్లు అందించారు. ఈ అంశంపై కవిత ఎక్స్ వేదికగా స్పందిస్తూ... "ఈరోజు మధ్యాహ్నం సీబీఐ అధికారులు నాకు నోటీసులు అందజేశారు. దీనిపై నా లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నాను. చట్టంపై నాకు నమ్మకం ఉంది. విచారణకు సంపూర్ణంగా సహకరిస్తాను" అని పేర్కొన్నారు.

## తెలంగాణ డీజీపీ రేసులో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి కొత్త పోలీస్ బాస్ (డీజీపీ) ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఢిల్లీలో జరిగిన యూపీఎస్సీ ఉన్నత స్థాయి కమిటీ భేటీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులతో కూడిన ప్యానల్‌ను ఖరారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు.

### యూపీఎస్సీ సిఫార్సు చేసిన ముగ్గురు అధికారులు:

సీవీ ఆనంద్ (1992 బ్యాచ్): ప్రస్తుతం హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఉన్న ఆయన, సీనియారిటీలో అందరికంటే ముందున్నారు. మే 2028 వరకు ఆయనకు సర్వీస్ కాలం ఉంది. వినాయక్ ప్రభాకర్ ఆప్టే (1994 బ్యాచ్): ప్రస్తుతం సెంట్రల్ డిప్యుటేషన్‌లో ఐబీ జాయింట్ డైరెక్టర్‌గా విధుల్లో ఉన్నారు. డాక్టర్ సౌమ్య మిశ్రా (1994 బ్యాచ్): ప్రస్తుతం హోమ్ గార్డ్స్ అండ్ ట్రైనింగ్ విభాగంలో డీజీగా సేవలు అందిస్తున్నారు. సీనియారిటీ, రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన అనుభవం పరంగా సీవీ ఆనంద్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. వినాయక్ ప్రభాకర్ ఆప్టే ఎక్కువ కాలం కేంద్ర సర్వీసుల్లో ఉండటం, రాష్ట్ర ప్రభుత్వం కూడా సీనియారిటీకి ప్రాధాన్యత ఇస్తుండటంతో ఆనంద్‌కే డీజీపీ పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటే సౌమ్య మిశ్రా పేరు కూడా పరిశీలనలోకి వచ్చే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ముగ్గురిలో ఒకరిని ఎంపిక చేస్తూ మరో రెండు మూడు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది. కాగా, ప్రస్తుత డీజీపీ బి. శివధర్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 30న పదవీ విరమణ చేయనున్నారు.

# దమ్మపేటలో "సే నో టు డ్రగ్స్" అవగాహన ర్యాలీ



దమ్మపేట ప్రతినిధి నేటి శుభోదయ-దమ్మపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశం జరిగింది. అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డ్రగ్స్ ప్రమాదాల గురించి వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు "సే నో టు డ్రగ్స్" అనే సందేశాన్ని తెలియజేస్తూ మాదకద్రవ్యాల దుర్వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారిని సన్మానించారు. నార్కోటిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ రెడ్డి విద్యార్థులకు ఆటలు ఆడేందుకు స్పోర్ట్స్ కిట్ అందజేశారు. సమావేశంలో పాల్గొన్న వారందరితో డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా ప్రతిజ్ఞ చేయించారు. తరువాత ఎమ్మెల్యే, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు కలిసి "డ్రగ్స్‌కు నో చెప్పండి" అనే నినాదాలతో దమ్మపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ దమ్మపేట ప్రధాన కూడలి వరకు సాగి అక్కడ మానవహారంగా ఏర్పడి కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాం నరేష్ యాదవ్, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, సివిల్



అసిస్టెంట్ సర్జన్ మణిదీప్, జెడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ ఉషారాణి, సీడీపీవో అధికారిణి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, పగడాల రాంబాబు, దారా మల్లిఖార్జునరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, చాట్ల శ్రీను, దాసరోజు సరిత రామారావు, పసుమర్తి కుసుమాంబ రామభద్రం, పూనేం పోలమ్మ గోరె, దేవయ్య, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నంది అవార్డుతో మరింత బాధ్యతగా సమాజానికి సేవ చేస్తా ఏతరాజు నాగరాజు




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం(నేటిశుభోదయ)మార్చి12.:హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ సూచనల సలహాల మేరకు అవకాశాల కార్యక్రమం క్రమశిక్షణ పాటిస్తూ వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు తరపున అనేక సేవ కార్యక్రమాలు కరోనా సమయంలో అంబులెన్స్ సేవలు 32సార్లు రక్తదానం నిర్వహించినందుకు గాను ఈరోజు హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో నంది అవార్డు తీసుకున్న తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎతరాజు నాగరాజు పటేల్ కు ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదలు తెలుపుకుంటున్నాను. అవార్డుతో మరింత బాధ్యతగా ప్రవర్తిస్తూ సమాజ సేవ చేస్తాను అని అన్నారు.

## ప్రసిద్ధ కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

**-తలకొండపల్లి కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు దుర్గ పురం నగేష్**



నేటిశుభోదయ :తలకొండపల్లి:మొల్ల రామాయణ కర్త, ప్రసిద్ధ కవయిత్రి మొల్లమాంబ (ఆటుకూరి మొల్ల) జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం మార్చి 13న తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడుతుదని కుమ్మర సంఘం నాయకులు తెలిపారు.దుర్గాపురం నగేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా,కుమ్మర (శాలివాహన) సంఘాల ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్,విజయవాడ వంటి ప్రదేశాలలో మొల్ల చిత్రపటం/విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు.ఈ చారిత్రక కవయిత్రి జయంతి ఉత్సవాలకు కవయిత్రి మొల్లమాంబ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని,కుమ్మర సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ జయంతి వేడుకలకు ప్రజలందరూ తరలిరావలసిందిగా,నివాళులు అర్పించవలసిందిగా కుమ్మర సంఘం అధ్యక్షుడు దుర్గాపురం నాగేష్ తెలిపారు.



# ఎమ్మెల్సీ సారయ్యను కలిసిన నూతన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు



వరంగల్ ప్రతినిధి : మార్చి 12 నేటి శుభోదయ :తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలుగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు దంపతులు గురువారం వరంగల్ నగరంలోకి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ కార్పొరేటర్ శ్రీమన్,యూత్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నల్గొండ రమేష్,కరాటే ప్రభాకర్,జన్ను రవి,జిల్లా మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి,తోట హరీష్,మార్తాంజనేయులు, వెల్లండి లక్ష్మణ్,సదానందం బస్వరాజ్ కుమార్,జన్ను శ్యామ్,బిల్లా శ్రీకాంత్,తోట బాలరాజు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండవ సాధారణ ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించాలి

**మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్**




మంథని, మార్చి -12, నేటిశుభోదయ :మంథని పురపాలక సంఘశీ నందు నిర్వహించిన రెండవ సాధారణ ఎన్నికలు -2026 లో పోటీ చేసిన 48 మంది అభ్యర్థులకు తెలియ జేయునది రాష్ట్ర ఎన్నికల కమిషన్, హైద్రాబాద్ తెలంగాణ లేఖ నెం.515/+ూజుజ-ూ/2026, తేది : 12.02.2026 ద్వారా జారి చేసిన ఆదేశముల మేరకు ఎన్నికల ఫలితములు ప్రకటించన తేది : 13.02.2026 నుండి 45 రోజుల లోపు ఎన్నికల కొరకు ఖర్చు చేసిన పూర్తి వివరములు సమర్పించ వలసి ఉంది. పోటీ చేసిన అభ్యర్థులు మంథని మున్సిపాలిటీ కార్యాలయములో ఈ నెల 17 , 18 తేదీలలో రెండు రోజులు ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ కు ఎన్నికల ఖర్చుల వివరములు సమర్పించలని మంథని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉద్యోగం ఆర్థిక స్వావలంబన

కుటుంబ బంధాల్లో పెరుగుతున్న దూరం?.....

దాంపత్య విభేదాల దారుణంగా మారుతున్న వైనం..

నేరేడ్ మెట్ లో జరిగిన ఘటనపై సమాజంలో చర్చ......

నేరేడ్ మెట్, మార్చి 12: భార్యను ఉన్నతంగా చూడాలని భర్త చేసిన ఉపకారమే ఆయన పాలిట శాపంగా మారింది. భర్త సహకారంతో చదువుకొని పోలీస్ డిపార్ట్మెంట్లో ఉన్నత స్థానంలో ఉండి భర్తను మానసిక వేదనకు గురి చేసేలా అధికారి చేసిన చర్యలకు మానసిక వేదనకు గురి అయి ఆత్మహత్య చేసుకున్నాడు ఆ భర్త . ఇలాంటి సంఘటనలు సమాజంలో ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి సంఘటన మల్కాజ్గిరి కమిషనరేట్ లోని నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న సంఘటన తెలిసిన విషయమే.నేరేడ్ మెట్‌లో జరిగిన నాగెల్లి శ్రీనివాస్ ఆత్మహత్య ఘటన మరోసారి దాంపత్య సంబంధాలపై సమాజంలో ఆలోచనకు దారి తీసింది. ఆధునిక జీవనశైలిలో వ్యక్తిగత స్వేచ్ఛ, ఆర్థిక స్వావలంబన పెరుగుతున్నప్పటికీ, కుటుంబ బంధాల్లో పెరుగుతున్న విభేదాలు కొన్నిసార్లు తీవ్ర పరిణామాలకు దారి తీస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పోలీసుల వివరాల ప్రకారం, లక్ష్మీ నగర్‌కు చెందిన నాగెల్లి శ్రీనివాస్ భార్యతో నెలకొన్న వివాదాలు, కోర్టు కేసుల కారణంగా మానసికంగా తీవ్ర ఆవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### మారుతున్న జీవన విధానం మారుతున్న సంబంధాలు




సామాజిక పరిశీలకుల అభిప్రాయం ప్రకారం గతంలో కుటుంబ వ్యవస్థలో పెద్దల మాటకు ప్రాధాన్యం ఉండేది. భార్యాభర్తల మధ్య తలెత్తిన విభేదాలు కుటుంబ సభ్యులు, పెద్దల మధ్యవర్తిత్వంతో పరిష్కారమయ్యేవి. అయితే ప్రస్తుతం నగరీకరణ, ఉద్యోగాల ఒత్తిడి, వ్యక్తిగత జీవనశైలి మార్పులు కుటుంబ బంధాలపై ప్రభావం చూపుతున్నాయని వారు చెబుతున్నారు.కొన్ని సందర్భాల్లో భార్యాభర్తల మధ్య తలెత్తే చిన్న విభేదాలే పెద్ద సమస్యలుగా మారి న్యాయపరమైన కేసుల దాకా వెళ్లడం కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోంది.

### కేసులు కోర్టులుడ పెరుగుతున్న దూరం

న్యాయ నిపుణుల ప్రకారం, కుటుంబ వివాదాల్లో చట్టపరమైన పోరాటాలు మొదలైన తర్వాత సంబంధాలు మరింత దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా వరకట్న వేధింపులు, విడాకుల పిటిషన్లు వంటి కేసులు నమోదయ్యాక కుటుంబ సభ్యుల మధ్య ఉద్రిక్తతలు పెరిగే అవకాశముందని వారు పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో సమస్యలను ముందుగానే గుర్తించి కౌన్సెలింగ్, కుటుంబ పెద్దల చర్చలు, సామాజిక మద్దతు వంటి మార్గాలను ఉపయోగించడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

### పరస్పర గౌరవమే బంధానికి బలం

సామాజిక వేత్తల అభిప్రాయం ప్రకారం దాంపత్య బంధం పరస్పర గౌరవం, నమ్మకం, సహనం అనే విలువలపై నిలుస్తుంది. ఈ విలువలు దెబ్బతిన్నప్పుడు కుటుంబ బంధాలు బలహీనపడతాయి.నేటి సమాజంలో మహిళలు, పురుషులు ఇద్దరూ సమానంగా విద్య, ఉద్యోగాల్లో ముందుకు వస్తున్న నేపథ్యంలో పరస్పర అవగాహన మరింత అవసరమని వారు చెబుతున్నారు.నేరేడ్మెట్ ఘటన ఒక్క కుటుంబానికి జరిగిన విషాదం మాత్రమే కాకుండా, మారుతున్న సమాజంలో దాంపత్య సంబంధాలపై మళ్లీ ఆలోచించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్న సంఘటనగా పరిశీలకులు భావిస్తున్నారు.కుటుంబ బంధాలు బలపడాలంటే సంభాషణ, సహనం, పరస్పర గౌరవం అనే విలువలు సమానంగా నిలవాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు.



# సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి

**కార్మికులు ప్రజాసంఘాల డిమాండ్**

**-అజం జాహీ మిల్లు కార్మికులు రాస్తారోకో**

**=భారీగా నిచిపోయిన వాహనాలు**

వరంగల్ ప్రతినిధి : మార్చి 12 నేటి శుభోదయ :అజం జాహీ మిల్లు కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ మిల్లు కార్మికులు ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు.వరంగల్ నగరంలోని వెంకట్రామా జంక్షన్ లో గురువారం మిల్లు కార్మికులు ప్రజాసంఘాల నాయకులు ఐక్యతతో కలిసి ఒక గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. గత ఎన్నికల ముందు అప్పటి పిసిసి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 318 మంది కార్మికులకు మిల్లు స్థలంలోనే ఇంటి నిర్మాణానికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అజం జాహీ మిల్లు కార్మికులకు న్యాయం చేస్తామని ఇచ్చినటువంటి హామీని అమలు చేయాలని కోరుతూ నిరాసన కార్యక్రమం తెలిపారు.ఒక గంట పాటు వాహనదారులు ఎండలో చాలా తీవ్రతకు గురయ్యారు, వెంకట్రామ జంక్షన్ నుండి ఎంజిఎం వరకు భారీ గా వాహనాలు నిలిచిపోయాయి, దీంతో ఇంతేజర్ గంజ్ పోలీసులు జోక్యం చేసుకొని రాస్తారోకో చేస్తున్న నిరసన కారులను చెదిరి వేశారు దీంతో రాకపోకలు సాఫీగా జరిగాయి.ఈ సందర్భంగా రిటైర్మెంట్ కార్మికుల అధ్యక్ష కార్యదర్శులు ఇనుముల శ్రీనివాస్ ఆరెల్లి కృష్ణలు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలు అజం జాహీ మిల్లు కార్మికులకు 200 గజాల ఇంటి స్థలము ను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేటాయించాలని దశలవారీగా అనేక రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని మిల్లు కార్మికుల కుటుంబాలు అనేక రకాలుగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని చాలా దీనమైన స్థితిలో జీవితాలను గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు



**కార్మికుల ఇంటి స్థలాల ఇచ్చేదాకా పోరాటం ఆగదు**

**-ప్రజా సంఘాల హెచ్చరిక**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి ఏలకంటి రాజేందర్ సామాజిక కార్యకర్త ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జనగాం కుమారస్వామి దళిత బహుజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ అజం జాహీ మిల్లు చరిత్ర చాలా ఉన్నతమైన ఉన్నతమైందని వేలాదిమందికి ఉపాధి కల్పించిన అటువంటి ఫ్యాక్టరీ నేడు పాలకుల అనాలోచిత మూలంగా కనుమరుగైందని ఆనాటి ఉద్యమ ఫలితాలు ఎంతోమందికి రాజకీయ భిక్షను పెట్టడం జరిగిందని నేడు అనేకమంది ప్రజాప్రతితులుగా చలామణిలో ఉన్న ఈనాడు కార్మికుల ఇంటి స్థలాల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయించడంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు గత 70 ఏండ్లుగా ఉన్న అజం జాహీ మిల్స్ కార్మికుల సంక్షేమ భవనాన్ని నేడు నేలమట్టం చేసి దాన్ని షాపింగ్ మాల్ యజమానికి కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఆనాడు కార్మికులు నిరసన చేసిన క్రమంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే ప్రస్తుతం మంత్రి కొండా సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు దాని స్థానంలోనే కార్మిక సంక్షేమ భవనంను నిర్మిస్తామని సంవత్సరం క్రితం ప్రకటన చేయడం జరిగింది అయినా అది నేటికీ కార్యరూపం దాల్చలేదని విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అజంతా మిల్లు కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని అలాగే కార్మిక సంక్షేమ భవనం నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాస్కుల హరి నారాయణ యశోద, కొమ్ముల సందీప్,శ్యామ్ ప్రవీణ్,సూర్య,భాను బిక్షపతి,సంజీవ,స్నహిధ,ప్రభావతి, సనా ఉమా, ప్రమీల,వీరేశం, బచ్చన్న కుమారస్వాయి,మల్లేశం సోడాలా రాజేశం,పెద్ద ఎత్తున కార్మికులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రోడ్లపైనే మిర్చి వ్యాపారం

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, పాదచారులు**




ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రధాన రహదారిపై కొంతమంది మిర్చి వ్యాపారం చేయడం వల్ల వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ఏనుమాముల మార్కెట్ ప్రధాన గేటు నుండి సుందరయ్య నగర్ వరకు రోడ్లపైనే కొంతమంది మిర్చి చిల్లరగా అమ్ముతున్నారు. దీనివల్ల వాహనదారులతో పాటు మార్కెట్ కు పంట సరుకులు తీసుకువచ్చే రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే ఎండాకాలం కావడంతో మిర్చి ఘాటుతోపాటు గాలికి మిర్చి ఒక్కసారిగా వాహనదారుల కళ్ళలో కారం పడడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా సమీపంలోని ఆటో అడ్డ ఉండడం వల్ల ఆటో డ్రైవర్లు, ప్యాసింజర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇదే విషయంపై ఆటో డ్రైవర్లు ఏనుమాముల సీఐని కలిసి సమస్య వివరించగా ఆయన మిర్చి వ్యాపారులతో మాట్లాడి ప్రధాన రహదారికి దూరంగా, ఎవరికి ఇబ్బంది కలవకుండా 200ఫీట్ల రోడ్డు పైన వ్యాపారం చేసుకోవాలని సూచించారు. అయినప్పటికీ వ్యాపారులు రోడ్లపైనే మిర్చి చిల్లర కంటాలు నిర్వహిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు, పోలీసులు స్పందించి తమ ఇబ్బందులు తీర్చాలని వాహనదారులు, ప్రజలు,ఆటో డ్రైవర్లు కోరుతున్నారు.

## ఏజెన్సీ అటవీ ప్రాంతంలో కంచే చేను మేస్తున్న వైనం

మారని ప్రభుత్వ అధికారుల తీరు

వేరే రాష్ట్రాలకు తరలుతున్న తెలంగాణ వెదురు సంపద...




ఖమ్మం, అశ్వారావుపేట, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని అనేక గ్రామాల్లో ఉన్న అటవీ సంపద యదేచ్ఛగా తేలిపోతోంది. అటవీ సంపదను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. స్థానిక పేటమాలపల్లి అటవీ ప్రాంతాల్లోని వెదురు సంప దను కొంతమంది స్థానిక వ్యక్తులు ఫారెస్ట్ తో సంబంధం ఉన్న వారు వేరే రాష్ట్రాల వారితో కుమ్మక్కై అక్రమంగా వెదురు తరలిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యం గా ఒక పొగాకు వ్యాపారికి (బ్యారన్‌కు) భారీగా వెదురు కర్రలను తర లిస్తున్నట్లు సమాచారం వెలువడుతోంది. అటవీ ప్రాంతాల్లో అక్రమంగా వెదురు నరికివేత జరుగుతున్నప్పటికీ, దీనిపై సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "కంచె చేను మేస్తున్నట్టుగా" వ్యవహరిస్తున్న అధికారుల తీరు కారణంగా తెలంగాణ అటవీ సంపద ఇతర రాష్ట్రాలకు తరలిపో తుందని స్థానికులు అంటున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి, అక్రమంగా వెదురు నరికివేత, వెదురు తరలింపుపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఇం దులో పాల్గొంటున్న వ్యక్తులు సహకరిస్తున్న అధికారులపై కూడా విచారణ జరిపిస్తే మరిన్ని నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

# జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ మెడికల్స్ హెల్త్ విభాగం చైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కాపా మురళి కృష్ణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా డాక్టర్స్ మెడికల్ అండ్ హెల్త్ విభాగం జిల్లా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గా డాక్టర్ కాపా మురళి కృష్ణ పదవీ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి పి సి సి కాంగ్రెస్ డాక్టర్స్ మెడికల్ అండ్ హెల్త్ విభాగం చైర్మన్ డాక్టర్ రాజీవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా టి పి సి సి డాక్టర్స్ అండ్ మెడికల్ హెల్త్ విభాగం రాష్ట్ర చైర్మన్ రాజీవ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయిలో విస్తరించే భాగంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అత్యంత శ్రద్ధతో పని చేసే వ్యక్తిని సూచించడం శుభప్రదమని, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వర్యులు శ్రీధర్ బాబు,దామోదర్ రాజనరసింహ లకు ధన్యవాదాలు తెలుపుతూ, వారి సలహా సూచనల మేరకు అన్ని జిల్లాలలో డాక్టర్స్ సెల్ అధ్యక్షులను నియమిస్తున్నామని మొదటగా ఖమ్మం జిల్లా కు వచ్చానని , పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే తన లక్ష్యంగా పనిచేస్తామని, ఈ జిల్లా లో కొత్తగా కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ మెడికల్ అండ్ హెల్త్ విభాగం చైర్మన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ పదవికి వన్నె తెస్తారని వారికి కితాబు నిచ్చిన డాక్టర్ రాజీవ్. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ మెడికల్ హెల్త్ విభాగం చైర్మన్ పదవీ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ రాజీవ్ కు, పదవీ స్వీకరణ గావిస్తున్న డాక్టర్ కాపా మురళి కృష్ణ కి అభినందనలు తెలిపినారు, డాక్టర్ కాపా మురళీకృష్ణ ఈ పదవికి వన్నేతేవాలని, పేద ప్రజలకు వైద్యం అందించటంలో ముందుండాలని తద్వారా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, వైరా అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, దాసరి దానియేలు, రంగా జనార్ధన్,కిలారి అనిల్ కుమార్,వేల్పుల మురళి ,ఖమ్మం నగర ప్రముఖ వైద్యులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## చర్చిలకు నిధులు మంజూరు పట్ల హర్షం

రివైన్ చర్చి పాస్టర్ సురేష్



మంథని/కాటారం,మార్చి -12 నేటి శుభోదయ: మంథని నియోజకవర్గం కాటారం మండల కేంద్రములోని రివైవ్ చర్చి అభివృద్ధి కొరకు 20 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేసిన ఐటి మంత్రి శ్రీధర్ బాబుకు రివైవ్ చర్చి పాస్టర్ సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత కొన్ని సంవత్సరాలుగా సరైన వసతులు లేక ఇబ్బంది పడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ఈ సారి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.దీనిని జీర్ణయించుకోలేని కాటారం సబ్ డివిజన్ కమిటీ పెద్దలు తనపై లేనిపోని ఆరోపణలు చేసి నిధులను అడ్డగించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత 15 సంవత్సరాల క్రితం కూడా మంథని డివిజన్లో కోటి యాభై లక్షల నిధులు శ్రీధర్ బాబు మంత్రిగా ఉన్నప్పుడు మంజూరు చేయడం జరిగినది అప్పుడు పొందుకున్న వారు మరల ఇప్పుడు ఉన్న కమిటీతో సహకరించి ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇందులో కూడా రాజకీయాలు చేయడం భాధకరమన్నారు. అవసరం ఉన్నవారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే ప్రభుత్వం ఖచ్చితంగా సహాయం చేస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

# తీవ్ర మనోవేదనకు గురవుతున్న రిటైర్డ్ ఉద్యోగులు

**- పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి)**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పిఆర్ పిఏ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో వరదయ్య నగర్ లో నివాసముంటున్న పెన్షనర్స్ కు పి ఆర్ పి ఏ సభ్యత్వాన్ని అందజేశారు . అనంతరం చల్లా శ్రీనివాసరావు గృహంలో జరిగిన పి ఆర్ పి ఎ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వైవీ మాట్లాడుతూ 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేయాలని, ప్రతినెలా 700 కోట్ల రూపాయలు మంజూరు చేయటం సమస్యకు పరిష్కారం కాదని, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ( పెన్షనర్స్ కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, ఆర్థిక సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ , గ్రాట్యువిటీ, కమ్యుటేషన్ , జిఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని వై వి తెలియజేశారు.తక్షణమే ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేసి , పెన్షనర్స్ పడుతున్న ఆర్థిక బాధల నుంచి వెంటనే విముక్తి చెందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి, పి. కొండలరావు, ఎం సీతారామయ్య, వి. జగన్మోహన్రావు, కొత్త శ్రీనివాసరావు, దండా గురవయ్య , చల్లా శ్రీనివాసరావు , వలసాల పురుషోత్తం , ఎస్ వెంకటేశ్వర్లు , మాధవరపు రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరాక్వాట్ విషాన్ని నిషేదించాలి

**డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సమాజానికి తీవ్ర స్థాయిలో నష్టం చేసే పరాక్వాట్ విషాన్ని నిషేధించాలి అని ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం ఖమ్మం శ్రీ రక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించి నటువంటి పరాక్వాట్ విషంపై నిషేధం కోరుతూ ప్రజా నిరసన, రైతుల ప్రాణాలను కాపాడటానికి, ప్రాణాంతకమైన పరాక్వాట్ విషాన్ని నిషేధించాలి అనే డిమాండ్‌తో నిర్వహించే అవగాహన కార్యక్రమంలో పాల్గొన్ని అయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు, డాక్టర్ కంభంపాటి నారాయణ రావు, డాక్టర్ కన్నెవేటి సతీష్ నారాయణ చౌదరి, గజ్జల శ్రీనివాస్, కమలాకర్, శ్రీకాంత్, అరుణ్ కుమార్, నాగేశ్వరరావు, మణికాంత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో

# వ్యాపారులతో సమావేశం

**సర్పంచ్ చిందం మహేష్**



మంథని/రామగిరి,మార్చి -12 నేటి శుభోదయ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగ పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ చిందం మహేష్ అధ్యక్షతన సెంటినరీ కాలనీ వ్యాపారస్తులతో మాంసం విక్రయధరలు, దుకాణ దారులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగిరి ఎంపిడిఓ బద్రి శైలజరాణి, ఆర్ డబ్ల్యూఎస్ డిఈ రాజ్ కుమార్ హాజరై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై, పథకాలపై అవగాహన కల్పించారు. షాప్ కాంప్లెక్స్ రోడ్డు వెంబడి ఎవరి దుకాణం ముందు వారు శుభ్రం గా ఉంచుకోవాలని అన్నారు. లేని యెడల ఎవరైతే చెత్త రోడ్డు బయట వేస్తున్నారో వారికి 500 నుండి 1000 జరిమాన విధించడం జరుగుతుందని అన్నారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సర్పంచ్ తో కలిసి సందర్శించారు. వంట గదిని పరిశీలించి, విద్యార్థినిలతో మాట్లాడుతు పదవ తరగతి విద్యార్థులకు జరగబోయే పరీక్షలపై ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు వ్రాయాలని తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు చేతి సుధాకర్ , తాండ్ర ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి భూక్యా ప్రేమలత, పాఠశాల ఎస్ ఓ మంజుల, ఏఎన్ఏం శారద, అంగన్వాడీ టీచర్ లు రాజ్యలక్ష్మి , మంజుల, ఆశా వర్కర్ శిరీష , వ్యాపారవేత్తలు అధ్యక్షుడు ఆకుల నారాయణ, ఓర్రె మస్తాన్, సంపత్ రెడ్డి, రమేష్, హైమద్, పెయ్యాల రవి ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ రాష్ట్ర డాక్టర్ సెల్ కన్వీనర్‌గా

**డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి**




నేటి శుభోదయ వికారాబాద్ 12మార్చి :వికారాబాద్ జిల్లాకు చెందిన మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ నియామకం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆయనపై ఉంచిన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. వైద్య వృత్తిలో సేవలు అందించడమే కాకుండా, రాజకీయ రంగంలో కూడా చురుకుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న రాజశేఖర్ రెడ్డి గతంలో జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి పార్టీ కార్యకలాపాలను ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించారు.ఇప్పుడు రాష్ట్ర డాక్టర్ సెల్ కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించడం ద్వారా ఆరోగ్య రంగానికి సంబంధించిన సమస్యలు, ప్రజలకు అవసరమైన వైద్య సేవల అంశాలను పార్టీ వేదికగా ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన కృషి చేయనున్నారు. ఈ నియామకం పట్ల వికారాబాద్ జిల్లాలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# రచ్చ "రవి" లో మరో కోణం.'నీ రుణం తీరేది ఎట్ల"..

**మహిళా దినోత్సవం సందర్భం గా కవి,రచయిత నటులు తనికెళ్ళ భరణి చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ...**

**మాతృదినోత్సవం సందర్భం గా మరో ఆవిష్కరణకు సన్నద్ధం...**



హన్మకొండ కల్చర్ :: హన్మకొండ పట్టణానికి చెందిన ప్రముఖ సినీ నటులు "రచ్చ" రవి మహిళా దినోత్సవం (8 మార్చి) సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం 'నీ రుణం తీరేది ఎట్ల?" అనే పోస్టర్ ను సినీ కవి రచయిత నటులు తనికెళ్ళ భరణి చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భం గా "రచ్చ" రవి నేడోక ప్రకటన లో పోస్టర్ విడుదలకు కు సంబంధించిన విషయాలను తెలియజేస్తూ నగర ప్రజల ప్రోత్సాహం తల్లి దండ్రుల ఆశీర్వాదం తో ఇప్పటివరకు బుల్లి, వెండి తెర లపై అనేక వైవిధ్య పాత్రలను పోషించే అవకాశం దక్కిందని, ఇప్పటివరకు సుమారు 150 సినిమాలలో విభిన్న పాత్ర లలో నటించే అవకాశం దక్కిందని తాను నటించిన అన్ని పాత్రలు సంతృప్తి ను కలిగించాయని, మహిళ లేనిదే సమాజం లేదని అమ్మ గా అక్క గా చెల్లిగా భార్యగా విభిన్న పాత్రలు పోషించేది కేవలం మహిళలేనని మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భం గా "నీ రుణం తీరేది ఎట్ల?" అనే పోస్టర్ ను ఆవిష్కరించుకోవడం జరిగిందని,ఇదే క్రమం లో మహిళా మణులను గౌరవించుకోవడం మన బాధ్యత అని ఇందుకోసం మే 10 మాతృ దినోత్సవం సందర్భం గా మరో ఆవిష్కరణకు సిద్ధం అవుతున్నట్లు ఈ సందర్భం గా "రచ్చ" రవి తెలిపారు.

# విజిట్ టు ఏ వేస్ట్ మేనేజ్మెంట్ ఫెసిలిటీ కార్యక్రమం

ఖమ్మం, నేటి శుభోదయ ::ఒకటోవ కార్యక్రమంలో భాగంగా విజిట్ టు ఏ వేస్ట్ మేనేజ్మెంట్ ఫెసిలిటీ తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్- ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి సారధ్యంలో ఇవ్వబడిన షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలను ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలోని ఎకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా మొదటి కార్యక్రమం ది 7-3-2026 న "విజిట్ టు ఏ వేస్ట్ మేనేజ్మెంట్ ఫెసిలిటీ" లో భాగంగా ఖమ్మం మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ ను విద్యార్థులు సందర్శించడం జరిగింది. అక్కడ వారు చేసే వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెస్ ను తెలుసుకున్నారు. మున్సిపాలిటీ వారు వేస్ట్ ను ఎన్ని రకాలుగా విభజిస్తున్నారు. వాటిని ఎలా ప్రాసెస్ చేస్తున్నారో చూసి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ భానోత్ రెడ్డి ప్రారంభించగా ఇకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ వి రవిశంకర్, రామ్ కుమార్, పి డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పిల్లలను తీసుకెళ్లడం జరిగింది. వాళ్ళకి ఈ విషయంలో ఎడ్యుకేట్ చేయడం జరిగింది.2 వ కార్యక్రమంలో "వర్క్ షాప్ ఆన్ సలాడ్స్ అండ్ మిల్లెట్ ఫుడ్ మేకింగ్"రెండవ కార్యక్రమంలో భాగంగా ది 9-03-2026 న ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల యందు వర్క్ షాప్ ఆన్ సలాడ్స్ అండ్ మిల్లెట్ ఫుడ్ మేకింగ్ అనే కార్యక్రమంలో భాగంగా ఈకో క్లబ్ వారు వివిధ రకాల సలాడ్స్ ను, మిల్లెట్స్ తో వివిధ ఫుడ్స్ ఎలా తయారు చేయాలో పిల్లలకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బానోత్ రెడ్డి , ఇకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ వి రవిశంకర్, వైస్ ప్రిన్సిపల్ ఏజే రామారావు , డాక్టర్ చరిత్ర, సూర్యలక్ష్మి, రామ కుమారస్వామి, సావిత్రి, ప్రొఫెసర్ రమేష్, డాక్టర్ బొంద్యాలు, డాక్టర్ పి వెంకటేశ్వర్లు, డాక్టర్ అశోక్, శైలజ, సాగరిక, గాయత్రి, సింధు, పి శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు. 3 వ కార్యక్రమంలో వర్క్ షాప్ ఆన్ పేపర్ క్రాఫ్ట్ మూడవ కార్యక్రమంలో భాగంగా ది 10-03-2026 న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల యందు "వర్క్ షాప్ ఆన్ పేపర్ క్రాఫ్ట్" అనే కార్యక్రమంలో భాగంగా వివిధ పేపర్ క్రాఫ్ట్ లను పిల్లలకు ఎలా చేయాలో నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బానోత్ రెడ్డి, ఇకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ వి రవిశంకర్, వైస్ ప్రిన్సిపల్ ఏజే రామారావు , డాక్టర్ చరిత్ర, సూర్యలక్ష్మి, రామ కుమారస్వామి, సావిత్రి, ప్రొఫెసర్ రమేష్, డాక్టర్ బొంద్యాలు, డాక్టర్ పి వెంకటేశ్వర్లు,వి. రామారావు, డాక్టర్ వై. వెంకన్న, డాక్టర్ కవిత, డాక్టర్ అశోక్, శైలజ, సాగరిక, వెంకన్న,దీప్తి , గాయత్రి, సింధు, పి శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు. 4 వ కార్యక్రమంలో వర్క్ షాప్ ఆన్ క్లే ఐడల్ మేకింగ్ నాలుగవ కార్యక్రమమును ది 11-03-2026 న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల యందు "వర్క్ షాప్ ఆన్ క్లే ఐడల్ మేకింగ్" లో భాగంగా ఖమ్మంలో ఈ ఐడియల్స్ తయారు చేసే వారు కళాశాలకు వచ్చి పిల్లలకు ఎట్లా చేయాలో నేర్పించి అదే విధంగా పిల్లలతో కూడా ఐడియల్స్ ను చేయించడం జరిగింది. పిల్లలు అందరూ కూడా ఐడియల్స్ ప్రిపేర్ చేసి వాటిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బానోత్ రెడ్డి మరియు ఇకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ వి రవిశంకర్, వైస్ ప్రిన్సిపల్ ఏజే రామారావు , రామ కుమారస్వామి, సూర్యలక్ష్మి, జి. సావిత్రి, ప్రొఫెసర్ రమేష్, డాక్టర్ బొంద్యాలు, డాక్టర్ పి వెంకటేశ్వర్లు,వి. రామారావు, డాక్టర్ వై. వెంకన్న, డాక్టర్ కవిత, డాక్టర్ అశోక్, శైలజ, సాగరిక, వెంకన్న,దీప్తి , గాయత్రి, సింధు, పి శ్రీనివాస్ మరియు రాజేష్ పాల్గొన్నారు. 5 వ కార్యక్రమంలో వర్క్ షాప్ ఆన్ సీడ్ బాల్ మేకింగ్ ఐదవ కార్యక్రమంలో ది 12-03 -2026 న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల యందు "వర్క్ షాప్ ఆన్ సీడ్ బాల్ మేకింగ్" అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు బంకమట్టి మరియు దానిలో మెన్యూర్స్ మరియు నీటితో కలిపి, సేకరించిన వివిధ వృక్షాల విత్తనాలతో ఈ మట్టిని ఉపయోగించి చాలా సంఖ్యలో సీడ్ బాల్స్ ను తయారు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బానోత్ రెడ్డి మరియు ఇకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ వి రవి శంకర్, వైస్ ప్రిన్సిపల్ ఏజే రామారావు , డాక్టర్ ప్రవీణ్ కుమార్, రామ కుమారస్వామి, డాక్టర్ చరిత్ర, సూర్యలక్ష్మి, , జి సావిత్రి, ప్రొఫెసర్ రమేష్, డాక్టర్ బొంద్యాలు, డాక్టర్ పి వెంకటేశ్వర్లు,వి. రామారావు, డాక్టర్ వై. వెంకన్న, డాక్టర్ కవిత, డాక్టర్ అశోక్, శైలజ, సాగరిక, వెంకన్న,దీప్తి , గాయత్రి, సింధు, పి శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.






# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా. చికోటి ప్రవీణ్ కుమార్





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాసుల సురేష్ మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ డాక్టర్ చీకోటి ప్రవీణ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది అని అన్నారు డాక్టర్ చికోటి ప్రవీణ్ కి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్, తోపాటు తుమ్మలూరు సీనియర్ నాయకులు కృష్ణ యాదవ్ మరియు రఘువీర్. తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# వెల్జాల్ 10 తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశం

**10 తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ చేసిన వానరాశి వెంకటేష్**

**-హాజరైన మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్**




నేటిశుభోదయ: తలకొండపల్లి :రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్,మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు,పరీక్షలు బాగా రాసి అందరూ ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు,గ్రామానికి,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేసిన ప్రజా ప్రతినిధులు,నాయకులుఅనంతరం 10 వ. తరగతి విద్యార్థినీ,విద్యార్థులకు వానరాశి వెంకటేష్ (ప్యాడ్స్, పెన్నులు) పంపిణీ,చేశారు.ఈ కార్యక్రమంలో,తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్, చర్ల వెంకట్ రెడ్డి ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, మాజీ జెడ్పి కోఆప్షన్ ముజిబర్ రహ్మాన్,మాజీ ఉపసర్పంచ్ అజీజ్, యువ నాయకుడు వానరాసి వెంకటేష్, వార్డ్ నెంబర్ ఎం.డి. సుభాన్ ,రిపోర్టర్ లు సిహెచ్ విష్ణువర్ధన్ యాదవ్, జి విజయ్ కుమార్ యాదవ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ,హైస్కూల్ హెడ్మాస్టర్ నసీమ సుల్తానా, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు, కేశవులు, పరమేష్, శేఖర్, ఉపాధ్యాయురాలు,శ్రీదేవి, పూర్ణిమ, ఆసియా, నాగజ్యోతి,యువకులు సాయి, గణేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నమారు గ్రామపంచాయతీ పరిధిలో నూతన బోరు మోటర్లు ఏర్పాటు

**చిన్నమారూర్ గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్**



వనపర్తి జిల్లా నైట్ శుభోదయ: చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూరు గ్రామపంచాయతీ పరిధిలో గతంలో వేసిన బోరు మోటర్లు చెడిపోవడంతో వాటి స్థానంలో నూతన బోరు మోటర్లు ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్. గ్రామ ప్రజల అవసరాల మేరకు బీసీ కాలనీలో ఉన్న దాసరి శ్రీనివాసులు కల్లం దొడ్డి దగ్గర ఉన్న బోరు గత కొన్ని రోజుల క్రితం చెడిపోవడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ దృష్టికి తీసుకురావడంతో గ్రామ సర్పంచ్ తక్షణమే స్పందించి నూతన బోరు మోటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజల కోరిక మేరకు నీటి వసతిని ప్రజల అవసరాల మేరకు తక్షణమే కల్పించడం జరిగింది. గ్రామ సర్పంచ్ మద్దూర్ శంకర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి వచ్చిన వెంటనే అధికారుల సమన్వయంతో గ్రామ ప్రజల సహకారంతో అందరిని కలుపుగోలు చేసుకుని సమస్య పరిష్కారం అయ్యే దిశగా ముందుకు వెళతానని సందర్భంగా అన్నారు. కాలనీ ప్రజల కోరిక మేరకు తక్షణమే స్పందించి నూతన బోరు మోటర్ ఏర్పాటు చేసి నీళ్ల వసతి ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ కు కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# "ముఖ్య గమనిక మిత్రులకు"



నేటి శుభోదయ రాజేంద్ర నగర్ రిపోర్టర్ ఇంద్ర సేన:-మా నాన్నగారు పక్షవాతం రావడంతో నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు.అత్యవసర పరిస్థితుల్లో వున్నాడు.దయగల మిత్రులు ఎవరైనా సహాయం చేయగలరు. ప్లీజ్ ప్లీజ్ ప్లీజ్ ప్లీజ్

# అమ్మాయి పల్లి గ్రామంలో నీళ్లు ఉన్న వాడుకోలేని పరిస్థితి

**తెల్లవారుజామున 4 గంటలకు నీళ్లు వదులుతున్న వాటర్ మెన్**

**ఈ నీళ్లు ప్రజల అవసరాల కొరక లేక నూతనంగా నిర్మిస్తున్న ఇండ్ల కొరక**




వనపర్తి జిల్లా నేటి శుభోదయ :చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ లో పనిచేసే వాటర్ మెన్ రాత్రి మూడు గంటలకు, మూడున్నర గంటలకు, నాలుగు గంటలకు, గేటు ఓపెన్ చేసి నీళ్లు వదలడం జరుగుతుంది. తెల్లవారుజామున అందరు నిద్రపోయే సమయంలో ఈ నీళ్లు వదలడం వల్ల ఈ నీళ్లు ఎవరికి ఉపయోగం లేకుండా వృధాగా పోవడం జరుగుతుంది. గతంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోవడం, చెప్పడం జరిగింది. అయినా గ్రామ వాటర్ మెన్ ప్రవర్తనలో మార్పు రాలేదు. ఆయనకు ఎప్పుడు ఇష్టం వస్తే అప్పుడు నీళ్లు వదలడం జరుగుతుంది. ఆ సమయంలో ఎవరు నీళ్ళు పట్టుకొని ఉపయోగించుకునే వీలు కుదరదు ఎందుకంటే ఆ సమయంలో అందరూ నిద్రపోయి ఉంటారు. గ్రామంలో ప్రజలలో చర్చ నడుస్తూ ఉన్నది ఈ సమయానికి నీళ్లు వదిలేది ఎవరి కొరకు, గ్రామ ప్రజల అవసరాల కొరక లేక కొంత మంది నూతనంగా నిర్మిస్తున్న గృహాల అవసరాల కొరక అనే చర్చ గ్రామంలో నడుస్తున్నది. మండలంలో అన్ని గ్రామాలలో ఒక సమయం ఉదయం, సాయంత్రం ఒక నిర్ణయం ప్రకారం వాటర్ మెన్ లో నీళ్లు వదలడం జరుగుతు ఉంటుంది. కానీ అందుకు విరుద్ధంగా అమ్మాయిపల్లి లో వాటర్ మెన్ కు ఇష్టం వచ్చినప్పుడు నీళ్లు వదలడం, ఇష్టం వచ్చినప్పుడు నీళ్లు బందు చేయడం, ఎవరైనా అడిగితే వాళ్ళని దూషించడం జరుగుతుంది. వాటర్ మెన్ ఇష్ట పూర్తిగా పని చేయడం జరుగుతుంది. ఈ విషయంపై మండల అధికారులు, ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలో ప్రజలకు నీళ్లు అందించే విషయము ఆ నీళ్లను ప్రజలు సద్వినియోగం చేసుకుని విధంగా నీళ్లు ప్రజలకు వీధి వీధికి వదిలే సమయం కేటాయించగలరని అలాగే ఇలాంటి విషయాలు మళ్లీ పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము. గతంలో అనేకమార్లు చెప్పిన కూడా వాటర్ మెన్ పద్ధతి మార్చుకోలేదు, ఈ విషయాన్ని అనేకమార్లు మండల అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగింది అధికారులు కూడా ఈ విషయంపై తగు జాగ్రత్తలు తీసుకోలేదు. ఎప్పుడైనా స్పందించి నీళ్లు ప్రజలకు అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుచున్నాము.

# ఎన్‌పీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భరత్ కుమార్

**పార్టీని బలోపేతం చేసి యువతను రాజకీయాల్లోకి ఆహ్వానించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు, మేఘాలయ సీఎం కొండ్రాడ్ సంగ్మా సూచన**



హైదరాబాద్, మార్చి 12:నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్ పీపి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భరత్ కుమార్‌ను పార్టీ జాతీయ నాయకత్వం నియమించింది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఆయన సేవలను గుర్తించి ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.తెలంగాణలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించి ప్రజలకు చేరువ చేయడంలో గవ్వల భరత్ కుమార్ కీలక పాత్ర పోషిస్తారని పార్టీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంలో ఆయన చేసిన కృషి ప్రత్యేకంగా గుర్తింపు పొందింది.గవ్వల భరత్ కుమార్ గతంలో బీసీ జాతీయ సంక్షేమ సంఘంలో కీలక బాధ్యతలు నిర్వహించారు. అలాగే బీసీ యువజన సంఘం, బీసీ విద్యార్థి సంఘాల్లో నాయకత్వం వహిస్తూ బీసీ వర్గాల హక్కుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. యువత సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పలు ఉద్యమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన నేషనల్ పీపుల్స్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మేఘాలయ ముఖ్యమంత్రి కొండ్రాడ్ సంగ్మా, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు జేమ్స్ సంగ్మా, జాతీయ ప్రధాన కార్యదర్శి పక్నా బాగే, జాతీయ యువజన సంఘం అధ్యక్షులు నీఖా నంక్ల తదితర నేతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని ఆయన తెలిపారు. తెలంగాణలో పార్టీ అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగుతామని, ముఖ్యంగా యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి కొత్త నాయకత్వాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని గవ్వల భరత్ కుమార్ పేర్కొన్నారు.ఈ నియామకంతో తెలంగాణలో నేషనల్ పీపుల్స్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పున్న నిర్మల పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 12:)మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ పున్న నిర్మల పుట్టినరోజు సందర్భంగా సరూర్‌నగర్‌లోని విక్టోరియా మెమోరియల్ ( వి ఎం ) హోమ్ రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్వహించిన సేవా కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పాఠశాల విద్యార్థులకు పండ్లు మరియు పెన్నులు,నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాజకీయాల్లో ఉంటూనే సామాజిక బాధ్యతగా నిరుపేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు.పున్న నిర్మల గణేష్ నేత నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్ కుమార్ వి ఎం స్కూల్ ప్రిన్సిపల్ నర్సింహ రెడ్డి సెక్రటరీ ప్రసాద్ అకాడమీ కోఆర్డినేటర్ మాధురి, జగన్నాథం నర్సింగ్, శివప్రసాద్, దోర్నాల చంద్రమౌళి, వనం వెంకటేశం, గజం వెంకటేశం, జెల్లా నరేందర్, రమాదేవి, సుజాత, స్రవంతి, అశ్విత మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## మండలంలో ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలు చెల్లించాలి

పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి ఉపాధి నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలు ఆపాలి.

పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పనిని కొనసాగించాలి ఈనెల 16వ తేదీన ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా జూవీ సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్



సదాశివపేట మార్చు 12 నేటి శుభోదయ ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వం ప్రజారత్రిక విధానాలు విడనాడాలని ఉపాధి కూలీలకు హాని కలిగించే విబిజి రాంజీ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని పెండింగ్లో ఉన్న ఉపాధి కూలీలకు తక్షణమే కూలి డబ్బులు ఇవ్వాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈరోజు సిపిఎం సదాశివపేట ఏరియా నాయకత్వం సదాశివపేట మండలంలోని వెల్టూర్ వెంకటాపూర్ నిజాంపూర్ గ్రామాల్లో పర్యటన చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి జ.ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ ఎర్రటి ఎండలో పని చేస్తున్న ఉపాధి కూలీలకు పనిచేసిన 8 వారాలు కూలీ డబ్బులు ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఉపాధి హామీ చట్టం 15 రోజుల్లో కచ్చితంగా కూలీ డబ్బులు ఇవ్వాలని చెబుతున్న పాలకులు మూడు నెలలైనా ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. గ్రామాలలో రైతాంగానికి ఉపయోగపడేటువంటి పద్ధతుల్లో కూలీలు పనిచేస్తున్నారని గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్న కూలీలకు ప్రతివారం వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. 15 రోజుల్లో వేతనాలు చెల్లించకుంటే సంబంధిత అధికారుల జీతాల నుంచి కోతవిధించి కూలీలకు ఇవ్వాల్సి ఉంటుందని కూడా చట్టం చెబుతుందని అధికారుల చొరవ ఎక్కువగా ఉండాలని అన్నారు. మండుటెండలో పనిచేస్తున్నటువంటి కూలీలకు టెంట్ సౌకర్యం మంచినీళ్లు వెంటనే ఇవ్వాలని పని ప్రదేశంలో దెబ్బలు తగిలితే ఐడెం కాటన్ లాంటిది మెడికల్ కిట్టు ద్వారా అందించాల్సింది పోయి ఎక్కడ ఇవ్వడం లేదని వీటన్నింటిని వెంటనే పని ప్రదేశంలో సమకూర్చాలని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు నోటికాడి ముద్దను లాక్కునే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చి అనేక ఇబ్బందులు పెడుతుందని అన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం రద్దు చేసి ఐరిస్ ఫోటోలను తీసివేయాలని డిమాండ్ చేశారు. కొలతలు పద్ధతిలో పనిచేస్తున్నప్పటికీ మళ్లీ ఫోటోలు తీయడం అనేది కూలీల యొక్క సమయపాలనను వృధా చేయడమేనని అన్నారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ఈ నెల 16వ తేదీన సదాశివపేట ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్మ నిర్వహించడం జరుగుతుంది అన్నారు ఈ ధర్నాలో పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కూలీలకు పిలుపునిచ్చారు

## పరీక్షా సామాగ్రి అందజేత




ముదిగొండ, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని పండ్రేగుపల్లి ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అంజేసిన పరీక్షా సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు తాడి శైలజ అందజేశారు.విద్యార్థులు పరీక్షలలో మంచి ప్రతిభను కనబర్చి పాఠశాలకు మంచి పేరు తేవాలని అభిలషించారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రగతి కోసం పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను ప్రధానోపాధ్యాయులు తాడిశైలజ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె నాగేశ్వర రావు,కెవికె శర్మ, కొమ్మినేని అనిల్ కుమార్, కట్టా రాణి, బి ఉమ, దొడ్డ కన్నయ్య,టి శ్రీనివాస రావు, పాఠశాల స్కావెంజర్ దౌలానా,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటూ టీకాలు

నాయకులు,వానరాశి వెంకటేష్, శివ విజయ్ కుమార్



మండల పశు వైద్యాధి ,కారులు డా.ఉమాకాంత్, నేటిశుభోదయ:తలకొండపల్లి : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో గురువారం పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ వానరాసి రాములమ్మ కొడుకు వానరాసి వెంకటేష్, ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయకుమార్,వార్డు సభ్యులు చెన్నకేశవులు,ఎండి సుభాన్,దుబ్బ ఎల్లమ్మ,గణేష్,వి శేఖర్,రాచమల్లా కవిత భాస్కర్,ఏ ఆంజనేయులు,జి శ్రీరాములు,దుల్లా శ్రీశైలం,మస్కా లక్ష్మమ్మ వెంకటయ్య గారు ప్రారంభించారు.మండల పశు వైద్యాధికారులు డా.ఉమాకాంత్,పాల్గొని రైతులు టీకాలను తమ పాడి పశు వులకు వేయించుకోవాలని సూచించారు. గాలికుంట్టు వ్యాధి సోకడం వాళ్ల కాళ్ళకి,మూతుకి పుండ్లు వచ్చి తినడానికి కష్టంగా ఉండి,పాలు కూడా తగ్గుతాయి. పాడి రైతులు అందరు టీకాలు వేయించాలని ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారులు డా.ఉమాకాంత్, డా.విజయ్,జూనియర్ పశువైద్య అధికారి హరీష్ రెడ్డి,సిబ్బంది పర్వీన్ సుల్తానా,వార్డు సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

## హత్య కేసులో జీవిత ఖైదు, పది వేలు జరిమానా విధించిన న్యాయమూర్తి

- ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం, నేటి శుభోదయ ::: హత్య కేసులో ఒడిశా రాష్ట్రం, గంజాం జిల్లా, అమరావతి మండలం, బోరిపాధర్ గ్రామానికి చెందిన శిభా భిషోయ్ (29) కు జీవిత ఖైదు, 10 వేల రూపాయలు జరిమానా విధిస్తూ 6వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు సత్తుపల్లి, న్యాయమూర్తి యం శ్రీనివాస్ తీర్పు వెల్లడించారని మధిర ఇన్స్పెక్టర్ మధు తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2025 జూన్ 8న రాత్రి సమయంలో మధిర రూరల్ మండలం కొదమూరు రోడ్డు కన్స్ట్రక్షన్ పనిచేసే సుమంత్ కుమార్ పండే పై శిభా భిషోయ్ అనే వ్యక్తి పాత ఘర్షణపై కక్ష పెంచుకొని మంచం పై పడుకొని ఉన్న సుమంత్ కుమార్ పండే పై ఇనుపరాడుతో దాడి చేసి హత్యచేసి పారిపోయినట్లు సెక్యూరిటీ సూపర్వైజర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాపు పూర్తి చేసి అభియోగ పత్రాన్ని న్యాయం స్థానంలో సమర్పించగా, వాదోపవాదనలు విన్న న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన మధిర రూరల్ పోలీసు అధికారులకు, ఇన్వెస్టిగేషన్ అధికారులు ఇన్స్పెక్టర్ మధు,ఎస్సై లక్ష్మీ భార్గవి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజారావు, కోర్టు కానిస్టేబుల్ బి వీరబాబు కోర్టు లైజన్ ఎస్సై శ్రీకాంత్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## 15న తన బాధ్యతల స్వీకరణకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రం అందజేసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈనెల 15వ తేదీన హైదరాబాద్ లోని గాంధీభవన్ లో జరిగే తన బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి హాజరవాల్సిందిగా కోరుతూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గురువారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి క్యాంప్ కార్యాలయానికి మాజీ మంత్రి బస్వరాజు సారయ్యతో కలిసి విచ్చేసి ఆహ్వాన పత్రం అందజేశారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఎంపీ ఢిల్లీలో ఉండటంతో వీరు ఆయనతో ఫోన్ లో మాట్లాడి ఆహ్వానం పలికారు. ఖమ్మంలోని గట్టయ్య సెంటర్లో ఉన్న ఎంపీ క్యాంప్ కార్యాలయానికి విచ్చేసిన వీరికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సారయ్య, స్వర్ణలకు పూల మొక్క అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్థానిక నాయకులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సతీష్ కుటుంబానికి అండగా ఉంటం. న్యాయం జరిగే వరకు పోరాడుతం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని మార్చి-12 నేటి శుభోదయ:మంథని పట్టణానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పెరుగు సతీష్ మృతికి ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్, రామగుండం ఏసీపీ మడత రమేష్ కారణమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంథని పట్టణంలోని పోస్టుమార్టం గది వద్ద ఉన్న సతీష్ మృత దేహాన్ని సందర్శించి సతీష్ కుటుంబసభ్యులతో మాట్లాడి ఆత్మహత్యకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పెరుగు సతీష్ 25రోజుల క్రితం రామగుండం ఏసీపీ మడత రమేష్ పిలిచి ఇబ్బందులకు గురి చేయడం మూలంగా పురుగుల మందు సేవించి 25రోజులు ఆస్పత్రిలోచికిత్స పొందుతూ మృతి చెందాడని ఇది దురదృష్టకరమైన సంఘటన అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైతే అమ్మాయి ఇబ్బంది పెడుతుందని చెప్పిందో ఆ అమ్మాయి లేకుండానే ఏసీపీ ఏకపక్షంగా ఇబ్బంది పెట్టడం మూలంగానే తమ్ముడు మందు సేవించాడని సతీష్ అక్కయ్య చెబుతోందన్నారు. పోస్టుమార్టం వద్దకు మృతదేహాన్ని తీసుకువచ్చి ఉదయం తొమ్మిది అవుతున్నా ఇప్పటి వరకు ఎస్ఐ రాలేదని దరఖాస్తు తీసుకోవడంలేదని. మేం చెప్పినట్లే దరఖాస్తు రాసి ఇవ్వాలని రామగుండం పోలీసులు హుకూం జారీ చేస్తున్నట్లు ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రామగుండం పోలీసులను అనేక మార్లు హెచ్చరించామని, మీరు ఉద్యోగులు ఉద్యోగం చేసుకోవాలే తప్ప రాజకీయాలు చేయవద్దని చెప్పినం అని, పోలీస్స్టేషన్లకు కాంగ్రెస్ కార్యాలయాలని బోర్డులు పెట్టుతామని ఇప్పటికే హెచ్చరించామని, అయితే ప్రజలకు తెలియాలి ప్రజల్లో చైతన్యం రావాలని చూస్తున్నమని, ప్రజల్లో అవగాహన వచ్చేవరకు ఆగుతున్నామని అన్నారు. అమాయకుల చావులకు కారణమవుతున్న వారిని ఎవరిని వదలిపెట్టమని, రామగుండం ఏసీపీ, మంథని సీఐలు ఎక్కడ ఉన్నావారిపై చర్యలు తప్పవని, వారి పేర్లు పింక్ బుక్కులో రాసిపెట్టుకున్నమన్నారు. మంథని నియోజకవర్గంలో దుద్దిళ్ల శ్రీధర్, ఆయన తమ్ముడు ఆడిచ్చినట్లు ఆడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి జెండా మోసి మంత్రి పదవి రావడానికి తన రక్తాన్ని దారపోసి కుటుంబాన్ని పక్కకు పెట్టిన పని చేసిన కాంగ్రెస్ కార్యకర్త ఇలాంటి పరిస్థితుల్లో ఉంటే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బతికుంటే ఓటుగా వాడుకోవచ్చుని, చనిపోతే దేవుడికి అప్పజెప్తారని పెద్దలు చెప్తుంటారని, పెరుగు సతీష్ను దుద్దిళ్ల శ్రీధర్ది అదే ఆలోచన అని అర్థం అవుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా ఉండి కాంగ్రెస్ కార్యకర్త సమస్యను దగ్గరుడి పరిష్కరించాలే కానీ పోలీసుల జోక్యం ఎందుకు వాళ్లతో భయపెట్టించడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. అంటే కార్యకర్త ఏమైనా ఫర్వాలేదు ఓటు సంబంధం అయిపోయింది కాదా అని ఆలోచన చేస్తుందని ఆయన విమర్శించారు. దుద్దిళ్ల శ్రీధర్ కుటుంబం నీచమైన ఆలోచన, నైజం బయటపడాలన్నారు. ఓ బీసీ బిడ్డగా ఈ మట్టిలో పుట్టిన తాను ఈ సమాజాన్ని చూసి పెరిగానని, తాను పదవుల కోసం ఓట్ల కోసం పని చేయడం లేదన్నారు. మా సమాజాన్ని ఓట్ల కోసం దుద్దిళ్ల కుటుంబం ఎలా వాడుకుంటుందో అర్థం అయ్యేలా పోరాటం చేస్తానని అన్నారు. ఇటీవల సూరారంలో రామకృష్ణ అనే వ్యక్తి చనిపోతే అక్కడి డీఎస్పీ అవహేళనగా మాట్లాడిండని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.30ఏండ్ల అనుభవం ఉన్న ప్రజాప్రతినిధిగా మాట్లాడితే ఆ అధికారి సదరు వ్యక్తి చావుకు విలువ లేకుండా మాట్టాడిండని, ఇంత దారుణంగా పోలీస్ వ్యవస్థ ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలు మాత్రమే రాజకీయ కుట్రలో పోలీసుల అరాచకాల్లో చనిపోతాండ్లని, ఇక్కడ సతీష్ చావుకు దుద్దిళ్ల శ్రీధర్ ఆయన కుటుంబం పోలీసు యంత్రాంగమే కారణమన్నారు. తక్షణమే పోలీసులు బాధితుల దరఖాస్తును స్వీకరించి విచారణ చేపట్టాలని, అలాగే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ సైతం తక్షణమే స్పందించి పోలీసులు జోక్యంపై సమాధానం చెప్పాలన్నారు. సతీష్ మృతి చెందక ముందే హెచ్ఆర్సీలో కేసు పెట్టిండని కుటుంబ చెప్పున్నారని, ఇక్కడి పోలీసులు సైతం ఫిర్యాదు తీసుకోవాలన్నారు. అవసమైతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని, ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, సతీష్ కుటుంబానికి అండగా నిలిచి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



# మేము ఇలాగే నిర్మిస్తాం మీరేం చేస్తారో చేసుకోండి

మునిసిపల్ అధికారులకు సైతం సవాల్ విసిరుతున్న నిర్మాణం

మున్సిపల్ శాఖలో ఫిర్యాదు చేసిన స్థానికులు

పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేసిన స్థానికులు

అయినా ఆపకుండా మొదటి స్లాబ్ పూర్తి చేసిన నిర్మాణదారులు.

నేటి శుభోదయజగద్గిరిగుట్ట మార్చి 12, 2026.:చింతల్ సర్కిల్ పరిధిలోని జగద్గిరిగుట్ట అంజయ్య నగర్, రోడ్ నార్-7, షిరిడి హిల్స్ నందు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం పై స్థానికులు అభ్యంతరం తెలిపారు ఆ సమయంలో స్థానిక పెద్ద మనుషులు కొంతమంది కలుగజేసుకొని ఒక చిన్న పరిష్కార మార్గాన్ని చూపారు. అయితే నిర్మాణదారులు అ పరిష్కారాన్ని మీరే మేము ఇలాగే నిర్మిస్తాం మీరేం చేస్తారో చేసుకోండి అన్న రీతిలో నిర్మాణాన్ని పూర్తిస్థాయి స్లాబ్ వేశారు. ఎంతమంది చెప్పిన సదరు నిర్మాణదారులు వినకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు పోలీసులు వచ్చిన సమయంలో వారికి అన్యాయం జరిగినట్లు వారు నటించడం విశేషం. పోలీసులు అక్కడ జరిగిన విషయాన్ని సీసీ కెమెరా విజువల్స్ పరీక్షించి చర్యలు తీసుకుంటామని వెల్లడించినట్లు సమాచారం.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చింతల్ సర్కిల్ స్థానికులు ఫిర్యాదు చేశారు




అక్రమ నిర్మాణం, ఆక్రమణ మరియు రోడ్డు పై ఉల్లంఘనలకు సంబంధించి ఫిర్యాదు చేశారు. వాహనాలను పార్కింగ్ చేయడం కోసం ఎటువంటి అవకాశం లేకుండా చేయడం పై అభ్యంతరాలు తెలియజేస్తూ అంజయ్య నగర్, రోడ్ నార్-7, షిరిడి హిల్స్, జగద్గిరిగుట్ట యొక్క వీధి స్థానికులు అక్కడ జరుగుతున్న అనధికార ఇంటి నిర్మాణంపై ఫిర్యాదుగ ఈ లేఖను ఇచ్చారు , ఇది మున్సిపల్ భవన నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘిస్తోంది పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు.

**అందరూ బాగుండాలంటే ఈ అక్రమ నిర్మాణం ఆపాలి..!! అంటున్న స్థానికులు..!!**

ఇలా నిర్మించడం వల్ల ఆ రోడ్డు పూర్తిగా బ్లాక్ అవుతుందని భవిష్యత్తులో ఇబ్బంది కలుగుతుందని వారు పేర్కొన్నారు. అంబులెన్స్ ఫైర్ ఇంజన్ వంటి సేవల అవసరమైనప్పుడు ప్రమాదం ఎక్కువ స్థాయిలో ఉండడానికి అవకాశం ఉందని కాబట్టి ఈ నిర్మాణాన్ని ఆపదల చేయాలని వారు కోరారు. స్థానికంగా మౌలిక వసతులు డ్రైనేజీ విద్యుత్ వంటి వాటి కూడా పూర్తిస్థాయిలో ఇబ్బంది అవుతుందని అన్నారు. అందరి క్షేమం కోరి పెద్ద మనుషులు చెప్పిన విధంగా నిర్మాణం చేపట్టుకుంటే ఎటువంటి అభ్యంతరం లేదని స్థానికులు వారి అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు.

# బలమైన దేశానికి బలహీన ప్రధాని

- యుద్ధ ప్రభావంతో ధరల పెరుగుదల
- ముర్ము వైకరి సమర్ధనీయం కాదు
- సి.పి.ఐ జాతీయ నాయకులు డాక్టర్ కంకణాల నారాయణ
- కమ్యూనిస్టులను బలహీనపర్చడమే వారిధ్యేయం : కూనంనేని




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచంలోనే అత్యంత బలమైన ప్రజాస్వామ్య పునాధులున్న భారతదేశానికి మోడీ అత్యంత బలహీన ప్రధాని అని, యుద్ధాన్ని ఆపే కనీసం పని చేయడం లేదని సి.పి.ఐ జాతీయ కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ డాక్టర్ కంకణాల నారాయణ ఆరోపించారు. ట్రంపుకు సాగిలపడటం తప్పా మోడీ మరేపని చేయలేక పోతున్నారని ఇందిరాగాంధీకి ఉన్న ధైర్యంలో 5 శాతం కూడాలేదని ఆయన తెలిపారు, గురువారం స్థానిక గిరిప్రసాద్భవన్లో జరిగిన మీడీయా సమావేశంలోనారాయణ మాట్లాడుతూ భారతదేశంపై యుద్ధ ప్రభావం ప్రారంభమైందని గ్యాస్ ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోతున్నాయని ఎగుమతులు నిలిచిపోవడంతో వ్యయసాయ ఉత్పత్తుల ధరలు కూడా పడిపోనున్నాయని ఆయన తెలిపారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఆర్థిక వనరులున్నదేశాలపై దాడులు చేసి ఆక్రమించే ప్రయత్నంచేస్తున్నారని వెనుజులా తరువాత ఇరాన్పై యుద్ధం చేస్తున్నాడని, క్యూబా పై కూడా దాడికి ప్రయత్నచేస్తున్నాడని తెలిపారు. ట్రంప్ను చూసి మోడీ బయపడు తున్నాడని 140 కోట్లమంది దేశప్రజల ఆత్మగౌరవాన్ని ట్రంప్ కుమోడీ తాకట్టుపెట్టారన్నారు. ట్రంపుకు వ్యతిరేకంగా మోడీ నోరువిప్పాలని మూడో ప్రపంచ యుద్ధ పరిస్థితులు నెలకొంటున్నదశలో శాంతికి అలీనదేశంగా భారత్ గట్టి ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పతి ద్రౌపతిముర్ము వైకరి సమర్ధనీయం కాదని రాష్ట్రపతిగా ఆదివాసీ మహిళ ఉన్నందుకు గర్వపడుతున్నాముకాని ఆదివాసీలకు నష్టం చేసే చర్యలు ప్రభుత్వానికి అనుమితులివ్వడాన్నిమాత్రం సమర్ధించబోమని ఆయన తెలిపారు, అటవీ హక్కుల చట్టాన్ని మార్చి అటవీ భూములను కార్పోరేట్కు అప్పగించే భాగంగానే ముర్ముకు రాష్ట్రపతి పదవిచ్చి అమెచేతనే ఆదివాసులకు నష్టం కలిగించే చర్యలకు బీజేపీ ఆమోదం తీసుకుంటుందన్నారు.ఆపరేషన్ కగార్తో మావోయిస్టులను చంపి, అడవుల నుంచి ఆదివాసీలనుతరమి ఆభూములను కార్పోరేట్లకు కట్టబడెతున్నారని మావోయిస్టు నేతలను చంపిన ప్రతి సారి కార్పోరేట్లకు వేల ఎకరాలు స్వాధీనం చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. వ్యక్తులుగా సహరించి తాత్కాలికంగా ఆనందం పొందవచ్చునేమోకాని సిద్దాంతాన్ని నశింపచేయలేరని అది ఎవరి తరంకాదని నారాయణ తెలిపారు. మావోయిస్టురహిత భారతదేశం కాదని పేదరిక రైతు భారతదేశంగా తయారు చేయాలని ఆయన అమీక్షకు సవాళ్ విసిరారు. ఖమ్మం వెలుగుమట్ల ఘటనపై స్పందిస్తూ భూస్వామ్యభూములను కమ్యూనిస్టులు ఆక్రమించే క్రమంలోనే భూదాన ఉ ద్యమం వచ్చిందన్నారు. ఈ దేశంలో ముఖ్యంగా తెలంగాణాలో లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు. వెలుగుమట్లలో నివాసాలను కూల్చడం ఎందుకు తిరిగి అక్కడే పట్టాలివ్వడం ఎందుకని నారాయణ ప్రశ్నించారు. అక్కడ నివశించేదెవర్నా భారతీయులై కాబట్టి పేదలందరికీ పట్టాలు అందచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అర్థంపరద్దం లేని చర్యలు రియల్టర్లకోసమే జరిగాయని ఇది దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు.


**కమ్యూనిస్టులను బలహీనపర్చడమే వారిధ్యేయం**

కూనంనేని కమ్యూనిస్టులను బలహీన పర్చడమే వారిధ్యేయమని అందుకే కమ్యూనిస్టులపై అనవసర విమర్శలు చేస్తున్నారని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. మేము ఎలా పేనిచేయాలో మాకు తెలుసునని పేదల పక్షాన పనిచేయడమే మా కర్తవ్యమని విద్వేశంతో మాపై విమర్శలు చేయడం తగదన్నారు.రాష్ట్రంలో 8 వేల మంది పేదలతో గుడిసెలు వేయించామని వాటికి పట్టాలివ్వాలని 58 జి.ఓ ద్వారా రెగ్యులర్ చేయాలని పోరాడుతున్నామన్నారు. నివాసస్థలాల పంపిని ఇళ్ళ నిర్మాణం ప్రభుత్వ బాధ్యతఅని అది బిక్షకాదని కూనంనేని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే లక్షల ఎకరాల భూపంపి జరిగిందని నిత్యం ప్రజల కోసమే మాపోరాటమని కుహానా వాదుల సూచనలు మాకు అవసరం లేదన్నారు, మావోయిస్టుల త్యాగాలను సి.పి.ఐ గుర్తించిందని, ప్రజా పోరాటాలకు కలిసిరావాలని కోరామన్నారు. వ్యక్తిగత అవసరాల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే సి.పి.ఐ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల అవసరం ఈ సమాజానికి ఉందని రానున్న కాలంలో మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు. సి.పి.ఐ ప్రజా ప్రతినిధులకు ఈనెల 13,14 తేదీలలో రెండు రోజులపాటు పాల్వంచలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు కె.నారాయణ, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ హాజరు కానున్నారని కూనంనేని తెలిపారు.

# మత్తుకు బానిసలయితే భవిష్యత్తు అంధకారం




కొత్తగూడెం, నేటి శుభోదయ ::: ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా "మత్తుపదార్థాల వినియోగం-అనర్థాలు" అంశంపై స్థానికులకు,విద్యార్థినీ,విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు ఎస్పీ రోహిత్ రాజు. లక్ష్మీదేవిపల్లి పోలీసులు, ఈగల్ టీం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చాతకొండ రోడ్డులోని ఎస్ ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాలు నందు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా డ్రగ్స్ వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 700 మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులు,స్థానికులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ముందుగా కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఎస్పీకి స్వాగతం పలికారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలయితే ఎవరి భవిష్యత్తయినా అంధకారం అవుతుందని అన్నారు.ముఖ్యంగా విద్యార్థి దశ నుండే లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ లక్ష్యాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో గంజాయి వంటి మహమ్మారిని అరికట్టడంలో జిల్లా పోలీసు శాఖ విశేష కృషిని అందిస్తుందని తెలిపారు. గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు సుమారుగా 6500 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తుండగా దేశంలోనే అత్యధికంగా జిల్లా పోలీసులు సీజ్ చేయడం జరిగిందన్నారు. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన నేరస్తులపై పీడియాక్టులను నమోదు చేయడమే కాకుండా వారి ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని,ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని, తమ ప్రాంతానికి, తల్లీదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించిన వీడియోలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్ వినియోగం-అనార్థాల కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,ఫారెస్ట్ డివిజనల్ అధికారి కోటేశ్వరరావు,ఎక్సయిజ్ అడిషనల్ ఎస్పీ కరంచంద్,మండల విద్యాధికారి కృష్ణయ్య,ఈగల్ టీం ఇన్స్పెక్టర్ రామ్ ప్రసాద్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


## మంథని జేఎన్టీయూ కళాశాలలో నూతనంగా నిర్మించిన సివి రామన్ ఆడిటోరియం ప్రారంభం

ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



మంథని, మార్చి -12, నేటిశుభోదయ : మంథని జే ఎన్ టీ యూ కళాశాలలో నూతనంగా నిర్మించిన సివి రామన్ ఆడిటోరియం ను ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.అనంతరం కళాశాల ఆవరణలో యునివర్సిటీ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈసందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 16 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారిని తమ నియోజకవర్గంలో జెఎన్టియు యూనివర్సిటీ కావాలని అడుగగానే అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు. బుధవారం జెఎన్టీయు మంథని వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కొంతమంది ఆనాడు మారుమూల ప్రాంతంలో జేఎన్టీయూ కళాశాల ఏర్పాటు చేయడం సరికాదని విమర్శించారని కానీ మంథని జేఎన్టీయూ కళాశాలలో చదివిన విద్యార్థి యుపిఎస్సి ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచి మన ప్రాంతానికి గుర్తింపు తెచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణలోని అనేక మంది యువతకు జ్ఞానం, నైపుణ్యాలు మరియు మంచి భవిష్యత్తును అందిస్తున్న గొప్ప విద్యా కేంద్రంగా మన మంథని జేఎన్టీయూ కళాశాల గుర్తింపు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



టెక్నాలజీ వేగంగా మారుతున్న ఈ కాలంలో మీరు కొత్త ఆలోచనలు, సృజనాత్మకత మరియు కష్టపడి పనిచేసే తత్వం కలిగి ఉండాలి విద్యార్థులను సూచించారు. అతి త్వరలో మంథని నియోజకవర్గంలో మరో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కమాన్పూర్ ఏఎంసీ చైర్మన్ రాజు, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బందితోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కావూరి సాంబశివరావుకు అంతిమ వీడ్కోలు




హైదరాబాద్, నేటి శుభోదయ ::: మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావుకు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మనవడు ఎంపీ భరత్‌తో పాటు కావూరి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీలు నామ నాగేశ్వరరావు, మధు యాష్కీ గౌడ్ తదితర ప్రముఖులు పాల్గొని నివాళులు అర్పించారు. పలువురు రాజకీయ నాయకులు, అభిమానులు కూడా వచ్చి చివరి వీడ్కోలు పలికారు.

## సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు




సదాశివపెట మార్చి 12 నీటి శుభోదయ ప్రతినిధి :మండలంలోని కంబాలపల్లి గ్రామంలో మన ప్రియతమ నాయకుడు సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి గారి జన్మదిన వేడుకను కంబాలపల్లి నూతన పాలకవర్గ సమక్షంలో సర్పంచ్ ఇందూరి బారతమ్మ బాబు ఉప సర్పంచ్ కుమ్మరి పార్వతమ్మ ఆంజనేయులు మరియు గ్రామ పెద్దలు భీం సెన్ రెడ్డి మరియు వార్డు మెంబర్లు పసుల ప్రభు.అంజనేయులు.మునీర్.ప్రబాకర్ రెడ్డి.మాజి మెంబర్ క్రిష్ణ మరియు సదాశివపేట మండల సర్పంచులు మెంబర్లు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలు జరపడం జరిగింది

## విద్య సమాజానికి వెలుగు చూపుతుంది



చింతకాని, నేటి శుభోదయ ::: విద్య సమాజానికి వెలుగు చూపుతుందని, విద్యార్థుల భవిష్యత్తు నిర్దేశిస్తుందని ప్రధానోపాధ్యాయులు ఎన్. సుధాకర్ రావు పేర్కొన్నారు.నామవరం ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షా సామాగ్రిని పంపిణీ చేసారు. ఈ సందర్భముగా ప్రధానోపాధ్యాయులు సుధాకరరావు మాట్లాడుతూ విద్యారంగంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలను ప్రస్తుతించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనిత, హసీనా,ఉమామహేశ్వరావు, శ్రీనివాసరావు, సురేష్, నాగమణి, అనిత, ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు, ఆర్ వీరభద్రరావు, వి రాణి,పరిశ లక్ష్మిరాజ్యం తదితరులు పాల్గొన్నారు

## వివాహ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు



సదాశివపేట మార్చి 12 నేటి శుభోదయ ప్రతినిధి :పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో కంబాలపల్లి గ్రామానికి చెందిన హనుమంతు రెడ్డి కుమార్తె వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ..కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కంబాలపల్లి ఆంజనేయులు, చింత గోపాల్, కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమాలపై ప్రశ్నిస్తున్నందునే ఉప సర్పంచులపై కక్ష కట్టిన సర్పంచులు

ఉప సర్పంచులకు చెక్ పవర్ తీసివేస్తే తమకు ఎదురు ఉండదని సర్పంచులు భావిస్తున్నారు

పెంజర్ల ఉపసర్పంచ్ మామిడి శాంతన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 12 :గ్రామాలల్లో సర్పంచులు చేస్తున్న అక్రమాలను ప్రశ్నిస్తున్నందునే ఉపసర్పంచ్ లకు చెక్ పవర్ తీసివేయాలని సర్పంచులు ఆందోళన చేస్తున్నారని పెంజర్ల ఉపసర్పంచ్ మామిడి శాంతన్ రెడ్డి విమర్శించారు.గ్రామాలల్లో ఉప సర్పంచ్ లకు చెక్ పవర్ ఉండడంవల్ల అవినీతికి ఆస్కారం ఉండదని ఆయన స్పష్టం చేశారు.గ్రామాలల్లో సర్పంచుల ఏకచక్రాధిపత్యానికి గండిపడుతుందనే దురు బుద్ధి ఆలోచనతో ఉపసర్పంచులను విమర్శిస్తున్నారని ఆయన అన్నారు.ఉప సర్పంచులు గ్రామాల్లో జరిగే అభివృద్ధిలో పాలుపంచుకుంటూనే అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తున్నారని చెప్పారు. సర్పంచులు ఒక పార్టీ వారై ఉప సర్పంచ్లు మరో పార్టీకి చెందినవారైతే గ్రామస్తుల అందరి ఆమోదంతో అవినీతి రహిత అభివృద్ధి చేయవచ్చని అన్నారు. ఉపసర్పంచులకు చెక్ పవర్ తీసివేయాలని డిమాండ్ లో కుట్ర దాగి ఉన్నదని ఆయన విమర్శించారు.ఇప్పటికైనా సర్పంచులు అలాంటి ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు.సర్పంచులు వార్డు మెంబర్లతో ఎన్నుకోబడిన ఉపసర్పంచులు,సర్పంచ్ తో కలిస్తేనే గ్రామంలో అవినీతి రహిత పాలన అందించవచ్చని ఆయన చెప్పారు.


# పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అర్హులైన పేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు

వర్షాకాలం నాటికి మల్లాయిగూడెం బిటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి

కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: పేదలు ఆత్మ గౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా పాలేరు గ్రామంలో మంత్రి వర్యులు పర్యటించి 5 కోట్లతో పాలేరు సరస్సు వద్ద చేపట్టనున్న పర్యాటక సౌకర్యాల అభివృద్ధి పనులకు, మల్లాయి గూడెం గ్రామంలో మల్లాయిగూడెం నుండి ఆంజనేయస్వామి దేవాలయం వరకు కోటి 35 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గట్టుసింగారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ నియంత్రికల మరమ్మతుల కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరు లేక్ ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ప్రజలు, పర్యాటకులు ఆహ్లాదంగా గడిపే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. లేక్ దగ్గర చేపట్టే పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్లాన్ పరిశీలించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోయే వర్షాకాలం నాటికి మల్లాయి గూడెం గ్రామంలో కోటి 35 లక్షలతో చేపట్టిన బిటి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామాలకు గత నెలన్నర రోజులలో నిధులు విడుదలయ్యాయని, మార్చి 31 లోపు మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలని అన్నారు. మల్లాయిగూడెం గ్రామ పరిధిలో దాదాపు 13 కోట్ల రూపాయలతో ఇప్పటి వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పేదలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆడ బిడ్డలు ఎంత దూరం ప్రయాణం చేసిన ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని తెలిపారు. గట్టుసింగారం గ్రామంలో పట్టాలు లేకుండా నిరుపేదలు ఎవరైనా ఉంటే క్షేత్ర స్థాయిలో విచారణ చేసి పట్టాలు అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా బోరు మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు.



పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మల్లాయిగూడెం నుంచి ఆంజనేయస్వామి టెంపుల్ వరకు కోటి 35 లక్షల రూపాయలతో చేపట్టిన బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు నేడు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, రాబోయే వానాకాలం కంటే ముందే ఈ పనులు పూర్తిచేసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, పాలక వర్గానికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే ఐదు సంవత్సరాలు బాగా పనిచేసి ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.అనంతరం గట్టు సింగారం వద్ద ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రవి కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ ప్రజా పాలన చేరాలి

.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

- మంత్రి దామోదర్ రాజనర్సింహ తో కలిసి పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి మార్చ్ 12 నేటి శుభోదయ ప్రతినిధి :... ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక పై సంగారెడ్డి జిల్లా ప్రజా ప్రతినిధుల అవగాహన సదస్సు లో మంత్రి దామోదర్ రాజనర్సింహ తో కలిసి పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సంగారెడ్డి జిల్లాలోని మున్సిపల్ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, గ్రామ పంచాయతీల సర్పంచులు మరియు మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లకు ఒక రోజు అవగాహన సదస్సు గురువారం జరిగింది. కంది మండల కేంద్రం లోని ఎల్ఎన్ కన్వెన్షన్ లో జరిగిన ఈ అవగాహన సదస్సు కు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా 06.03.2026 నుండి 12.06.2026 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ప్రజాప్రతినిధులకు ఈ కార్యక్రమం లక్ష్యాలు, అమలు విధానం మరియు ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలపై. ప్రజా ప్రతినిదులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలని, కాంగ్రెస్ ప్రజా పాలన గడప గడపకు చేరాల ని అందుకు ప్రజా ప్రతినిధులందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ ప్రభుత్వ పథకం మహిళల పేరు మీదే మంజూరు అవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత కు పెద్ద పీట వేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్, సంగారెడ్డి జిల్లా లోని సర్పంచ్ లు, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.



నర్సింగ్ కళాశాల విద్యార్థుల కోసం బస్ వితరణ సంగారెడ్డి పట్టణం లోని మెడికల్ కళాశాల అనుబంధంగా ఉన్న నర్సింగ్ కళాశాల విద్యార్థుల కోసం తోషిబా సంస్థ తన సీఎస్ఆర్ నిధులతో బస్సు ను బహూకరించింది. మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి గురువారం కలక్టరేట్ ప్రాంగణం లో లాంఛనంగా బస్సు ను ప్రారంభించారు. ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు పనిముట్లు, ట్రాక్టర్ లను పంపిణీ చేశారు.

## టెన్త్ ఎగ్జామ్స్ లో ప్రతి విద్యార్థి 10/10 ర్యాంక్ సాధించాలి : ప్రిన్సిపల్ సుధాకర్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 12:)మహేశ్వరం మహేశ్వరం మండలం వెండి తండా గ్రామ పరిధిలో ఉన్నటువంటి ఎం జె పి రాజేంద్రనగర్, తలకొండపల్లి బాయ్స్ గురుకుల పాఠశాలలో టెన్త్ క్లాస్ విద్యార్థుల, తల్లిదండ్రుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో స్కూల్ ప్రిన్సిపల్ సుధాకర్ మాట్లాడుతూ, ఈనెల 14 నుంచి టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ లో టెన్త్ విద్యార్థులు స్కూలుకు మంచి ర్యాంకుతో మంచి గిఫ్ట్ ఇవ్వాలని, అలాగే మీరు గొప్ప గొప్ప స్థానాల్లో ఉండాలని ప్రతి విద్యార్థి ఫస్ట్ క్లాస్ లో పాస్ అయి మీ తల్లిదండ్రులు ఆశయాలను అలాగే స్కూల్ ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చాలని, టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ పై అవగాహన తెలిపారు, అలాగే విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ,



మా పిల్లలు చిన్నప్పటినుండి ఇలాంటి స్కూల్ లో చదవడం మా అదృష్టమని మా పిల్లలకు ఇంత మంచి ప్రిన్సిపాల్, స్కూల్ యజమాన్యం దొరకడం మా పిల్లలకు గొప్ప వరమని ఇలాంటి టీచర్స్ ఉంటే మా పిల్లలు మంచిర్యాంకులు తీసుకొస్తారని మాకు స్కూల్ పై నమ్మకం ఉన్నదని మా పిల్లల్ని ఇలాంటి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దునందుకు స్కూల్ యజమానానికి ప్రత్యేక ధన్యవాదాలు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు, అలాగే విద్యార్థులు తల్లిదండ్రుల పాదాభివందనం తీసుకొని ఆశీర్వాదం పొందారు, ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు,

## సంగారెడ్డి జిల్లా కోహిర్ సబ్ స్టేషన్ను సందర్శించి రికార్డులను పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు

ఎమ్మెల్యేలు మాణిక్ రావు, చింత ప్రభాకర్.

హరీష్ రావు ప్రెస్ మీట్ కామెంట్స్



సంగారెడ్డి మార్చ్ 12 నేటి శుభోదయ ప్రతినిధి లి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు 24గంటల పాటు విద్యుత్ ఇస్తున్నట్లు అసెంబ్లీ లో పేర్కొన్నారు, రైతులకు కేవలం 12గంటల విద్యుత్ సరఫరా జరుగుతోందని స్పష్టం చేశారు.ఆ విద్యుత్ సరఫరా లో సైతం పలుమార్లు ట్రిప్ అవుతోందని, లైన్ బ్రేకింగ్, ఎల్ సి ల పేరిట అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా లేక రైతుల పంటలు ఎండిపోతున్నాయని, విద్యుత్ సబ్ స్టేషన్ లాగ్ బుక్ లో సాయంత్రం 4గంటలకు త్రి ఫేస్ కరెంటు తీసేస్తే తెల్లారి 3గంటలకు ఇస్తున్నారని అయినా అధికారులు, ప్రభుత్వం 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు పేర్కొనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.లి కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ల మొత్తాన్ని తమ హయాంలో ఉన్న 4,900రూపాయలు ఉన్న డీడీ మొత్తాన్ని 9700రూపాయలకు పెంచారని, ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం అని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం లో వేలాది కొత్త విద్యుత్ కనెక్షన్ లు పెండింగ్ లో ఉన్నాయని స్టోర్ లలో మెటీరియల్ లేదని, కాలిన ట్రాన్స్ఫార్మర్ ల విషయం లో రైతులపై భారం మోపుతున్నారని, లోడ్ ఎక్కువ ఉన్న చోట్ల అదనపు డి టి ఆర్ లు లేవని తెలిపారు. బ్యాంకు లను, ఆర్థిక సంస్థలను మోసం చేయడానికి కొత్త డిస్కమ్ ను ఏర్పాటు చేస్తున్నారాని, ఉన్న రెండు డిస్కమ్ లను 55వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి,నష్టాలపాలు చేసి కొత్త డిస్కమ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. సమ్మె చేస్తున్న 19647 మంది ఆర్టిజాన్ లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ ల సమ్మెకు మద్దత్తు పలుకుతున్నామని, మృతి చెందిన ఆర్టిజన్ ల పిల్లల విద్యార్హతలకు తగ్గట్టు గా ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.

## పరిసరాల పరిశుభ్రత-మానవాళి ఆరోగ్యానికి ముఖ్యం.

యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 12:యాచారం మండల పరిధిలో యాచారం ఎస్ హెచ్ ఓ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్ స్టేషన్ ఆవరణలో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించామని సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు. పోలీస్ స్టేషన్ లోపల బయట పేరుకుపోయిన చెత్తను తీసివేసి,పిచ్చి మొక్కలను తొలగించారు.పోలీస్ సిబ్బంది అందరూ కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణను శుభ్రం చేశారు.మన ఇంటిని నీటుగా ఉండాలని మంచి ఉద్దేశంతో ఈ పని చేశారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత ప్రజల కోసం పని చేసే పోలీస్ స్టేషన్ నీట్ గా ఉండాలనేటువంటి భావనతో పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ కలిసి,యాచారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్నటువంటి చెత్తను శుభ్రం శుభ్రం చేశారు. అదేవిధంగా యాచారం మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామ పంచాయతీల్లో ఇదేవిధంగా మన ఊరి కోసం మన ఇంటి కోసం ఎంతగానో శుభ్రతను పాటించాలని పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై మధు,ఎస్ఐ సత్యనారాయణ, ఎస్సై ప్రియాంక, కానిస్టేబుల్స్ పోలీస్ స్టేషన్ మిగతా సిబ్బంది అందరూ పాల్గొన్నారు.



## జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధికి నిధులు మంజూరి చేయండి

మైనారిటీ సంక్షేమం, ప్రజా సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ కు వినతి పత్రం అందజేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 12 :రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలంలోని ప్రఖ్యాత జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధికి మరిన్ని నిధులు అదనంగా మంజూరు చేయాలని మైనారిటీ సంక్షేమం, ప్రజా సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ కోరారు. గురువారం రాజధాని లో మంత్రి అజారుద్దీన్ ని తన కార్యాలయంలో ప్రత్యేకంగా కలుసుకుని జహంగీర్ దర్గా అభివృద్ధి గురించి మాట్లాడారు. దాదాపు 12 కోట్ల హెచ్.ఎం.డి.ఏ నిధులతో దర్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ మరో 8 కోట్ల రూపాయలు నిధులు అదనంగా మంజూరు చేయగలరని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా దర్గా అభివృద్ధికి తమ వంతు సహకారం పెద్ద ఎత్తున అందించాలని ఎమ్మెల్యే మంత్రికి విన్నవించారు. దీనిపై స్పందించిన మంత్రి అజారుద్దీన్ ఇటీవల దర్గాను సందర్శించడం జరిగిందని దర్గా అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చర్యలు చేపట్టి అభివృద్ధి చేసేందుకు ముందుకు వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

## మీడియా ప్రతినిధులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




మంథని/ భూపాలపల్లి, మార్చి -12 నేటి శుభోదయ: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కన్వెన్షన్ హాల్‌లో గురువారం లిఫ్ట్ వైర్ తెగి జరిగిన ప్రమాదంలో గాయపడిన మీడియా ప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు.ప్రమాద ఘటన గురించి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న మీడియా ప్రతినిధులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని, ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి అవసరమైన అన్ని విధాల వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలోని పెద్ద పెద్ద భవనాలలో భద్రతా ప్రమాణాలను పరిశీలించేందుకు ఫైర్, పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సమగ్ర తనిఖీలు చేపడతామని తెలిపారు. భవనాల నాణ్యత, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అనుమతులు లేకుండా నిర్మించిన కట్టడాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పెద్ద భవనాలకు నిబంధనల మేరకు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం ఉండాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్ ఎం ఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

శుక్రవారం - 13 - మార్చి- 2026

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లకు శిక్షణ



శిక్షణ తరగతులకు హాజరైన చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,కౌన్సిలర్లు తదితరులు


షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 12 :ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా సర్పంచులు, మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లకు, వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీ పలకవర్గానికి ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు.కొత్తూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ తదితర కౌన్సిలర్లు ఈ శిక్షణ తరగతులకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ చంద్రకళ రాజేందర్ గౌడ్, మాధవి గోపాల్ గౌడ్, హేమ దేవేందర్ ముదిరాజ్, సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్, బ్యాగరీ ప్రసన్న లత యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆమన్గల్ లో ఆచారి అంబులెన్స్

-భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నూతన అంబులెన్స్ వాహనాన్ని ఘనంగా ప్రారంభించిన ఆచారి



నేటిశుభోదయ: తలకొండపల్లి :ఆమన్గల్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నూతన అంబులెన్స్ వాహనాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి నూతన అంబులెన్స్ వాహనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కొత్త అంబులెన్స్ ద్వారా ఆమనగల్ పరిసర ప్రాంతాల ప్రజలకు త్వరితగతిన వైద్య సహాయం అందించగలమని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ అంబులెన్స్ సేవలు ప్రజలకు ఉపయోగపడాలని, సమాజ సేవలో భాగంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నాయకులు తెలిపారు.




# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అభివృద్ధి పథకాలు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.

తాజాగా మరో 5.30కోట్ల నిధులు మంచాల మండలానికి మంజూరు



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 12:తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల్లో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని మంచాల మండల అభివృద్ధికై ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధిక నిధులు తీసుకొచ్చి పనులు చేయిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు గురువారం రోజున మంచాల మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.తాజాగా మండలంలోని ఆరుట్ల గ్రామానికి 90 లక్షలు లోయపల్లి గ్రామానికి 50 లక్షలు నోముల 50 లక్షలు తిప్పాయిగూడ 25 లక్షలు ఎల్లమ్మతండా 25 లక్షలు రంగాపూర్ 25 లక్షలు లింగంపల్లి 75 లక్షలు బండలేమూరు 25 లక్షలు జాపాల 50 లక్షలు కాగజ్ ఘాట్ 25 లక్షలు ఆగాపల్లి 25 లక్షలు దాద్ పల్లి 25 లక్షలు చెన్నారెడ్డి గూడ 20 లక్షలు చిత్తాపూర్ 20లక్షలు మొత్తం 5.30 లక్షలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో హెచ్ఎండిఏ నిధుల నుండి మంజూరైనట్లు తెలిపారు త్వరలో మంచాల మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడానికి మరిన్నినిధులు రాబోతున్నాయని అన్నారు మంచాల మండల అభివృద్ధికి కంకణబద్ధులై అధిక నిధులు కేటాయించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

# ఖేడ్ డివిజన్ అధ్యక్షుడిగా రవీందర్ కు నియామక పత్రం అందజేత



నారాయణఖేడ్ మార్చి 12 నేటి శుభోదయ ప్రతినిధి:హైదరాబాద్‌లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపెల్లి హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన మరియు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొని బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అనంతరం మానూర్ మండల కేంద్రానికి చెందిన రవీందర్‌ను నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడిగా నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపెల్లి హుస్సేన్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ మాట్లాడుతూ సంస్థ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ చైర్మన్ వై పండరి, జిల్లా అధ్యక్షుడు బైండ్ల కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ముకుంద జువెలర్స్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఖేడ్

చైర్మన్ నాగేష్ షేట్కార్



నారాయణఖేడ్ మార్చి 12 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బైపాస్ బసవేశ్వర్ చౌక్ కరస్ గుత్తి రోడ్డులో ఆప్తులు జ్ఞానేశ్వర్ రావు పాటిల్ గారి నూతన ముకుంద జువెలర్స్ 1 గ్రామ్ గోల్డ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్, వైస్ చైర్మన్ శంకర్ ,నాగల్ గిద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్,చంద్రశేఖర్ న్యావది,మాజీ సర్పంచ్ విట్టల్ రావు పటేల్ , తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ పైలెట్ ప్రాజెక్టుగా సంగారెడ్డి జిల్లా

సంగారెడ్డి జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపకల్పన, అమలు పై రాష్ట్ర, జిల్లా స్థాయి వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమన్వయ సన్నాహక సమావేశం



సంగారెడ్డి జిల్లా మార్చ్ 12 నేటి శుభోదయ ప్రతినిధి :రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ వ్యవస్థను అమలు చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా సంగారెడ్డి జిల్లాలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు.గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపకల్పన, అమలు పై రాష్ట్ర, జిల్లా స్థాయి వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంగారెడ్డి జిల్లాను డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు పైలెట్ జిల్లాగా ఎంపిక చేసిన నేపథ్యంలో, ప్రాజెక్టు అమలు విధానం, ముందస్తు ఏర్పాట్లు, అవసరమైన సాంకేతిక సదుపాయాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్. చొంగ్తు, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో ఉదయ్ కుమార్, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ పైలెట్ ప్రాజెక్టు అమలులో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని మొత్తం 64 ప్రభుత్వ వైద్యశాలల్లో (జీజీహెచ్1, ఏరియా ఆసుపత్రులు4, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు5, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు4, ప్రైమరీ హెల్త్ సెంటర్లు31, బస్తీ దవాఖానాలు19) సేవలు పొందేందుకు వచ్చే ప్రతి రోగికి సంబంధించిన పూర్తి ఆరోగ్య వివరాలతో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ను రూపొందించి డిజిటల్ హెల్త్ కార్డు జారీ చేయడానికి కసరత్తును ప్రారంభించాలని మంత్రి ఆరోగ్యశాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.రోగి ఆసుపత్రికి వచ్చిన మొదటి దశ నుంచి చికిత్స పూర్తయ్యే వరకు ఓపీ, మెడికల్ ఆఫీసర్, ల్యాబ్, ఫార్మసీ వంటి అన్ని విభాగాల్లో రోగి వైద్య చరిత్రను డిజిటల్ రూపంలో నమోదు చేసే విధంగా అవసరమైన ఐటీ సదుపాయాలు, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని మంత్రి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు సూచించారు.డిజిటల్ హెల్త్ కార్డు ద్వారా రోగి పూర్తి వైద్య చరిత్ర డిజిటల్ రూపంలో అందుబాటులో ఉండటం వల్ల వైద్యులు తక్షణమే సరైన చికిత్స అందించడానికి సౌలభ్యం కలుగుతుందని మంత్రి తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న ఎన్‌సీడీ, కమ్యూనికేబుల్ డిసీజెస్, ఎంసిహెచ్, చైల్డ్ హెల్త్ సేవలు, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించి అవసరమైతే రిఫరల్ సిస్టమ్ ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు.సంగారెడ్డి జిల్లాలో అమలు చేయనున్న ఈ పైలెట్ ప్రాజెక్టును అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ హెల్త్ కార్డు అమలు కోసం సంగారెడ్డి జిల్లాలో చేపట్టే ఈ పైలెట్ ప్రాజెక్టు ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ పైలెట్ ప్రాజెక్టు రూపకల్పనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డి.ఆర్.డి.ఓ., ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తదితరులు పాల్గొన్నారు.



# “మోడల్ కాలనీ“ గా వెలుగుమట్లను తీర్చిదిద్దుతాం

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

- ఉగాది లోపు విద్యుత్ సరఫరా పనులు పూర్తి
- పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా చర్యలు
- వెలుగుమట్ల భూదాన్ భూములలో 38 ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా వెలుగుమట్లను తీర్చి దిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం వెలుగుమట్ల భూదాన్ భూములలో 38 ఇండ్ల నిర్మాణ పనులకు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పేదరికం ఆసరా చేసుకొని ధనార్జన కోసం దళారులను అడ్డుపెట్టి ఇతర జిల్లా, రాష్ట్రాల వారిని రెచ్చగొట్టి ఫేక్ డాక్యుమెంట్ లతో భూమి పేదలకు మోసపూరితంగా అప్పగించారని తెలిపారు. 1953 లో ఆసామి 31 ఎకరాల 7 గుంటల భూమి దానం చేశారని తెలిపారు. గత 8 సంవత్సరాల కాలంలో అనేక సమస్యలు పేదలు ఎదుర్కొన్నారని, త్రాగునీటి, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పన లేకుండా బాధలు పడ్డారని తెలిపారు. కరెంట్, మంచి నీరు ప్రతి అంశానికి డబ్బులు డిమాండ్ చేస్తూ మాఫియా నడిపించారని మంత్రి తెలిపారు. పేదలను దిన దిన గండం నుంచి కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని అన్నారు. భూదాన్ భూములు ఆక్రమించుకోవాలని సిసిఎల్ఏ ఇచ్చిన ఆదేశాల ప్రకారం కూల్చివేతలు జరిగాయని అన్నారు. మోడల్ కాలనీగా వెలుగు మట్లను తీర్చి దిద్దుతామని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన తల్లి సోనియాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 నాటికి కాలనీ పూర్తి చేస్తామని తెలిపారు. పేదలకు పంచిన తర్వాత మిగిలిన భూమిలో స్కూల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలకు సున్నా వడ్డీతో రుణాలు అందిస్తామని తెలిపారు. పేదలకు ఇంటి నిర్మాణంలో హౌసింగ్ శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. వెలుగుమట్ల లేఔట్ లో కరెంటు పోల్స్, విద్యుత్ సరఫరా పనులు యుద్ధ ప్రాతిపదికన ఉగాది లోపు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి పైప్ లైన్ పనులు చేపట్టాలన్నారు. దళారులకు ఎవరు ఎంత డబ్బులు ఇచ్చారు వివరాలు పోలీసు అధికారులకు అందించాలని అన్నారు. ప్రజలను మోసం చేసిన ఎవరిని విడిచి పెట్టే సమస్య లేదని కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, హౌజింగ్ పిడి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి కలెక్టరేట్‌లో ఎమ్మెల్యేల సమావేశం

# నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్ దృష్టికి పలు అంశాలు



సంగారెడ్డి మార్చ్ 12 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య దృష్టికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తీసుకెళ్లారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ప్రస్తావించిన ముఖ్య అంశాలు ఇవీఆరుట్ల, రాజంపేట్, సదాశివపేట, పెద్దాపూర్ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ల పనులు త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఆరుట్ల సబ్‌స్టేషన్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, సదాశివపేట మరియు రాజంపేట సబ్‌స్టేషన్లు ప్రారంభ దశలో ఉన్నాయని, పెద్దాపూర్ సబ్‌స్టేషన్ నెల రోజుల్లో పూర్తికానుందని తెలిపారు. మిగిలిన పెండింగ్ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తుగా బోర్‌వెల్స్ ఏర్పాటు చేయాలని, పైప్‌లైన్ లీకేజీలను వెంటనే సరిచేయాలని, నిరుపయోగంలో ఉన్న బోర్‌వెల్స్‌లో మోటార్లు అమర్చి మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కంది మండలం చిమ్నాపూర్ గ్రామంలో పాఠశాల భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని, భవన నిర్మాణానికి దాతలు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్‌కు వివరించారు. సంగారెడ్డి, సదాశివపేట మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. సంగారెడ్డి బైపాస్‌లో నిర్మాణంలో ఉన్న 80 అడుగుల రోడ్డు పనులు నాణ్యత లేకుండా నిదానంగా సాగుతున్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని కోరారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో రూ.44 కోట్లు, సదాశివపేట మున్సిపాలిటీలో రూ.8.50 కోట్లతో అమృత్ స్కీమ్ కింద మంజూరైన పనులు టెండర్ అయినప్పటికీ ఇంకా పూర్తి కాలేదని, వాటిని త్వరగా పూర్తి చేయాలని కోరారు. ల్యాండ్ పూలింగ్ కింద ఇంద్రకరణ్, కంది, ఆరుట్ల, ఫసల్వాది గ్రామాల రైతుల నుంచి తీసుకున్న భూములను ఇప్పటివరకు అభివృద్ధి చేయలేదని, రైతులకు ఇవ్వాల్సిన 600 గజాల ప్లాట్లు కూడా ఇవ్వలేదని తెలిపారు. బేగంపేట్ గ్రామంలో వాటర్ ట్యాంక్ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, స్థానిక సర్పంచ్ మరియు ఎంపీడీఓకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంగారెడ్డిలో నిర్మాణంలో ఉన్న మినీ హజ్ హౌస్ పనులు పూర్తి కావడానికి ఇంకా రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు. మాజీ సర్పంచ్‌లకు సంబంధించిన 15వ ఫైనాన్స్ కమిషన్ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. హనుమాన్ నగర్‌లో ముస్లిం, క్రిస్టియన్ సమాధుల కోసం కేటాయించిన స్థలంలో సరైన వసతులు లేవని, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.అదేవిధంగా సదాశివపేటలో రూ.1 కోటి వ్యయంతో ఎంపీపీ భవనం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, మరో రూ.1 కోటి మంజూరు చేస్తే పనులు పూర్తి చేయవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలకు మంజూరై రద్దు అయిన ధోబీ ఘాట్స్‌ను తిరిగి మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఎమ్మెల్యే గారు ప్రస్తావించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మాజీ జణజ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల ‘చెక్ పవర్‘ రద్దుపే

ప్రజాస్వామ్య విరుద్ధం: ఏకపక్ష నిర్ణయాలపై ఆందోళన

సర్పంచుల ఆగడాలకు అడ్డుకట్ట వేసే ఆయుధాన్ని లాగేసుకుంటారా

ఎస్ బి పల్లి ఉపసర్పంచ్ సున్నాల గణేష్

గ్రామాభివృద్ధికి మూలస్తంభం ‘జాయింట్ చెక్ పవర్‘..

రద్దు నిర్ణయం వెనుక మతలబు ఏంటి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 12:గ్రామ పంచాయతీల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న జాయింట్ చెక్ పవర్ వ్యవస్థను రద్దు చేయాలనే ఆలోచన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజాస్వామ్యంలో ప్రజల ద్వారా ఎన్నికైన వార్డు సభ్యులు ఎన్నుకున్న ఉప సర్పంచుల అధికారాలకు కత్తెర వేయడం అంటే, క్షేత్రస్థాయిలో పారదర్శకతను తుంగలో తొక్కడమేనని మేధావులు, స్థానిక సంస్థల ప్రతినిధులు ఉప సర్పంచ్ లు మండిపడుతున్నారు.గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ఇద్దరి పాత్ర కీలకం. ఇప్పటివరకు ఉన్న జాయింట్ చెక్ పవర్ వల్ల నిధుల వినియోగంలో ఒకరిపై ఒకరికి పర్యవేక్షణ ఉండేది. దీనివల్ల అవినీతికి అడ్డుకట్ట పడటమే కాకుండా, నిధులు దుర్వినియోగం కాకుండా ఉండేవి. ఇప్పుడు ఉప సర్పంచ్ సంతకం అవసరం లేదని నిర్ణయిస్తే, అది సర్పంచుల ఏకాధిపత్యానికి దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.పర్యవేక్షణ లేకపోతే ప్రజాధనం పక్కదారి పట్టే అవకాశం ఉంది. గ్రామ సభల ఆమోదం లేకుండానే పనులు జరిగే ప్రమాదం ఉంది. ప్రజల ద్వారా ఎన్నికైన ప్రతినిధిని ఉత్సవ విగ్రహంగా మార్చడం రాజ్యాంగ విరుద్ధం.గ్రామాలు ఇంతకాలం అభివృద్ధి చెందాయంటే దానికి కారణం అధికారాల విభజన మరియు పారదర్శకత. ఒకరి చేతికే పూర్తి అధికారం ఇస్తే అది వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది. కావున, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, ఉప సర్పంచుల హక్కులను కాపాడాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం



సంగారెడ్డి మార్చ్ 12 నేటి శుభోదయ ప్రతినిధి సంగారెడ్డి పట్టణం లోని గురువారం నాడు ఉదయం 10.00 గంటలకు సంగారెడ్డి పట్టణ శివారులో గల మహబూబ్ సాగర్ చెరువు లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు అందాజ 30 నుండి 35 సంవత్సరాలు కలిగి ఉండి చనిపోయి ఉండగా, స్థానికులు గమనించి పోలీస్ వారికి సమాచారం అందడంతో, సంగారెడ్డి పట్టణ పోలీసు వారు చెరువు దగ్గరికి వెళ్లి, అట్టి గుర్తుతెలియని వ్యక్తిని చెరువు లో నుండి స్థానికుల సహాయంతో బయటకు తీసి చూడగా, చూచుటకు హిందువు వలె కనిపిస్తున్నాడు, ఒంటిపై కేవలం చాక్లెట్ కలర్ రంగు గల డ్రాయర్ ఉన్నది. చెరువు ఒడ్డున మెట్లపై బట్టలు ఆరేసి ఉన్నాయి, చెప్పులు నీలిరంగులో కలవు. అట్టి గుర్తుతెలియని మగ వ్యక్తి శవం గురించి తెలుసుకోగా చెత్త పేపర్లు మరియు వాటర్ బాటిల్స్ ఏరుకొని జీవించేవాడని తెలిసింది.కావున అట్టి గుర్తుతెలియని వ్యక్తి చెరువు దగ్గరికి స్నానం చేయుటకు లేదా కాల కృత్యాలకు వెళ్లి కాలుజారి ప్రమాదవశాత్తు చెరు నీటిలో పడి చనిపోయి ఉండవచ్చునని పట్టణ ఇన్స్పెక్టర్ పి రాము నాయుడు తెలిపారు

# సమాజ ప్రగతికి పునాది విద్య

ప్రధానోపాధ్యాయులు టి. సుబ్బారావు



ముదిగొండ, నేటి శుభోదయ ::: విద్య సమాజ ప్రగతికి పునాది అని,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు విద్య కీలకం అని ప్రధానోపాధ్యాయులు టి సుబ్బారావు పేర్కొన్నారు. పెద్దమండవ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. సమావేశంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షల సామాగ్రి ని విద్యార్థులకు పంపిణీ చేసారు.విద్యారంగంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ప్రస్తుతించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జివెంకటేశ్వర్లు, కె రవి, వెంకటనారాయణ, అహ్మద్అలీ, అబ్బాస్, రమ, మనోహరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని కలిసిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను నూతనంగా నియమితులైన రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. గురువారం తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఆమె కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువతో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సత్కరించారు. రాష్ట్రశీలో మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్, సాదు రమేష్ రెడ్డి, తుపాకుల ఎలగొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ నిధులు విడుదల! మోడీకి థాంక్స్,

**-వెల్జాల్ గ్రామ భారతీయ జనతా పార్టీ మాజీ గ్రామ అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్**



నేటిశుభోదయ: తలకొండపల్లి :ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేసిన వెల్జాల్ గ్రామ భారతీయ జనతా పార్టీ మాజీ గ్రామ అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్, సందర్భంగా మాట్లాడుతూ పీఎం కిసాన్ నిధులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు 22వ విడత నిధులను రైతుల అకౌంట్లో ₹2000 వ డ ను న్నా ం యి. కా నీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కారు మాత్రం రైతులకు మూడు దఫాలుగా రైతుబంధు ఇవ్వకుండా రైతులకు మొండి చేయి చూపిస్తున్నారు అందుకుగాను నేడు అనగా తేదీ 13/03/2026 శుక్రవారం నాడు ఉదయం:10 గంటలకు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం మరియు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ దిష్టిబొమ్మ దహనంలి నిరసన చెయ్యాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.




## పెద్దపులి నాగారం గ్రామంలో పదవ తరగతి విద్యార్థి విద్యార్థినీలు వీడ్కోలు

**ఎక్కడో పుట్టాం ఎక్కడో పెరిగాం ఇక్కడే కలిసి చదువుకున్నాము**

**స్కూల్ వీడి వెళ్ళిపోతున్న సందర్భంలో కన్నీళ్లు పెట్టుకున్న విద్యార్థినిలు**




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాల హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు (2025-2026) మ్యాజిక్ సంబంధించిన స్టూడెంట్స్ స్కూల్లో ఘనంగా వీడ్కోలు పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది పదవ తరగతిలో మొత్తం విద్యార్థులు.. 71 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండగా.. ఇంగ్లీష్ మీడియం 53 మంది తెలుగు మీడియం 18 మంది మొత్తం కలిపి 71 మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రామానికి మంచి పేరు తేవాలి అదే విధంగా స్కూల్ కి మంచి పేరు తేవాలి అప్పుడే మీ తల్లిదండ్రులు మీద పెట్టుకున్నా ఆశలు నెరవేరుతాయని తెలియజేశారు ఎవరికి ఎక్కడ సెంటర్ పడినా ఆలోచించి జాగ్రత్తగా పరీక్ష రాయాలని సూచించారు వీలైనంతవరకు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాలకు వెళ్లి పరీక్ష రాసి రావాలని తెలియజేశారు.. తల్లిదండ్రులు అందుబాటులో లేకపోతే ఫ్రెండ్స్ ఉన్నారు కదా అని బైక్ల పైన వెళ్లకుండా బస్సు ప్రయాణమే లక్ష్యంగా పెట్టుకొని వెళ్లాలని కోరారు గ్రామం పేరే పెద్దపులి నాగారం పేరు ఎంతమంది నిలబెడతారో అని విద్యార్థిని విద్యార్థులకు చాలెంజ్ గా వివరించాడు అంతేకాకుండా ఫేవరేల్ పార్టీ ఉన్న రోజే 3వ వార్డు మెంబర్ నయీమ్ ఖాన్ మరియు ఆయిల మహిపాల్ గౌడ్, పదో తరగతి పరీక్షలు మంచిగా రాయాలని చెప్పి విద్యార్థిని విద్యార్థులకు జామెంట్రీ బాక్స్,పెన్స్, ఫ్యాడ్స్, బహుకరించడం జరిగింది . కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని నయీమ్ ఖాన్ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

## నేడు ఖమ్మంలో మంగళ్య షాపింగ్ మాల్ ఘన ప్రారంభం




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో 29 బ్రాంచి లతో వస్త్ర ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న మంగళ్య షాపింగ్ మాల్ ఖమ్మం నగరంలో కొత్త 30వ బ్రాంచ్‌ను ఈ నెల 13వ తేదీన ఘనంగా ప్రారంభించబోతోంది. ఆధునిక ఫ్యాషన్ ట్రెండ్స్‌కు అనుగుణంగా, ఖమ్మం నగర ప్రజలకు ఇప్పటివరకు చూడని లేటెస్ట్ డిజైన్లు, విభిన్న మోడల్స్‌తో ఈ షాపింగ్ మాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. పెళ్లిళ్లు, శుభకార్యాలు, పండుగలు వంటి ప్రత్యేక సందర్భాలకు అవసరమైన అన్ని రకాల వస్త్రాలను ఒకే చోట అందించేలా ఈ మాల్‌ను ఏర్పాటు చేశారు. పెళ్లికూతురు, పెళ్లికొడుకు కోసం ప్రత్యేకంగా రూపొందించిన వెడ్డింగ్ కలెక్షన్లు, మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం వేలాది రకాల ఆధునిక ఫ్యాషన్ దుస్తులు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందించడం మంగళ్య షాపింగ్ మాల్ ప్రత్యేకతగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఖమ్మం నగర చరిత్రలోనే అత్యాధునిక వసతులతో, విస్తృత స్థాయిలో ఏర్పాటైన ఈ షాపింగ్ మాల్ ప్రజలకు కొత్త షాపింగ్ అనుభూతిని అందించనుంది.ప్రారంభోత్సవానికి ముందే నగరమంతా ఆకట్టుకునే విధంగా హోర్డింగ్స్, బ్యానర్లు, సోషల్ మీడియా ప్రచారంతో మంగళ్య షాపింగ్ మాల్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తోంది. దీంతో ఖమ్మం ప్రజల్లో ఈ మాల్ ప్రారంభంపై ఆసక్తి పెరిగింది. ఈ నెల 13న ప్రముఖ సినీ నటి అందాల తార శ్రీలీల చే జరగనున్న ఘన ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగర ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి లేటెస్ట్ ఫ్యాషన్ కలెక్షన్లను వీక్షించాలని నిర్వాహకులు, డైరెక్టర్స్ కాసం మల్లికార్జున్, కాసం నమశ్శివాయ, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ లు ఆహ్వానించారు.



## అనారోగ్యానికి గురైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ ను పరామర్శించిన టి.డ.బ్ల్యూ.జే.ఎఫ్ హెచ్ 2843 జిల్లా నాయకులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ 2843) నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నాయకులు త్వరగా కోలుకుని మళ్లీ తన బాధ్యతల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టి సంతోష్ చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేముల కొండ రమేష్ ,జిల్లా ఈసీ మెంబర్ వీరబాబు,నగర అధ్యక్షుడు గంటేలకుమార్, నగర కార్యదర్శి కప్పల మధు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**మైనర్ బాలికతో కిచెన్ లో పనులు చేయిస్తుండడం పట్ల ఆగ్రహం**

**కళాశాల ప్రిన్సిపాల్ కు షోకాజ్ నోటీసు జారీ**

**సదరు బాలికను పాఠశాలలో చేర్పించాలని అధికారులకు ఆదేశం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 12 నేటి శుభోదయ :నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కిచెన్,డైనింగ్ హాల్ లను సందర్శించి నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు.విద్యార్థినుల కోసం వండిన అన్నం,ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు.కిచెన్ శుభ్రంగా ఉంచుకోవాలని,లేని పక్షంలో ఈగలు,దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.కాగా కిచెన్ లో మైనర్ బాలిక (16) పనులు చేస్తుండడాన్ని గమనించిన కలెక్టర్,ఆమె గురించి వాకబు చేశారు.తన పెద్దమ్మతో కలిసి గత కొన్ని రోజులుగా కిచెన్ లో వంట పనులలో సహాయం చేస్తున్నానని సదరు బాలిక కలెక్టర్ కు తెలిపారు.దీంతో కలెక్టర్ కళాశాల నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.చదువుకునే వయస్సు కలిగిన మైనర్ బాలికతో ప్రభుత్వ విద్యా సంస్థలో ఎలా పనులు చేయిస్తున్నారని నిలదీశారు.దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి,కళాశాల ప్రిన్సిపాల్ సయ్యదా జైనబ్ కు షోకాజ్ మెమో జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.చక్కగా చదువుకోవాలని,ప్రభుత్వ పరంగా అన్ని వసతులు కల్పిస్తామని బాలికకు కలెక్టర్ భరోసా కల్పించారు.బాలికను సమీపంలోని పాఠశాలలో చేర్పించి,ఉచిత విద్యా,వసతి అమలయ్యేలా చూడాలని సీ.డీ.పీ.ఓ,ఎం.ఈ.ఓలను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ డిగ్రీ విద్యార్థినులకు కొద్దిసేపు వివిధ అంశాలపై బోధన చేశారు.చక్కగా చదువుకుని ఉన్నత విద్యను పూర్తి చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు.ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఈ దశలో చదువును ఆపకూడదని మార్గనిర్దేశం చేశారు.



## గోవింద్ పేట్ పీ.హెచ్.సీ ని తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 12 నేటి శుభోదయ :ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ లో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి,రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును గమనించారు.అందుబాటులో ఉన్న మందుల స్టాక్,వైద్యులు,సిబ్బంది హాజరును తనిఖీ చేశారు.వివిధ వార్డులను సందర్శించి రోగులకు కల్పిస్తున్న సదుపాయాలను గమనించారు.బ్లడ్ శాంపిల్స్ సేకరిస్తూ,మధుమేహం,మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణ,వాటి బారిన పడిన వారికి అందిస్తున్న చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు.అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.కాగా,పీ. హెచ్.సీలో గురువారం రోజున ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న కలెక్టర్,ఆయా విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు శిబిరానికి హాజరయ్యారా అని ఆరా తీశారు.ఈ తరహా ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ముందస్తుగానే సమాచారం చేరవేయాలని సూచించారు.ఆర్థోపెడిక్,గైనిక్,డెంటిస్ట్,జనరల్ ఫిజీషియన్ తదితర విభాగాల ద్వారా ప్రత్యేక శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.కస్తుర్బాగాంధీ,జ్యోతిబాపూలె విద్యాలయాలు,సంక్షేమ వసతి గృహాలలో కూడా క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలను తు.చ తప్పకుండా పాటిస్తూ,ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు.కలెక్టర్ వెంట జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు మహర్దశ**

**ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు**



మంథని, మార్చి -12, నేటిశుభోదయ :మంథని మండలంలోని గుమ్మునూర్ నుంచి కాకర్లపల్లి వరకు వయా దంతాలపల్లి మీదుగా మూడు కోట్ల 75 లక్షల డి ఎంఎఫ్టి నిధులతో నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గుమ్మునూరు గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభి ంచారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని తద్వారా గ్రామాలు అభివృద్ధి దిశవైపు పయనిస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ముందున్న ఏడో వార్డు పాత దొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి





సదాశివపేట మార్చి 12 నేటి శుభోదయ ప్రతినిధి :మున్సిపల్ పరిధిలో సిద్దాపూర్ ఏడో వార్డు పాతదొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి పరిధిలో గత కొంతకాలంగా పనిచేయని బోర్లు ఉండడంతో మున్సిపల్ ఫండ్ తో ఆ బోర్లను రిపేర్ చేయించి అందుబాటులోకి తీసుకొచ్చిన పాతదొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమస్యను గమనించిన స్థానికులు, వెంటనే పాత దొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.ప్రజల కష్టాలను చూసి తక్షణమే స్పందించిన వారు, అధికారులతో చర్చించి ఏడో వార్డులో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని అన్నారు పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల కోసమే నిరంతరం కృషి చేస్తామని అన్నారు..

## బీజేఆర్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ట్రాఫిక్ సమస్యలు





నేటి శుభోదయ వికారాబాద్ 12మార్చి :డివైడర్ లేకపోవడంట్రాఫిక్ సిగ్నల్ లేకపోవడం హోటల్ ,షాప్స్ వద్ద ఇష్టానుసారంగా పార్కింగ్ రాత్రి అయితే నియంత్రణ కొరవు జిల్లా ముఖ్య పట్టణం ప్రతినిత్యం ఈ మార్గం లో తిరిగే అధికార యంత్రాంగం ప్రజల ఇబ్బందులు గుర్తించరా వికారాబాద్ పట్టణంలోని బీజేఆర్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ఉన్న ప్రధాన రహదారిపై డివైడర్ ఏర్పాటు చేయకపోవడం మరియు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లేకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో రోజూ భారీగా వాహనాల రాకపోకలు జరుగుతున్నప్పటికీ సరైన ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం వల్ల వాహనదారులు తమకు అనుకూలంగా ఇష్టారాజ్యంగా వాహనాలను నడుపుతున్నారు. మరి రాత్రివేళల్లో చాలా ఇబ్బంది కర పరిస్థితులు దీంతో కొన్నిసార్లు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బీజేఆర్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు వచ్చే వాహనాలు ఏ దిశలో ప్రయాణిస్తున్నాయో స్పష్టంగా తెలియని అయోమయం నెలకొంది. డివైడర్ లేకపోవడం వల్ల రెండు వైపులా వాహనాలు కలిసిపోవడం, అకస్మాత్తుగా మలుపులు తీసుకోవడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు డివైడర్ ఏర్పాటు ఎందుకు చేయడం లేదో ప్రజలకు అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఇంకా ఈ మార్గంలో తాజాగా ప్రారంభమైన ఒక హోటల్ వద్ద వాహనాలను ఇష్టారాజ్యంగా రోడ్డుపైనే పార్కింగ్ చేయడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చుతోంది. అసలే ఇరుకైన రహదారిపై పార్కింగ్ కారణంగా వాహనాలు సరిగా వెళ్లలేని పరిస్థితి నెలకొంటోంది. ప్రతిరోజూ ఇదే మార్గంలో అధికార యంత్రాంగం కూడా ప్రయాణిస్తున్నప్పటికీ సమస్యపై చర్యలు కనిపించకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ఈ నియోజకవర్గానికి అధికార పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడు ఉన్నప్పటికీ, పట్టణానికి అవసరమైన మౌలిక వసతులు మాత్రం లేకపోవడం విచారకరమని వికారాబాద్ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వెంటనే డివైడర్ ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడం మరియు అనియంత్రిత పార్కింగ్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## పి సి పి ఎన్ డి టి జిల్లా సలహా సంఘం సమావేశం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 12 నేటి శుభోదయ :జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భస్తపూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ అధ్యక్షతన డిఎంహెచ్వో కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ పి సి పి ఎన్ డి టి లో నమోదు అయినా వైద్యులు మాత్రమే స్కానింగ్ మిషన్లను వాడాలి నమోదు కానీ వైద్యులు స్కానింగ్ మిషన్ల ద్వారా గర్భిణీ స్త్రీలను స్కానింగ్ చేయరాదని తెలియజేసినారు.ఏ వైద్యులు అయితే స్కానింగ్ మిషన్ కొనదలచినారో వారు ముందుగా జిల్లా వైద్యాధికారి కార్యాలయం నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలి.తర్వాత స్కానింగ్ మిషన్ వచ్చిన ఫార్మ్ బి సర్టిఫికెట్ లో కొత్త స్కానింగ్ మిషన్ వివరాలు అలాగే దానిని ఉపయోగించే వైద్యుని వివరాలు ఉండాలి అని తెలియజేసినారు.జిల్లా వైద్యాధికారి అనుమతి లేకుండా స్కానింగ్ మిషన్లను ఒక ప్రదేశం నుండి ఇంకో ప్రదేశానికి,ఒక ఆసుపత్రి నుండి ఇంకో ఆసుపత్రికి బదలాయించడం కూడా నేరమని ఇలా చేస్తే సంబంధిత వ్యక్తులపై టి సి పి ఎన్ డి టి చట్టం,రూల్స్,నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేసినారు.అదేవిధంగా స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు అమ్మాయా,అబ్బాయా అని తెలియజేయరాదని,ఒకవేళ చట్టం నియమ నీబంధనలను ఉల్లంఘించి ఎవరైనా పుట్టబోయే శిశువు అమ్మాయి అని తెలియజేసి,వెంటనే గర్భ విచ్చిత్తి కి పాల్పడినట్లయితే వారిపై ఎంటిపి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని అన్నారు.పి సి పి ఎన్ డి టి,ఎంటిపీ చట్టాలను ఉల్లంఘించడం ద్వారా సమాజంలో స్త్రీ పురుషుల యొక్క నిష్పత్తి తగ్గిపోతున్నదని పుట్టబోయే శిశువు అమ్మాయి అయినా అబ్బాయి అయినా అందరూ సమానమే అని ప్రజల్లో విస్తృతంగా అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు రేడియాలజిస్ట్ డాక్టర్ శ్వేత,గైనకాలజిస్ట్ డాక్టర్ ఇందు,చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రభావతి,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుప్రియ,డాక్టర్ శిఖర,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రేమలత,స్వచ్ఛంద సేవ మహిళా సంఘం నుండి పద్మాసింగ్,డి హెచ్ ఈ వేణుగోపాల్,హెచ్ ఇ ఓ సురేష్ పాల్గొన్నారు.

## హత్యారాజాకీయలను అస్సలు సహించము

**ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**

**మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి హత్య అత్యంత దురదృష్టకరం**

**హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**

**ఇమ్మడి గోపి పార్థివదేహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే**

**దోషులను కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశం**

**రేపు స్వగ్రామంలో ఇమ్మడి గోపి అంత్యక్రియలు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 12 నేటి శుభోదయ :నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఇందల్వాయి మండలం లింగాపూర్ గౌరారం శివారులో జరిగిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి దారుణ హత్య దురదృష్టకరమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని నిజమాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి అన్నారు. హత్యగావించబడిన ఇమ్మడి గోపి పార్థివదేహాన్ని గురువారం సాయంత్రం వారి గ్రామానికి వెళ్లి సందర్శించారు.ఆయన పార్థివదేహం వద్ద పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ,రాష్ట్రస్థాయి నాయకుడు ఇమ్మడి గోపి హత్య వార్త తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు.పార్టీలో చురుకుగా పాల్గొంటూ..తన గెలుపు కోసం పనిచేశారని స్మరించుకున్నారు.బుధవారం రాత్రి పదిగంటల ప్రాంతంలో ఈ ఘటన జరగగా,అప్పటి నుండే నగర సిపి ద్వారా వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకున్నట్లు తెలిపారు.దోషులు ఎవరైనా సరే కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు.ఈ మేరకు దర్యాప్తు ప్రక్రియను నిష్పక్షపాతంగా చేపట్టాలని పోలీసులకు తెలిపారు.తెలంగాణలో హత్యారాజకీయాలను అస్సలు సహించేది లేదన్నారు.కాగా ఇమ్మడి గోపి అంత్యక్రియలు శుక్రవారం స్వగ్రామం గౌరారం గ్రామ పంచాయతీ లింగాపూర్ లో జరగనున్నాయి.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,ఇందల్వాయి,డిచ్ పల్లి మండలాల పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్,అమృతాపూర్ గంగాధర్ ఆయా గ్రామాల సర్పంచులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

శుక్రవారం - 13 - మార్చి- 2026

# బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తాం

## కప్పర ప్రసాద్ రావు



గజ్వేల్ నియోజకవర్గం 12 మార్చి 2026 : నేటి శుభోదయ :సిద్దిపేట జిల్లా : భారతీయ జనతా పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం, ఆయన జగదేవ్‌పూర్ మండలం తిగుల్ నర్సాపూర్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండపోచమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన బీజేపీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వంతో పాటు, తనకు అండగా నిలిచిన జిల్లా నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగిరేలా, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ ఆలయ ఈవో, టీజేయు ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, జిల్లా అధ్యక్షుడు మరాఠీ కృష్ణమూర్తి, తీగుల్ నర్సాపూర్ మాజీ సర్పంచ్ రజిత రమేష్, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కప్పర ప్రసాద్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను కలిసిన ఆశా వర్కర్లు**

**అసెంబ్లీ లో ప్రస్తావించాలని విన్నపం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 12 నేటి శుభోదయ :ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. గురువారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ నేతృత్వంలో ఆశా వర్కర్లు కలిశారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్లకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000 నిర్ణయించడంతో పాటు ఎన్హెచ్ఎంకు సరిపడా నిధులు కేటాయింపు,జనవరి,ఫిబ్రవరి రెండు నెలల పారితోషికం వెంటనే చెల్లించాలని,కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1500 పారితోషికం అమలు చేయాలని ఎమ్మెల్యే కు విన్నవించారు.రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్ల సమస్యలను ప్రస్తావించాలని విన్నవించారు.అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి తప్పకుండా పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తే మంచి ఫలితాలు సాధించొచ్చు

**పట్టుదలతో చదవండి విజయం మీ వెంటే.**

**పదవ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు సూచన.**



ఏన్కూర్, (ఎమ్మెస్ గోపాల్ రావు నేటి శుభోదయ ప్రతినిధి)::ఏన్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసవి దేవి మాట్లాడుతూ.... ఈ వీడ్కోలు సమావేశం ఒక ఆత్మీయ కలయికగా ఉందని, వెలకట్టలేని స్నేహాలు, కన్న తల్లిదండ్రులు లాంటి గురువులు ఇవన్నీ ఒక ఎత్తు అయితే మా విద్యార్థులు ఈ స్కూల్ నుంచి వెళుతున్నారన్న బాధ మరొకవైపు ఉందని. విద్యార్థులు ఎక్కడ ఉన్న ఉన్నత స్థాయిలో ఉండి మంచి అవకాశాలను అంది పుచ్చుకోవాలని ఆకాంక్షించారు. పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో అత్యంత ముఖ్యమైనదని, భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ర్యాంకులు సాధించాలని, విద్యార్థులు చదువుతోపాటు మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని తెలిపారు. క్రమశిక్షణతో పాటు పట్టుదలతో చదివి మంచి స్థాయిలో ఉండి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవరావు, కస్తూరి, విజయలక్ష్మి, సులోచన, భీమ్ సింగ్, హాతీరామ్, చంద్రశేఖర్, రాంబాబు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట మండలంలో 10వ తరగతి పరీక్షలకు 450 మంది విద్యార్థులు సిద్ధం

**మూడు పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు అధికారులు పూర్తి ఏర్పాట్లు**

**సమయానికి కేంద్రాలకు చేరాలని విద్యార్థులకు సూచనలు**



కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండల పరిధిలో ఈ సంవత్సరం నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు మొత్తం 450 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మండలంలోని 9 ప్రభుత్వ పాఠశాలలు మరియు 4 ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ఈ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. జిల్లా విద్యాశాఖాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉదయం మరియు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సాయంత్రం వేళల్లో స్నాక్స్ కూడా అందజేస్తున్నారు.పదవ తరగతి పరీక్షలు మార్చి 14, 2026 నుండి ప్రారంభమై ఏప్రిల్ 13, 2026 వరకు కొనసాగనున్నాయి. మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జడ్పీహెచ్ఎస్ కేశంపేటలో 141 మంది, జడ్.పి.హెచ్.ఎస్ కొత్తపేటలో 187 మంది, మ్యెరీ మాక్లేట్ పాఠశాలలో 134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించబడతాయి. అందువల్ల విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తల్లిదండ్రులకు అధికారులు సూచించారు.మొత్తం 7 పేపర్లకు పరీక్షలు నిర్వహించబడతాయి. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం మరియు జీవ శాస్త్రం పరీక్షలకు గంటన్నర సమయం కేటాయించగా, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, సోషల్ వంటి ఇతర సబ్జెక్టులకు మూడు గంటల సమయం ఇవ్వబడింది. పరీక్షల మధ్య 4 నుండి 5 రోజుల విరామం ఉండే విధంగా మార్చి 14, 18, 23, 28 మరియు ఏప్రిల్ 2, 7, 13 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నారు.మిగిలిన రోజుల్లో విద్యార్థులు పాఠశాలకు హాజరై తమ సబ్జెక్టులపై ఉన్న సందేహాలను ఉపాధ్యాయులతో చర్చించి నివృత్తి చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు ముఖ్యమైన దశ కావడంతో విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని అధికారులు కోరుతున్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐఐటీ, పాలిటెక్నిక్ మరియు ఇతర ఉన్నత విద్యా అవకాశాలను వినియోగించుకొని తమ భవిష్యత్తును బంగారు బాటలో నడిపించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, సరైన వెలుతురు, గాలి ప్రసరణ వంటి సౌకర్యాలను కల్పించాలని ఎంఈఓ ఆదేశించారు. అదేవిధంగా ఎంఆర్వో, ఎంపీడీవో అధికారులు కూడా పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించనున్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సీఐ నరహరి ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# ప్రజలకు జవాబుదారీగా నిలుస్తూ మెరుగైన సేవలు అందించాలి

**స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 12 నేటి శుభోదయ :అభివృద్ధికి పాటుపడతారనే నమ్మకంతో గెలిపించిన ప్రజలకు జవాబుదారీగా నిలుస్తూ,వారికి మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు హితవు పలికారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నూతనంగా ఎన్నికైన నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్,డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లు,బోధన్,ఆర్మూర్,భీంగల్ మున్సిపల్ చైర్ పర్సన్లు,వైస్ చైర్మన్లు,కౌన్సిలర్లకు గురువారం నిజామాబాద్ శివారులోని బోర్గం(పి)లో గల భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు.అదేవిధంగా అమృతా గార్డెన్ లో సర్పంచ్ లకు అవగాహన సదస్సు జరిగింది.ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల అధికారాలు,విధులు,బాధ్యతల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ,ప్రింటెడ్ మెటీరియల్ ను అందజేశారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి,నగర మేయర్ కే.ఉమారాణి,డిప్యూటీ మేయర్ సల్మా తహసీన్ తదితరులు ఈ సదస్సులలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....హక్కులు,అధికారాలతో పాటు బాధ్యతలను సైతం సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల సభ్యులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసిందని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు.ప్రజా సమస్యలను గుర్తిస్తూ,వాటి పరిష్కారం కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని,తద్వారా సంబంధిత అధికారులు,సిబ్బందితో నిర్దేశిత పద్ధతిలో సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చని తెలిపారు.అధికారుల నుండి సరైన సహకారం అందని పక్షంలో తమ దృష్టికి తేవాలని,జిల్లా యంత్రాంగం తప్పక సహకరిస్తుందని కలెక్టర్ భరోసా కల్పించారు.అధికారాలు,హక్కుల గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నప్పుడే బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించగల్గుతారని అన్నారు.ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు వచ్చాయి అని మాత్రమే కాకుండా ప్రజలకు తాము ఏమేరకు సేవలు అందించగలిగాము అని ఎవరికివారు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల ద్వారా స్థానిక సంస్థలకు ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని సూచించారు.అన్ని రంగాలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో స్థానిక సంస్థలలో మహిళలకు ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు.ఈ అవకాశాన్ని మహిళా కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని,గ్రామాలు,వార్డులలో సమర్ధవంతంగా సేవలు అందించాలని హితవు పలికారు.కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా,సొంత నిర్ణయాలతో గౌరవాన్ని పెంపొందించుకోవాలని,ఇది భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులకు ఆస్కారం కల్పిస్తుందని అన్నారు.నిధులు,విధులను సక్రమంగా వినియోగిస్తూ,అందరి సమన్వయంతో వార్డుల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు.ప్రజల అవసరాలను గుర్తిస్తూ,ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై ఉందని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య,వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ ,అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు.అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ....ప్రజలకు సేవ చేయాలనే ప్రగాఢ సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు.ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో అందరిని భాగస్వాములు చేస్తూ,ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చొరవ చూపాలన్నారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ....ప్రజల అవసరాలను గుర్తిస్తూ,ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై ఉందని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య,వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఈ సదస్సులలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీపీఓ శ్రీనివాస్ రావు,డీఆర్డీఓ సాయాగౌడ్,డీఈఓ అశోక్, ఏ.ఓ రాజబాబు, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ చైర్ పర్సన్లు,వైస్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యం

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**- గ్రామాలలో ఉన్న ఇన్ ఫ్రా పనులు పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలి**

**- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ప్రజాప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు, ఇతర ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మహిళలు స్థానిక సంస్థల ఫలితాలలో ఎక్కువ శాతం విజయం సాధించారని తెలిపారు. పీఎం, సీఎం లకు ఉన్న అధికారాలు గ్రామాలు, పట్టణాలలో స్థానిక సంస్థలకు ఉంటుందని తెలిపారు. ప్రతి శాఖకు సంబంధించి రివ్యూ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. రాజకీయాల్లో స్థానిక సంస్థల్లో పని చేసిన నాయకులు గొప్ప స్థాయికి ఎదుగుతారని అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేడు అందించిన శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల సొమ్ము న్యాయబద్ధంగా ఖర్చు చేయాలని, ఊరిలో ఉన్న చెరువు కాపాడుకుంటూ చేపలు పెంచడం ద్వారా లక్షల రూపాయల వరకు మత్స్య సంపద సృష్టించవచ్చని అన్నారు.రోడ్ల వెంబడి కొబ్బరి చెట్లు పెంచి వాటి ద్వారా ఆదాయం సంపాదించే గ్రామ పంచాయతీలు కూడా మన దేశంలో ఉన్నాయని, సొంత ఆదాయ మార్గాలు గ్రామ పంచాయతీలు పెంచుకోవాలని సూచించారు. ఉచితాల వల్ల ప్రయోజనం రాదని, ప్రజలను భాగస్వామ్యం చేస్తే సత్ఫలితాలు ఉంటున్నాయని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని , ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయం తో అటువంటి పనులు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. గ్రామాలలో మొక్కలు నాటేందుకు ఎంత ఖర్చు చేస్తున్నారు, ఎన్ని బ్రతుకుతున్నాయి వంటి అంశాలకు పక్కా లెక్కలు ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. గ్రామంలో కరెంటు స్తంభాల వద్ద మొక్కలు నాటవద్దని అన్నారు. సర్పంచ్ బాధ్యతగా పని చేస్తే గ్రామాలు బాగుపడతాయని అన్నారు. గ్రామంలో ఉన్న మంచి తారు రోడ్డు మీద కేజీ వీల్స్ వాడితే సర్పంచ్ చర్యలు తీసుకోవాలని, మంచి రోడ్లను పాడు చేసుకొని మరమ్మత్తు నిధుల కోసం నాయకులకు ప్రతిపాదనలు పంపితే ఫలితం ఉండదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రజలకు మౌలిక వసతుల కల్పన కోసం పదవిలో ఉన్నా లేకపోయినా తాను కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని, డబ్బులు మాత్రమే ప్రధానం కాదని, మన మాట తీరు, ప్రజల భాగస్వామ్యం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. కోతుల సమస్య గ్రామంలో తీవ్రంగా ఉందని, వాటిని తరలించే పరిస్థితి మనకు వచ్చిందని, దీనికి కారణం మానవ తప్పిదమని, అడవులు కొట్టవద్దని, రోడ్లు విస్తరించాలని చెబితే తనను రెండుసార్లు ఓడించారని, అయినా సరే అడవుల సంరక్షణ, రోడ్ల విస్తరణకు తాను కట్టుబడి ఉంటానని, దీర్ఘకాలిక ప్రయోజనాలే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంలో తనతో పని చేసిన ఉద్యోగులు, కలెక్టర్ లకు మంచి పేరు వచ్చిందని అన్నారు. ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు, భద్రాచలం ఆలయానికి రైల్వే లైన్ తెచ్చేందుకు కృషి చేస్తున్నామని, వచ్చే జూన్ నాటికి జిల్లాలో 5 నియోజకవర్గాలకు గోదావరి జలాలకు తరలిస్తామని తెలిపారు. కాల్వ పనులకు రైతులు అడ్డుపడితే స్థానిక ప్రజాప్రతినిధులు సముదాయించి పనులు జరిగేలా చూడాలని, గాలిలో ప్రాజెక్టులు కట్ట లేమని , భూమి మీదే కట్టాల్సి ఉంటుందని, రైతులకు మెరుగైన పరిహారం అందిస్తామని అన్నారు. గ్రామాలలో ఉన్న వైద్యశాలలు, పాఠశాలలు పరిశుభ్రంగా ఉంటూ అక్కడ పనిచేసే సిబ్బంది సమయానికి వచ్చేలా చూడాలని అన్నారు.పంచాయతీ కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. నూతన తహసిల్దార్ కార్యాలయాలు, పంచాయతీ భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దశల వారీగా నిధులు వస్తాయని తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రకృతివనం, డంపింగ్ యార్డ్ , స్మశాన వాటిక ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టి వినియోగంలోకి తీసుకుని రావాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం, రోడ్ సేఫ్టీ, హెల్త్ వంటి వివిధ థీమ్స్ గురించి ప్రజాప్రతినిధులకు శిక్షణ అందించామని అన్నారు. రాష్ట్ర క్యాబినెట్ దిశానిర్దేశం మేరకు 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు, ఆసుపత్రులు అంగన్వాడీ కేంద్రాలలో, పట్టణాలు, ప్రతి చోట పారిశుధ్య పనులు చురుగ్గా సాగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో ఖమ్మం జిల్లాలో విజయవంతంగా 99 రోజుల కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిపిఓ రాంబాబు, డిఆర్డిఓ కె. శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాంబాబు, బీసీ సంక్షేమ



అధికారిణి జ్యోతి, గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, ఎంపీడీఓలు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు

## ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు భాగస్వాములు కావాలి**

**పంచాయతీ రాజ్ లో సమూల మార్పులు తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**గ్రామస్థాయిలో సర్వాధికారాలు సర్పంచులదే**

**సర్పంచులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 12 నేటి శుభోదయ :పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రస్తుతం పటిష్టంగా కొనసాగడానికి ప్రధాన కారణం గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సమూల మార్పులే అని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా గురువారం డిచ్ పల్లి శివారులోని అమృత్ గార్డెన్ లో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై...ప్రారంభించారు.అంతకు ముందు రాష్ట్ర గేయాన్ని ఆలపించి,జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుంది కాబట్టి గ్రామస్థాయిలో సర్పంచులు సమర్థవంతంగా పనిచేసినప్పుడే రాష్ట్రం,దేశం అభివృద్ధి పథంలో నడిచేందుకు వీలుంటుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు,ఇతరత్ర అభివృద్ధి పథకాలను గ్రామస్థాయిలో అమలు చేసే బాధ్యత సర్పంచులదేనని పునరుద్ఘాటించారు.గ్రామస్థాయిలో అంగన్వాడీ కేంద్రాలు,మహిళా భవనాలు,ప్రభుత్వ పాఠశాలలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ అనేది సర్పంచుల ప్రథమ కర్తవ్యమని గుర్తు చేశారు.గ్రామ ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలని,ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.అభివృద్ధి విషయంలో పార్టీలకు తావులేకుండా ముందుకు వెళ్లాలని సూచించారు.గ్రామస్థాయిలో పరిష్కారానికి యోగ్యమైన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని పరిష్కారం కానీ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచుల్లో అధిక శాతం మహిళలు,యువ నాయకులే ఉన్న నేపథ్యంలో అందరు కష్టపడి ప్రజా పాలన చేస్తే..మంచి రాజకీయ భవిష్యత్ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ రాష్ట్ర చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మునిపెల్లి సాయిరెడ్డి,పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్,డిఆర్డీఓ పిడి సాయి గౌడ్,డిపీఓ శ్రీనివాస్ రావు,డిఎల్పిఓలు ఆయా మండలాల ఎంపీడిఓ,ఎంపిఓలు పంచాయతీరాజ్ అధికారులతో పాటు నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం సంసిద్ధులవ్వాలి

**హనుమాన్ జంక్షన్ లోని హనుమాన్ ఆలయంలో నిర్వహించిన నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 12 నేటి శుభోదయ: హిందూ ధర్మం కాపాడడం కోసం హిందూ సైన్యమంతా ఏకమై మన సనాతన హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్క హిందువుపై ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు.హిందువులు వారి వారి ఇష్టానుసారంగా వివిధ పార్టీలలో ఉన్నప్పటికీ వారి అంతిమ లక్ష్యం మాత్రం హిందూ ధర్మాన్ని కాపాడాల్సిందిగా ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వినాయక్ నగర్ లోని హనుమాన్ జంక్షన్ లో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఒకప్పుడు ఇందూరులోని వినాయక్ నగర్ లో ప్రత్యేకంగా ఏర్పడిన ఈ హనుమాన్ ఆలయం వల్ల ఈ ప్రాంతం హనుమాన్ జంక్షన్ గా పిలువ పడుతుందని అన్నారు.అది ఈ ఆలయానికి ఉన్న గొప్పతనం అని పేర్కొన్నారు.ఈ ఆలయ నిర్మాణంలో భాగంగా ఇక్కడి ప్రాంత వాసులు ముందుకు వచ్చి ఒక్కొక్కరి వద్ద చెందాలు జమ చేసి 54 ఫీట్ల భారీ హనుమాన్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారని ఇది ఇందూరుకే గర్వ కారణమని కొనియాడారు.నిజామాబాద్ లోని ప్రముఖ ఆలయాలలో ఈ ఆలయం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.అఖిలభారత హనుమాన్ దీక్ష పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ మంగళ శాసనములతో హనుమాన్ దీక్ష స్వాములకు ప్రతినిత్యం భిక్ష (అన్నదాన ప్రసాదం)చేయబడుతుందన్నారు.ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా హనుమాన్ భక్తులకు ఎమ్మెల్యే తన స్వహస్తాలతో భోజనాన్ని వడ్డించారు.



# మహిళా ఎక్సైజ్ సిఐ వేధింపులు

– భర్త ఆత్మహత్య


– పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం

హైదరాబాద్, నేటి శుభోదయ ::: హైదరాబాద్ నగరం పరిధిలోని నేరేడ్‌మెట్ లక్ష్మీనగర్‌లో నివసించే నగెల్లి శ్రీనివాస్ (41) ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అతని స్వగ్రామం మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్. శ్రీనివాస్ 2012లో సట్లపల్లి జ్యోతిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. భార్య గ్రూప్స్ పరీక్షలకు సిద్ధం కావడానికి శ్రీనివాస్ ప్రోత్సాహం అందించాడు. తర్వాత జ్యోతి ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఎక్సైజ్ సీఐగా పదోన్నతి పొందింది.అయితే జ్యోతికి ఉద్యోగం వచ్చిన తర్వాత భర్తను దూరం పెట్టడమే కాకుండా, శ్రీనివాస్ కుటుంబ సభ్యులపై వరకట్న వేధింపుల కేసు, విడాకుల కేసు కూడా నమోదు చేసినట్లు సమాచారం. దీంతో గత నాలుగు నెలలుగా శ్రీనివాస్ భార్యకు దూరంగా ఉంటున్నాడు. కోర్టు కేసులు, భార్య వేధింపుల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీనివాస్ 'భార్య వేధింపులు, కేసుల కారణంగా ఆత్మహత్య చేసుకుంటున్నాను' అని సూసైడ్ నోట్ రాసి మంగళవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.శ్రీనివాస్ సోదరుడు శివకృష్ణ ఇంటికి వచ్చి చూడగా వేలాడుతూ కనిపించాడు. దీంతో అతను పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. సోదరుడి ఫిర్యాదు మేరకు శ్రీనివాస్ భార్య జ్యోతి సహా మరో 10 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మైనారిటీ మహిళలు ఆర్థికంగా ఎదగాలి

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

– ప్రతి నియోజకవర్గ పరిధిలో సుమారు 200 కుట్టు మిషన్లు పంపిణీ




ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: మైనారిటీ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన మస్జిద్ కమిటీలకు రంజాన్ గిఫ్ట్ పాకెట్స్, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ముస్లిం మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మైనారిటీ సోదరులు ఒక్కపొద్దులు రోజా ఉంటూ అల్లాను ప్రార్థిస్తూ, సర్వ మత ప్రజలందరూ చల్లగా ఉండాలని ప్రార్థనలు చేస్తూ, పవిత్రమైన మనస్సు చాటుతున్నందుకు అభినందనలు తెలిపారు. అల్లా మైనార్టీ సోదరుల కోరిక తీర్చాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవానికి అండదండలుగా ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గ పరిధిలో సుమారు 200 కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మైనారిటీ సోదరీమణులు కుట్టు మిషన్లతో వారి నైపుణ్యాన్ని ఉపయోగించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మహిళలు కూడా సంపాదించడం ప్రారంభించిన తర్వాత కుటుంబాలు మరింత ఆర్థికంగా స్థిరపడతాయని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ నెలలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం పాలేరు నియోజకవర్గానికి చెందిన 163 మంది ముస్లిం మైనారిటీ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లను, కూసుమంచి మండల మస్జిద్ కమిటీలకి 350 రంజాన్ గిఫ్ట్ పాకెట్స్ లను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్'లో ఎస్వీయం విద్యార్థుల ప్రభంజనం


జాతీయ, రాష్ట్ర స్థాయిలో

టాపర్లుగా ఎస్వీయం విద్యార్థులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక శ్రీనివాస నగర్ లోని ఎస్ వి యం సెంట్రల్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు , దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్' ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో టాపర్లుగా నిలిచారు. వేలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో ఎస్వీయం విద్యార్థులు సాధించిన విజయం పాఠశాలకే కాకుండా మన ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఆర్ గీతిక ఈ ఒలింపియాడ్‌లో జాతీయ స్థాయిలో టాపర్ గా, ఎన్ స్నేహిత్ రాష్ట్ర స్థాయిలో టాపర్ గా మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విద్యార్థుల మేధస్సును, తార్కిక ఆలోచనా శక్తిని పరీక్షించే ఈ పోటీలో వేలాది మంది విద్యార్థులను వెనక్కి నెట్టి ఈ ఘనత సాధించడం విశేషం. హైదరాబాద్ కింగ్ కోఠిలోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో బుధవారం ఘనంగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ఐబీఓ చైర్మన్ రామకృష్ణ, ప్రముఖ సినీ నటుడు శివ బాలాజీ చేతుల మీదుగా గీతిక 'నేషనల్ టాపర్ ', స్నేహిత్ 'స్టేట్ టాపర్' అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ "విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయుల సరైన మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందనీ,కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, విశ్లేషణాత్మక ఆలోచనా దృక్పథాన్ని అలవర్చుకోవడం వల్ల మన విద్యార్థులు జాతీయ స్థాయిలో మెరిశారని కొనియాడారు.పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే సైన్స్ మరియు లాజికల్ థింకింగ్‌లో ఎంతో చురుగ్గా ఉండాలని, పాఠశాల అందించే నాణ్యమైన విద్యను, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు సూచించారు.పాఠశాల డైరెక్టర్ ఉమ మాట్లాడుతూ గీతిక, స్నేహిత్ సాధించిన ఈ విజయం మన పాఠశాల విద్యార్థులందరికీ ఒక గొప్ప స్ఫూర్తి అనీ, క్రమశిక్షణతో కూడిన చదువు, పట్టుదల ఉంటే ఇలాంటి ఉన్నత శిఖరాలను యెన్నో అధిరోహించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులను, వారికి సహకరించిన తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

## త్రివేణి విద్యార్థులకు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ అవార్డులు




ఖమ్మం, అక్షిత మీడియా ::: స్థానిక త్రివేణి పాఠశాల విద్యార్థులకు నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ లో అవార్డులు రావడం పట్ల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేశారు. స్టేట్ టాపర్ గా ఐదవ తరగతి కి చెందిన అమరనేని నందన్, క్రియేటివ్ పెయింటింగ్ ఒలంపియాడ్ లో స్టేట్ టాపర్ గా మూడవ తరగతి చెందిన అమరనేని మనస్వి తేజకు, అలాగే నేషనల్ మాథ్స్ ఒలంపియాడ్ లో జిల్లా టాపర్ గా ఐదవ తరగతికి చెందిన వంగల ధీరజ్, క్రియేటివ్ పెయింటింగ్ ఒలంపియాడ్ లో జిల్లా టాపర్ గా ఐదవ తరగతికి చెందిన భీమాల కారుణ్యకి, ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాలకు చెందిన వైస్ ప్రిన్సిపాల్ స్వప్న కి బెస్ట్ వైస్ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో అత్యుత్తమ ర్యాంకులు కైవశం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా ప్రజా ప్రతినిధులు పని చేయాలి

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

– శిక్షణ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలి

– గ్రామ పంచాయతీ నిధులను ప్రణాళిక బద్ధంగా వినియోగించాలి

– ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఫలానా నాయకుని హయంలో మా ప్రాంతం బాగా అభివృద్ధి చెందిందని ప్రజల మన్ననలు పొందేలా ప్రజా ప్రతినిధులు పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గురువారం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు, ఇతర ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి, రాష్ట్ర కేబినెట్ ఆలోచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని, ప్రజల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన లబ్ధిదారు లకు అవి చేరేలా చూడాలని తెలిపారు. డబ్బు సంపాదించడం కోసం ప్రజా ప్రతినిధులు ఎవరు రాజకీయంలోకి రాలేదని అన్నారు. సర్పంచ్ నుంచి కలెక్టర్ వరకు ప్రజలకు సేవ చేసే అవకాశం భగవంతుడు మనకు అందించారని, మనం అధికారంలో ఉన్న సమయంలో గ్రామంలో మంచి అభివృద్ధి జరిగింది, మంచి పనులు జరిగాయనే మంచి పేరు సంపాదించాలని తాపత్రయ పడతామని మంత్రి అన్నారు.ఓట్లు వేసిన ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత మనపై నేడు ఉందని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కొంత సమయం కేటాయిస్తే క్షేత్రస్థాయిలో మంచి మార్పు కనిపిస్తుందని అన్నారు. పాలక వర్గాలు లేక గ్రామాలకు నిధులు రాలేదని, గత నెలన్నర కాలంలో పెద్ద ఎత్తున నిధులు విడుదల అయ్యాయని, మార్చి 31 లోపు మరిన్ని నిధులు విడుదల అవుతాయని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి జనాభా ఆధారంగా 5 లక్షల నుంచి 60 లక్షల రూపాయల వరకు నిధులు విడుదల అయ్యాయని, ఈ నిధులు ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. చట్ట పరిధిలో నిధులను సద్వినియోగం చేయాలని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా కాపలాదారుగా ఉండాలని తెలిపారు. పేద ప్రజలకు నిరంతరం మంచి చేసే విధంగా, రాజకీయాల కతీతంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం గెలిచిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు. ప్రతి ప్రాంత అభివృద్ధికి పార్టీలకతీతంగా తన సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్య ఏ గ్రామంలో లేకుండా ఉండే విధంగా అధికారులు, నూతన ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. గ్రామ పంచాయతీకి విడుదలైన నిధులు సద్వినియోగం అయ్యే విధంగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు తెలిపారు.గ్రామాలలో సమస్యలు కేవలం డబ్బుతో మాత్రమే పరిష్కారం కావని అన్నారు. సిసి రోడ్ల, డ్రెయిన్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టడం చాలా కీలకమని అన్నారు. గ్రామాలలో నిర్మించే నూతన రోడ్లు, డ్రెయిన్ సమయంలో అధికారులు ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ అధికంగా ఉండాలని, ఎక్కడ కూడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. ప్రజలతో నిరంతరం ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటూ సమయస్ఫూర్తితో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు. నేటి శిక్షణ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు సరిగ్గా వినియోగించు కోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం కీలకమని తెలిపారు. 99 రోజుల కార్యక్రమం పై స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేడు ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులకు గుర్తింపు కార్డులు, 99 రోజుల కార్యక్రమంపై మెటీరియల్ అందించామని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు 10 థీమ్స్ లో చేపట్టే ప్రోగ్రాంలలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలైన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనుల అమలు గురించి అవగాహన, పంచాయతీ, మున్సిపల్ చట్టాల గురించి కూడా శిక్షణ అందిస్తామని కలెక్టర్ తెలిపారు. నేటి శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటే క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇంటారాక్టివ్ సెషన్ లాగా నేటి శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్, పట్టణ ప్రాంత ప్రజా ప్రతినిధులకు విధి నిర్వహణ, ప్రభుత్వ ముఖ్యమైన కార్యక్రమాలు ప్రజలకు అందించేందుకు ఉన్న నిబంధనలు విధివిధానాల గురించి తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో 99 రోజుల కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి తమ గ్రామం, మున్సిపల్ వార్డు, డివిజన్ పరిధిలో నిబంధనల ప్రకారం బాగా



పనిచేసి జాతీయస్థాయిలో ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, పంచాయతీ రాజ్ డిప్యూటీ కమీషనర్, జిల్లా ప్రత్యేక అధికారిణి విద్యాలత, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ రాంబాబు, డిఆర్డిఓ కె. శ్రీరామ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రామారావు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మీ, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు నాయక్, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు, సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్లు, వార్డు కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేసి ధన్యజీవి అయిన సీతారాములు



బోనకల్, నేటి శుభోదయ ::: నేత్రదానం చేయడం ద్వారా ఆవుల సీతారాములు ధన్యజీవిగా నిలిచిపోయారని ఖమ్మం నేత్రనిధి బాధ్యులు, టెక్నీషియన్ ఎం.నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో నేత్రదానం చేసిన సిపిఎం సీనియర్ నాయకులు ఆవుల సీతారాములు కుటుంబ సభ్యులకు గురువారం సర్టిఫికెట్, మెమెంటోలను ఉపసర్పంచ్, పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు బహుకరించారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ నేత్రదానం చెసిన సీతారాములు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. నేత్రదానంలో చొప్పకట్లపాలెం జిల్లాలో ప్రథమ స్థానంలో ఉండడం గర్వకారణం అన్నారు. రక్తదానంలోనూ గ్రామంలో యువత ముందున్నారని, అవయవదానంపై కూడా అవగాహన పెంచేందుకు పల్లెప్రపంచం ఫౌండేషన్ తరపున అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు, సిపిఎం గ్రామ కన్వీనర్ చలమల అజెయ్ కుమార్, ఆవుల సీతారాములు కుటుంబ సభ్యులు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, ఉపేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు లాభదాయకం




ఖమ్మం, నేటి శుభోదయ ::: కామేపల్లి మండలం లింగాల రైతు వేదికలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి బి. తార దేవి, ఉద్యాన అధికారి ఆకుల వేణు, రైతులకు ఆయిల్ పామ్ సాగు విధానాలు, ప్రభుత్వ రాయితీలపై వివరించారు. ఉద్యాన అధికారి ఆకుల వేణు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే సామర్థ్యం కలిగినదని, కోతుల బెడద తక్కువగా ఉండే పంటగా కూడా ఇది ప్రసిద్ధి చెందిందని చెప్పారు. ఈ పంటకు సరైన మార్కెట్ సౌకర్యం ఉండటంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు విధానాలు, మొక్కల నాటడం, నిర్వహణ, రాయితీల వివరాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఎఫ్‌టిసి వ్యవసాయ అధికారి భాస్కర్ రావు, ఆత్మా చైర్మన్ వేంకటేశ్వర రావు, రైతులు పాల్గొన్నారు.

# ఎంజీఎంలో సిబ్బంది చేతివాటం

-సిటీ స్కాన్ కోసం దండిగా వసుల్




వరంగల్ ప్రతినిధి : మార్చి 12 నేటి శుభోదయ :వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం, చేతివాటం తరచూ వెలుగులోకి వస్తున్నాయి. మృతదేహాల మార్పిడి, ఆక్సిజన్ ఫ్లో మీటర్ల దొంగతనం, తప్పుడు రక్తం ఎక్కించడం, రోగుల నుండి అక్రమ వసూళ్లు, అలాగే ఒకే ఆక్సిజన్ సిలిండర్‌ను ఇద్దరు చిన్నారులకు వాడటం వంటి దారుణాలకు పాల్పడుతున్నారు.

రోగుల నుండి అక్రమ వసూళు : రోగుల కుటుంబాల నుండి డబ్బులు గుంజేయడం, అంబులెన్స్ అందుబాటులో ఉన్నా, స్ట్రెచర్ ఇవ్వకుండా మృతదేహాలను కుటుంబ సభ్యులు చేతులతో తీసుకెళ్లేలా సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో రోగుల నుండి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రజాపతి అనే రోగి సిటీ స్కాన్ చేయించుకోవడానికి కేఎంసీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వెళ్లగా, అక్కడ పనిచేస్తున్న ఒక టెక్నీషియన్ 'కాంట్రాస్ట్ ఇంజెక్షన్ కోసం రూ. 3,వేలు డిమాండ్ చేశాడు. ఆసుపత్రిలో ఇంజెక్షన్ అందుబాటులో ఉన్నప్పటికీ, లేదని అబద్ధం చెప్పి డబ్బులు అడగడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో విచారణ మొదలైంది.ఈ తరహా చర్యలతో ఎంజీఎం ఆసుపత్రిలో రోగులు, వారి బంధువులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

– సెల్ఫ్ సెంటర్ల పట్ల విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

– ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కి వినతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బుర్ర మనోజ్ , చెన్నంశెట్టి ఆకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మం గురువారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుర్ర మనోజ్, చిన్నంశెట్టి ఆకాష్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేసే సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 14 వ తేదీ నుండి ఏప్రిల్ 13 తేదీ వరకు జరుగనున్న పదవ తరగతి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సుమారు వేలాదిమంది విద్యార్థులు హాజరవుతున్నారని, పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు . పరీక్షా కేంద్రంల వద్ద సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ను ఏర్పాటు చేయాలి అన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్.టి.సి బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంనిదే అన్నారు. ఒక్కొక్క పరీక్ష కేంద్రాల వద్ద ఏఎన్ ఎం లును, పరీక్ష హాల్ ,వద్ద మంచినీటి సౌకర్యం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మరుగుదొడ్లు, మూత్రశాలలు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పవన్, రవి, నాగరాజు, కుమార్ స్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రహిత డివిజన్ లక్ష్యం

30వ వార్డు కౌన్సిలర్ దండి శ్రీజ



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీలోనే 30వ వార్డును చెత్త రహిత డివిజన్ గా నిలబెట్టడమే లక్ష్యమని కౌన్సిలర్ దండి శ్రీజ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా డివిజన్లో చేపట్టిన పారిశుద్ధ్య పనులను వేకువ జామునే పరిశీలించారు. అలాగే వార్డుల్లోని ప్రజలతో మాట్లాడుతూ చేపట్టాల్సిన పనుల గురించి తెలుసుకొని దగ్గరుండి వర్కర్స్ తో చేపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్యంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం స్థానిక సంస్థల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.డివిజన్‌లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. రోడ్లు, కాల్వలు శుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షణను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో సహకరించాలని కోరారు.ప్రతి వీధిలో క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరగేలా చర్యలు తీసుకుంటామని, కాల్వలు, డ్రైనేజీలు తరచూ శుభ్రం చేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచి ఆదర్శంగా నిలిపేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, కిరణ్ స్థానిక కాలనీల సభ్యులు , పారిశుద్ధ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

